నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

1

వరంగల్

ఆదివారం | మార్చి 02, 2025 | www.navatelangana.com



సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎంపీలు, ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి:

మామునూరు ఏయిర్‌పోర్ట్ నిర్మాణానికి ప్రత్యేక చొరవతో మామునూరు ఏయిర్‌పోర్ట్ నిర్మాణానికి వున్న అడ్డంకులను తొలగించి వరంగల్ ప్రజల చిరకాల కలను సాకారం చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి ఉమ్మడి వరంగల్ ఎంపీలు, ఎమ్మెల్యేలు పుష్పగుచ్ఛమిచ్చి అభినందనలు తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, సీఎం సలహదారులు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కెఆర్ నాగరాజు, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, మురళీనాయక్‌లు స్వయంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా మామునూరు ఏయిర్‌పోర్ట్ నిర్మాణానికి అవసరమన భూసేకరణ త్వరితగతిన పూర్తి చేసి వెంటనే ఏయిర్‌పోర్ట్ నిర్మాణ పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీలు, ఎమ్మెల్యేలు కోరారు. దీనిపై సీఎం సానుకూలంగా స్పందించి, వీలైనంత తొందరలో ఏయిర్‌పోర్ట్ నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు విమానయాన సర్వీసులను అందుబాటులోకి తీసుకువస్తామని హామీనిచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య, మహబూబాబాద్ డీసీసీ అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ఎంప్లాయిస్ అధ్యక్షునిగా చంద్రమోహన్ ఎన్నిక

నవతెలంగాణ-కాశిబుగ్గ



వరంగల్ రైల్వే ఎంప్లాయిస్ బ్రాంచ్ అసోసియేషన్ అధ్యక్షునిగా పల్లకొండ చంద్రమోహన్, కార్యదర్శిగా మారేడు వెంకన్నలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం వరంగల్ బ్రాంచ్ కార్యాలయంలో సికింద్రాబాద్ డివిజనల్ కార్యదర్శి రాజశేఖర్ డివిజన్ అధ్యక్షుడు వీరన్న ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షకార్యదర్శులుగా చంద్రమోహన్, వెంకన్న, బ్రదర్‌గా సంపత్, కార్యనిర్వాహక అధ్యక్షునిగా శివకుమార్, ఆర్గనైజర్ సెక్రెటరీగా పోలేపాక ప్రవీణ్, సహాయ కార్యదర్శులుగా పూర్ణచందర్, పోలేపాక రాజేందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా సికింద్రాబాద్ డివిజన్ కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ బ్రాంచ్ ఆఫీస్, రైల్వే ఉద్యోగులకు అండగా ఉంటూ వారి సమస్యలు పరిష్కరించాలని నూతన కమిటీ సభ్యులకు సూచించారు. అనంతరం వెంకన్న మాట్లాడుతూ కార్యాలయాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. అనంతరం నూతన అధ్యక్షుడు పల్లకొండ చంద్రమోహన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉద్యోగుల ఆలోచనలకు అనుగుణంగా నడుచుకుంటానని, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తూ అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

● తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్

నవతెలంగాణ-కాశిబుగ్గ



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని అబ్బనికుంట లోగల తెలంగాణ రైతు సంఘం కార్యాలయంలో ఊరటి అంశాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు హామీ ఇచ్చిన విధంగా రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ, ఎకరానికి రూ.15వేల రైతుబంధు పూర్తిస్థాయిలో అమలు కాలేదన్నారు. అదేవిధంగా ఈమధ్య కాలంలో కేంద్ర ప్రభుత్వం మిర్చి పంటకు ధర రూ.11,500 ప్రకటించిందని, కాని మిర్చి పండించే రైతులు ఎకరానికి రూ.లక్ష కు పైగా పెట్టుబడి పెడుతున్నారన్నారు. కొన్నిచోట్ల నకిలీ విత్తనాలు పంటకు తెగులు వల్ల దిగుబడి రాక ఎకరానికి 5 నుండి 6 క్వింటాళ్ల మాత్రమే పండుతుందని ఇలాంటి సమయంలో రైతుకు పెట్టుబడి కూడా రావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని మిర్చి పంటను క్వింటాకు రూ. 25వేల చొప్పున కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆత్మహత్యల నుండి కాపాడాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సంఘం ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను వ్యతిరేకిస్తూ మార్చి 5నుండి 13వరకు రాష్ట్రవ్యాప్తంగా సంయుక్తా కిసాన్ మోర్చా జాతీయ కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న నిరసన కార్యక్రమాలకు అందరూ సహకరించాలని కోరారు. ఈసమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయల బుచ్చిరెడ్డి, మోకిడి పేరయ్య జెండా అబ్బయ్య, నల్ల విజేందర్ జంగా జనార్దన్ రెడ్డి, దామోదర్ రెడ్డి, సిరుల రవీందర్, తిప్పారపు రాజు, సాంబయ్య ఎల్లయ్య, లచ్చులు, రాజమౌళి, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లోని ఇంటి పన్నులను వసూళ్లు చేయాలి



నవతెలంగాణ-నర్సంపేట

పెండింగ్‌లోని ఇంటి పన్ను, నల్లా పన్ను, ట్రేడ్ లైసెన్స్ ఫీజులను సకాలంలో వసూళ్లు చేయాలని కమిషనర్ ఈ.జోనా అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో సిబ్బంది సమావేశంలో ఇంటి పన్ను, నల్లా పన్ను, ట్రేడ్ లైసెన్స్ పన్ను, ఎల్ఆర్ఎస్‌లపై సమీక్షా చేశారు. పెండింగ్‌లో బకాయిలు వసూళ్లు చేయాలన్నారు. 2020లో ఎల్ఆర్‌సీ కోసం రూ.వెయ్యి చెల్లించి రశీదు తీసుకున్న వారు సరైన డాక్యుమెంట్‌లు, ఈసీ మున్సిపల్ కార్యాలయంలోని హెల్ప్ డెస్క్ సెంటర్‌లో అందజేసి క్రమబద్ధీకరణ చేసుకోవాలన్నారు. ఈసమావేశంలో ఇన్‌ఛార్జ్ మేనేజర్ టి.సంపత్, జేఏవో ఎ.రజని, ఏఈ కె.రాజేష్, టీవో రమ్యకృష్ణ, టీపీఎస్ డి.సంధ్యారాణి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ బి.నాగరాజు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ రామ్‌కుమార్‌రెడ్డికి ఘన సన్మానం

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఆర్థోపెడిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, కాకతీయ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాటం రామ్ కుమార్ రెడ్డిని శనివారం సంరక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ యజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి, మెమోంటో అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్ రామ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యుల సహకారంతో ప్రజలం దరికీ నాణ్యమైన వైద్య సేవలు అందేలా తనవంతు ప్రయత్నం చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో సంరక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ దొడ్డ రమేష్‌కుమార్, వైస్ చైర్మన్ డాక్టర్ కాసర్ల తిరుపతిరెడ్డి, డాక్టర్ దిడ్డి శ్రావణ్, డాక్టర్ అజిత్ మహమ్మద్, డాక్టర్ బందెల మోహన్‌రావు, డాక్టర్ సంధ్య, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ పోల నటరాజ్, డాక్టర్ కోడం రామ్మోహన్, డాక్టర్ దొడ్డ ప్రసాద్, డాక్టర్ కస్తూరి ప్రమీల, డాక్టర్ హరీష్, డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ చైత్ర, డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ కలీం తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి
ఈనెల 5 నుండి ప్రారంభం..
పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు

జిల్లాలు	పరీక్షా కేంద్రాలు	జనరల్		ఒకేషనల్		మొత్తం
		మొదటి	ద్వితీయ	మొదటి	ద్వితీయ	
వరంగల్	26	4,967	5,739	848	767	12,321
హన్మకొండ	55	18,397	19,480	1,146	957	39,980
మహబాద్	20	3,196	3,716	1,206	1,199	9,317
జనగామ	17	4,251	4,694	-	-	8,945
భూపాలపల్లి	8	1,470	1,557	350	238	3,615
ములుగు	10	1,709	1,635	241	208	3,793
మొత్తం	136	33,990	36,821	-	-	77,971

నవతెలంగాణ-వరంగల్‌ప్రాంతీయప్రతినిధి:

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లను అధికార యంత్రాంగం పూర్తి చేసింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆరు జిల్లాల్లో ఈమేరకు జిల్లా కలెక్టర్లు సన్నాహక సమావేశాలను నిర్వహించి పరీక్షలు నిర్వహించాల్సిన తీరు, పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య సేవలు, డ్యూయల్ డెస్కుల తదితర ఏర్పాట్లపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేశారు. ఈమేరకు క్షేత్రస్థాయిలో పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈనెల 5వ తేదీ నుండి 26వ తేదీ వరకు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు పరీక్షలను నిర్వహించనున్నారు. ఇంటర్మీడియట్‌తోపాటు ఒకేషనల్ విద్యార్థులు ఈపరీక్షలకు హాజరు కానున్నారు. పరీక్షా పత్రాలను కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు నడుమ తీసుకువెళ్లాలని, ఎలాంటి అక్రమాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. సీసీ కెమెరాల ముందే పరీక్షా పత్రాల సీల్ ఓపెన్ చేయాలని ఆదేశాలున్నాయి. ఈక్రమంలో ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయనున్నారు. ఈమేరకు ఆదేశాలు ఇవ్వడంతో పోలీస్ అధికారులు ముందు జాగ్రత్తగా ఈ చర్యలు చేపట్టనున్నారు.

పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్

ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను విధించారు. ఈమేరకు పోలీసు అధికారులు బందోబస్తును ఏర్పాటు చేశారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో వుంటుంది. జిల్లా కలెక్టర్లు పరీక్షలకు సంబం ధించిన ఏర్పాట్ల విషయంలో పోలీసు ఉన్నతాధికారులతోనూ సమావేశాలు నిర్వహించి బందో బస్తుకు సంబంధించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆరు జిల్లాల్లో మొత్తం 67,971 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. 136 పరీక్షల కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యధికంగా హన్మకొండ జిల్లాలో 55 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. అత్యధికంగా హన్మకొండ జిల్లాలోనే పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాయనున్నారు.

హన్మకొండలోనే అత్యధికం..

హన్మకొండ జిల్లాలోనే అత్యధికంగా 39 వేల 980 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాస్తున్నారు. జిల్లాలో 55 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 55 మంది ఛీఫ్ సూపరింటెండెంట్లు, 55 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 42 అడిషనల్ ఛీఫ్ సూపరింటెండెంట్లు, 3 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, 4 సిట్టింగ్ స్క్వాడ్‌లు, 1,050 మంది ఇన్విజిలేటర్లు విధులను నిర్వహించనున్నారు. 55 పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.

వరంగల్ జిల్లాలో 12,321 మంది విద్యార్థులు

వరంగల్ జిల్లాలో 26 పరీక్షా కేంద్రాలలో 12 వేల 321 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. 122 సీసీ కెమెరాలను పరీక్షా కేంద్రాలలో ఏర్పాటు చేశారు. 26 మంది ఛీఫ్ సూపరింటెండెంట్లు, 26 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, 3 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, 4 సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశారు. 260 మంది ఇన్విజిలేటర్లు విధులను నిర్వహించనున్నారు.

పరీక్షా కేంద్రాలలో మౌళిక వసతుల ఏర్పాటు

పరీక్షా కేంద్రాలలో తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్‌ల సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులు అస్వస్థతకు గురైతే వెంటనే వైద్య సేవ లందించేలా వైద్య సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఎండల తీవ్రత నేపథ్యంలో తాగునీటి వసతిని కల్పించినట్లు అధికారులు వెల్లడించారు.

సకాలంలో చేరుకోవాలి

డాక్టర్ శ్రీధర్ సుమన్, డీఐఈవో వరంగల్



సకాలంలో విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి. ఆలస్యంగా వచ్చి ఆందోళన చెందవద్దు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. ఉదయం 8.30 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. 9.00 గంటలకు పరీక్షా కేంద్రం గేటు మూసివేయడం జరుగుతుంది. పరీక్షా కేంద్రాలలో విధి నిర్వహణలో వున్న ఉద్యోగులు, సిబ్బంది సెల్‌ఫోన్లు వాడరాదు. వాచీలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, కాలిక్యులేటర్లు పరీక్షా కేంద్రాల్లోకి తీసుకురావడానికి అనుమతి లేదు.

వసూళ్లకు అడ్డాగా.. ప్రైవేట్ జూనియర్ కళాశాలలు.!

● ఫీజు చెల్లించితేనే హాల్ టికెట్ ఇస్తామంటున్న యాజమాన్యం
● ఆందోళనలో ఇంటర్ విద్యార్థులు, తల్లిదండ్రులు
● ఆన్‌లైన్‌లో హాల్ టికెట్లు పెట్టాలంటున్న విద్యార్థులు


నవతెలంగాణ-వరంగల్



వరంగల్ జిల్లా లోని ప్రవేట్ జూనియర్ కళాశాల యాజమాన్యం కళాశాల ఫీజులు చెల్లించ లేదనే సాకుతో హాల్‌టికెట్‌లు విద్యార్థులకు ఇవ్వకుండా చుక్కలు చూపెడుతున్నారు. ఇంటర్ వార్షిక పరీక్షలు మార్చి5 నుంచి జరుగనున్న నేపథ్యంలో ఫీజు చెల్లించకపోతే, ఇంటర్ విద్యార్థులకు హాల్ టికెట్‌లు ఇవ్వట్లేదంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. కాలేజీలో చేరే ముందు ఒక రకమైన ఫీజు చెప్పి, తీరా పరీక్షలు దగ్గరికి వచ్చేసరికి ఫీజు రెండింతలు చెప్పడంతో ఖంగుతిన్న పరిస్థితి నెలకొంది. వరంగల్ జిల్లాలో సుమారు 12 ప్రవేట్ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ముందు మాట్లాడిన ఫీజు ప్రకారం చెల్లిస్తాం అంటే లేదు ససేమిరా అంటూ హాల్ టికెట్ ఇవ్వడం లేదని ఆందోళన చేశారు. కళాశాల డైరెక్టర్లకు ఫోన్ ద్వారా సంప్రదించే ప్రయత్నం చేసినా వారు ఫోన్‌లో స్పందించడం లేదని వాపోతున్నారు.

కలెక్షన్ సెంటర్లకు అడ్డాగా ప్రవేట్ జూనియర్ కళాశాలు ఏర్పడ్డాయని విచారం వ్యక్తం చేస్తున్నారు. మొదటి సంవత్సరం చదువుతున్న వారికి కూడా హాల్ టికెట్ ఇవ్వక పోవడం తో పాటు మరికొన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యం పేరెంట్స్‌పై దురుసుగా ప్రవర్తిస్తునారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాయిన్ అయే ముందు ఒక ట్యూషన్ ఫీజు చెల్లించితే సరిపోతుందని చెప్పి కొన్ని ప్రైవేట్ జూనియర్ కలశాలలో ప్రవేశం పొందిన తరువాత రెండు సంవత్సరాలకు సంబంధించిన పుస్తకాలకు సుమారు రూ.15 వేలు చెల్లించాలని హుకుం జారీ చేయడంతో మొదట పుస్తకాల ఫీజు యాజమాన్యంకు చెల్లించారు. ప్రవేశం పొందక ముందు ఇండ్ల వద్దకు వచ్చి ప్రవేశం పొందితే ఒక కళాశాల ఫీజు చేల్లించితే చాలు అంటూ ఒకరకమైన తీరు ప్రదర్శించారు. ఇప్పుడు మరొక లాగా అంటూ అధిక ఫీజులు చెల్లించాలంటూ చెప్పడం పట్ల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

ఆన్‌లైన్‌లో హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోండి



ఇంటర్ వార్షిక పరీక్షలు మార్చి 5 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో TGBIE సైట్ అనే ఆన్‌లైన్‌లో హల్‌టికెట్‌లు విద్యార్థులకు అందుబాటులో ఉంటాయి. కొన్ని అనివార్య కారణాల వల్ల హల్‌టికెట్ లకు సంబంధించిన లింక్ ఓపెన్ కావటం లేదు. పరీక్షకు రెండు రోజుల ముందు తప్పకుండా ఆన్‌లైన్ నుంచి హల్ టికెట్‌లు విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉంది. పరీక్షలకు ప్రిపేర్ కావాలి. విద్యార్థులు ఎవరూ ఆందోళన చెందవద్దు.

– డాక్టర్ శ్రీధర్ సుమన్, డీఐఈఓ.

ఎయిర్‌పోర్ట్ మంజూరు కావడం హర్షణీయం

నవతెలంగాణ- పర్వతగిరి



మామునూర్‌కు ఎయిర్ ఫోర్ట్ మంజూరు కావడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వరంగల్ ప్రజల చిరకాల కోరిక మేరకు మామునూరు ఎయిర్‌పోర్ట్ మంజూరు కావటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి మరవలేనిదని వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలు ఎంతో ఆనందంగా ఉత్సవాలు జరుపుకుంటున్నారన్నారు. ఎయిర్‌పోర్ట్ మంజూరు కావడానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులకు పర్వతగిరి మండల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు కూసం రామచందర్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోతు భాస్కర్ నాయక్, మాజీ ఎంపీటీసీ మహమ్మద్ అలీ, ఎస్సీ సెల్ నాయకులు కనకరాజు, బొట్ల వెంకన్న, చనమాల నరసయ్య పోకల శంకర్, కొమ్ము రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జీవన నైపుణ్యాలపై అవగాహన కలిగి ఉండాలి

● పంచాయతీ అధికారిని కల్పన



నవతెలంగాణ-వర్ధన్నపేట

విద్యార్థులు జీవన నైపుణ్యాలపై అవగాహన కలిగి ఉండాలని వరంగల్ జిల్లా పంచాయతీ శాఖ అధికారి కల్పన అన్నారు. జిల్లా కలెక్టర్ సత్యశారద ఆదేశాలమేరకు జరిగిన స్ఫూర్తి కార్యక్రమములో భాగంగా శనివారం వర్ధన్నపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో "బాల బాలికలకు జీవన నైపుణ్యాలు" అనే విషయంపై సదస్సు నిర్వహించారు ఈసదస్సుకు జిల్లా పంచాయతీ అధికారి హాజరై విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుయొక్క ఆవ శ్యకతను వివరించారు విద్యార్థులు జీవన నైపుణ్యాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈకార్య్ కమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు రంగా అనిల్ కుమార్, ఉపాధ్యాయులు నిమ్మ మను జేందర్‌రెడ్డి, వాణి, కుమార స్వామి, అశోక్, మదన్‌మోహన్, బరిగెల దేవయ్య, రోహిణి దేవి, కళ్యాణి, సునీత, పీఈటీ కుమారస్వామి, సుధా, జయాంజలి తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురిపై కేసు నమోదు

నవతెలంగాణ- నెక్కొండ

నెక్కొండలో అక్రమంగా గుడుంబా, బెల్లం, పటికను విక్రయిస్తున్న పలు కేంద్రాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శుక్రవారం రాత్రి దాడులు నిర్వహించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు స్వాధీనం చేసుకున్న నాటు సారా, బెల్లం, పటికను ఎక్సైజ్ పోలీసులకు అప్పగించగా విక్రియదారులు ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి తెలిపారు.

చట్టానికి లోబడి బాధితులకు న్యాయం చేయండి

● వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

నవతెలంగాణ-వరంగల్



న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అంబర్‌కిషోర్‌ఝా అధికారులకు సూచించారు. నెలవారి సమీక్షాలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ శనివారం కమిషనరేట్ కార్యాలయంలో నేర సమీక్షా సమా వేశాన్ని నిర్వహించారు. డీసీపీలు ఏఎస్పీ, ఏసీపీలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్సైలు పాల్గోన్న ఈసమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్తుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్ ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏవిధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కెన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్‌ల వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. ఈ సమావేశంలో నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకో వాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారుల తో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పెండింగ్‌లో వున్న చైన్ స్నాచింగ్ కేసులను త్వరగా పరిష్కరించి నేరస్తులను పట్టుకోవాలని, బెయిల్‌పై బయటకి కోర్టు వాయిదాలకు రాని నేరస్తులను కనిపెట్టి కోర్టులో హాజర్ పరచాలని, నిందితుల అరెస్ట్ విషయంలో నిర్లక్ష్యం వద్దని, నేరాల నియంత్రణకై రాత్రుల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ చేపట్టాలని సూచించారు. అధికారులు భూతగాదాల్లో తలదూర్చవద్దని, రేపటి నుండి రంజాన్ మాసం ప్రారంభం అవుతున్న వేళ అధికారులు విజుబుల్ పోలిసింగ్‌లో రోడ్లపై నిరంతరం గస్తీ నిర్వహించాలని, త్వరలో పదవతరగతి, ఇంటర్ పరీక్షలు నిర్వహించబడుతాయని, విద్యార్థులు సరైన సమయానికి పరీక్ష కేంద్రాలకు వెళ్ళేవిధంగా ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు రాకుండా అధికారులు ట్రాఫిక్ నియం త్రణ చేయాలని తెలిపారు. ఇదే సమయంలో మైనర్ డ్రైవింగ్, స్పీడ్ డ్రైవింగ్‌పై సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలని సీపీ అధికారులను అదేశించారు. ఈసమావేశంలో డీసీపీ షేక్ సలీమా, రవీందర్, రాజమహేంద్ర నాయక్, ఏఎస్పీ చేతన్, మనన్ భట్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే మా ధ్యేయం...


నవతెలంగాణ-చెన్నారావుపేట



రైతుల సంక్షేమమే మా ధ్యేయమని లోడి సాంఘిక సేవ స్వచ్ఛంద సంస్థ కో-ఆర్డినేటర్‌లు కిరణ్‌రెడ్డి, ఎన్.వీరబాబులు అన్నారు. శనివారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో కలామ్స్ ఫౌండేషన్ వారి సూచనల మేరకు లోడి సాంఘిక సేవ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఫాదర్ ఇన్నారెడ్డి ఆదేశాల మేరకు నల్లకుంట (బతుకమ్మ చెరువు) కట్ట ఇరువైపులా ఉన్న ముళ్లపొదలను తొలగించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలామ్స్ ఫౌండేషన్ కార్యదర్శి పరికి మధుకర్ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లోడీ సంస్థ కోఆర్డినేటర్స్ కిరణ్‌రెడ్డి, ఎస్.వీరబాబులు హాజరై మాట్లాడారు. రైతుల సంక్షేమానికై మా సంస్థను ఏర్పాటు చేసి రైతులకు ఉపయోగపడే విధంగా మా సంస్థ ద్వారా పంట కాలువలను, చెరువు కట్టలను శుభ్రం చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రైతులు సేంద్రియ వ్యవసాయం చేయాలని, దాని ద్వారా ప్రజలకు పౌష్టికాహారం లభిస్తుందని, పర్యావరణాన్ని రక్షించవచ్చని, రైతులకు సూచించారు. రైతుల అభివృద్ధి కోసం మా సంస్థ ఎల్లవేళల కృషి చేస్తుందని రైతులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో లోడి సంస్థ మండల కో-ఆర్డినేటర్ జనగాం రమేష్, కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎండీ.భాషామియా, గ్రామస్తులు వట్టే తిరుపతిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఉడుగుల వెంకటేశ్వర్లు, మండ యాకన్న, ఆకుల రాజన్న, కలామ్స్ ఫౌండేషన్ లీగల్ అడ్వయిజర్ ఉడుగుల రాజు, ఉపాధ్యక్షులు పోగుల అశోక్, కోశాధికారి పెళ్లి ప్రభాకర్, గుల్లపల్లి స్వామి, కుక్కల సతీష్, రాజన్న, గుల్లపల్లి వెంకన్న, కసర బోయిన కట్టయ్య, రాజకుమార్, తోటకూరి కోటి, ఎండీ.యాకూబ్, రహీం, ఆకుల ముత్యాలు, బుంబత్తుల రాజు, కుక్కల రాజు, తదితరులు పాల్గొన్నారు.

పరీక్షలు ఒత్తిడి లేకుండా రాయాలి

నవతెలంగాణ-నర్సంపేట



పదవతరగతి పరీక్షలు ఒత్తిడికి లోనుకాకుండా రాయాలని ప్రత్యేకాధికారి ఎంపీవో రామ్మోహన్ అన్నారు. శనివారం పట్టణంలోని జెడ్పీ బాలికల పాఠశాలలో స్ఫూర్తి కార్యక్రమం ప్రధానోపాధ్యాయురాలు పోడెం కాంతారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీవో మాట్లాడుతూ విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధతో చదువుకొని ఉత్తమ మార్కులు సాధించాలన్నారు. ప్రతి సంవత్సరం ప్రతిభా విద్యార్థులుగా గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేష్, వాణి, రవి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కలిసిన ఎమ్మెల్యే నాయిని

- వరంగల్ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన సీఎంకు ధన్యవాదాలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వరంగల్ ప్రజల కోరిక మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు కృషిచేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి జిల్లా ప్రజల పక్షాన, ప్రజాప్రతినిధులపక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే నాయిని ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్‌రెడ్డి, కేఆర్.నాగరాజు, మురళీ నాయక్, నాయకులు దొమ్మటి సాంబయ్య తదితరులు ఉన్నారు.

శంకర జ్యోతికి గణితంలో పీహెచ్‌డీ

నవతెలంగాణ-దామెర



దామెర మండలంలోని కొగిల్వాయి గ్రామానికి చెందిన గట్ల అనిల్‌రెడ్డి సతీమణి శంకర జ్యోతికి ఉస్మానియా యూనివర్సిటీ నుండి పీహెచ్‌డి పట్టా పొందారు. శంకర జ్యోతి ప్రస్తుతం ఖమ్మంజిల్లాలోని ట్రైబల్ గురుకుల డిగ్రీ కళాశాలలో అధ్యాపకురాలుగా పనిచేస్తున్నారు. శంకర జ్యోతి 'ఏ స్టడీ ఆన్ రెగ్యులర్ డొమినేషన్ ఇన్ లీటట్ గ్రాఫ్స్' అనేఅంశంపై సమర్పించిన పరిశోధన గ్రంథానికి పీహెచ్‌డి పట్టా లభించింది. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ గణితంలో ఇబ్బందులు పడే వారికి సులభంగా అర్థమయ్యేవిధంగా ఉండేలా చేయడమే లక్ష్యంగా పరిశోధన వ్యాసాన్ని పూర్తిచేసినట్లు తెలిపారు. తనకి సహాయ సహకారాలు అందించిన ఓయూ గణితవిభాగ అధ్యాపకులకు, తల్లిదండ్రులు పద్మావతి సోమిరెడ్డి, కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి

నవతెలంగాణ-నడికూడ



కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి సాధిస్తాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్‌గౌడ్ అన్నారు. మండలంలోని పులిగిల్ల, రాయపర్తి గ్రామాల్లో కాంగ్రెస్‌పార్టీ సర్వసభ్య సమావేశాలు గ్రామకమిటీ అధ్యక్షులు బళ్ళు రమేష్, మారెం దేవేందర్‌రెడ్డిల అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో దేవేందర్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల అమలు తీరును, బీసీ కులగణన, ఎస్సీవర్గీకరణ అమలు తీరును, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లి వివరించారు. గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, ఐక్యంగా మనందరం రానున్న స్థానికసంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్‌చైర్మన్ చందుపట్లరాజిరెడ్డి, మండల సమన్వయ కమిటీ సభ్యులు చాడ తిరుపతిరెడ్డి, పర్నెం మల్లారెడ్డి, పాడి కల్పన దేవి, పెద్దబోయిన రవీందర్, ఈర్ల చిన్ని, భాస్కరరావు, గోల్కొండ సదానందం, తిరుపతి రెడ్డి, భోగం కమల, బుల్ల బిక్షపతి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు నాగుర్ల పరామర్శ

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని నర్సక్కపల్లి గ్రామానికి చెందిన గోరంటల సమ్మక్క, తలగంప సారయ్య, చిరిక సమ్మక్క ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర రైతురుణ విమోచన కమిషన్ మాజీచైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెండారాజేష్, కొడగాని నర్సింగరావు,నాగుర్ల సంతోష్, నాగుర్ల ధర్మారావు, వరికెల కిషన్ రావు, శ్రీధర్ రెడ్డి, చంద్రా రెడ్డి, కిషన్ రావు, దేవారావు, శివరావు, దేవేందర్, నరేష్, బిక్షపతి, ఐలయ్య, సదయ్య పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ పదవీకాలం పొడిగింపు

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాల ప్రిన్సిపాల్‌గా ఆచార్య ఎస్.జ్యోతిని కొనసాగిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం శనివారం ఉత్తర్వులు జారీచేసారు. ఆచార్య జ్యోతి మరొక ఏడాది పాటు ఈ పదవిలో కొనసాగుతారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య జ్యోతిని అభినందించారు.

యుద్ధభేరిని విజయవంతం చేయాలి

- ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల జాతీయ అధ్యక్షులు అనిల్ కుమార్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ఏప్రిల్ 27న ఆదివారం హనుమకొండ కాకతీయ గ్రౌండ్‌లో సాయంత్రం 5గంటలకు నిర్వహించనున్న ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ సింహగర్జన మహాసభకు అందరూకలిసిరావాలని జాతీయ అధ్యక్షులు, హైకోర్టు న్యాయ వాది కొంగర అనిల్‌కుమార్ తెలిపారు. శనివారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతికోసం యుద్ధం, అణగారిన వర్గాల కోసం పోరాటం, బహుజన రాజ్యాధికారం కోసం మొట్టమొదటిసారిగా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలను ఏకంగా చేసే గొప్ప బహిరంగ సభను ఏప్రిల్ 27న కేడీసీ ఆవరణలో నిర్వహించడం జరుగుతుందని ఈ మహాసభకు అందరూ స్వచ్ఛందంగా రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఏపీ, తెలంగాణ రాష్ట్రచైర్మన్ పుచ్చల రాంబాబు, దామెర కరణ్, ఫస్ట్‌లో ఉదయ్‌కుమార్, దాసరపు సారయ్య, తెలుగింటి భాస్కర్, హనుమకొండ జిల్లా అధ్యక్షురాలుగుర్రం శ్రావణి, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు జాన్సు, కుమార్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- మండల విద్యాశాఖ అధికారి చంద్రమౌళి

నవతెలంగాణ-వేలేరు



ప్రభుత్వ నిబంధనల మేరకు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల విద్యాశాఖ అధికారి మొగిలిచర్ల చంద్రమౌళి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో హెచ్‌ఎంలు, మధ్యాహ్న భోజన కార్మికులు, వంట సహాయకులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఎంఈవో మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం నిబంధన మేరకు బాధ్యతాయుతంగా పాఠశాలలోని విద్యార్థులకు పంపిణీ జరగాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీవో భాస్కర్, ఎంఆర్‌పి సురేందర్, ఎస్‌టిపి ప్రవీణ్, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు రాజన్న, శ్రీదేవి, జయసాగర్, విజయమోహన్, సీఆర్పీలు మొగిలిచెర్ల శ్రీనివాస్, వెంకటేష్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ కార్యాలయంలో ఆర్జేడీ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-పరకాల

ఐసిడిఎస్ కార్యాలయాన్ని ఆర్జేడీ ఝాన్సీ లక్ష్మీబాయి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయ రికార్డులను పరిశీలించి, ఉద్యోగుల వివ రాలు సిడిపిఓ స్వాతిని అడిగి తెలుసుకున్నారు.అంగన్ వాడి సెంటర్ల నిర్వహణపట్ల ఎప్పటికప్పుడు పర్యవేక్షించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇ ప్పటికే ఎండల తీవ్రత పెరిగినందున, పిల్లలకు ఇబ్బందులు లేకుండా సెంటర్లను నిర్వహించాలని సిడిపిఓకు సూచించారు.

సూరంపేటలో పశు వైద్య శిబిరం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని సూరంపేటలో శనివారం పశువైద్య శిబిరాన్ని మండల పశువైద్యాధికారి డాక్టర్ పి.సునిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సునిల్ మాట్లాడుతూ పశువులకు గర్భకోశవ్యాధుల నివారణ నిమి త్తం లింగనిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయడం వల్ల మేలు జాతి ఆడదూడలు వృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్‌వైజర్ ప్రకాష్‌రెడ్డి, గోపాలమిత్రలు గోప్ప సతీష్, మధుకర్, రైతులు పాల్గొన్నారు.

వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలతోనే అవార్డు

- టీజీఎన్‌పీడీసీఎల్ చైర్మన్,సీఎండీ కర్ణాటి వరుణ్‌రెడ్డి
- విద్యుత్ సమస్యల పరిష్కారమే లక్ష్యం
- టీజీఎన్‌పీడీసీఎల్‌కు ది పిఎస్‌యు లీడర్‌షిప్ అవార్డు



నవతెలంగాణ-నక్కలగుట్ట

అపరిష్కృతంగా ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతూ ప్రజల ఆదరాభిమానాలు చూరగొంటున్నామని టీజీ ఎన్‌పీడీసీఎల్ చైర్మన్, సీఎండీ కర్ణాటి వరుణ్‌రెడ్డి అన్నారు. టీజీఎన్‌పీడీసీఎల్‌కు ది పిఎస్‌యూ లీడర్ షిప్ అవార్డు - ఇన్నోవేషన్ ఇన్ ఆపరేషనల్ ఎక్సలెన్స్ అవార్డు దక్కింది. శుక్రవారం ఢిల్లీ లో జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో ఈ అవార్డును కంపెనీ సెక్రటరీ కే.వెంకటేశం, అసిస్టెంట్ సెక్రటరీ ఎంవీ.రమణారెడ్డి అందుకున్నారు. ఈ అవార్డును శనివారం హన్మకొండ విద్యుత్ భవన్ కార్పొరేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డికి ఇంచార్జి డైరెక్టర్లు, సీఈలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎండీ వరుణ్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులందరికి వినూత్న సేవలు అందించడంతో పాటు సాంకేతికతను అందిపుచ్చుకుంటూ మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సేవలందిస్తున్నందుకు గాను ఈఅవార్డు దక్కిందన్నారు. ఎన్పీడీసీఎల్‌లో తీసువచ్చిన నూతన విధానాలు అవలంభించడం వలన వినియోగదారులకు ప్రయోజనం చేకూరుతున్నందున ఈ అవార్డుకు ఎంపికైందన్నారు. ప్రతీపనిని ఆన్‌లైన్ ద్వారా చేస్తున్నామని, కొత్త సర్వీస్ కనెక్షన్లు, లైన్‌షిఫ్టింగ్, ఫిర్యాదులు , దరఖాస్తుల స్థితిగతులు, చెల్లింపులు అన్ని కూడా ఆన్ లైన్ ద్వారా నే చేపడుతున్నామని, విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు 1912 టోల్ ఫ్రీనంబర్ ను పటిష్ట పరిచామని 24/7 వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. సాంకేతికపరంగా మరిన్ని అంశాలు జోడించి టీజీనపీడీసీల్ యాప్‌ను రూపొం దించడం జరిగిందని , వినియోగదారుల సౌకర్యార్థం 19 ఫీచర్లతో టీజీఎన్‌పీడీసీఎల్ యాప్ ఉందన్నారు. ఎన్పీడీసీఎల్‌లో సంస్కరణలు చేపడుతున్నందుకుగాను ఈ అవార్డు వచ్చిందని వివరించారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఇన్చార్జిలు బి.అశోక్ కుమార్, టీ.సదర్‌లాల్, వి.తిరుపతిరెడ్డి, టీ.మధుసూదన్, సీఈలు కే.తిరుమల్‌రావు, బికంసింగ్,రాజు చౌహాన్, రవీంద్రనాథ్, వెంకటరమణ, కంపెనీ సెక్రటరీ కే వెంకటేశం, జెయింట్ సెక్రటరీ రమేష్, డిఈ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు యూడిఐడి నెంబర్ జనరేట్ చేయాలి

నవతెలంగాణ-సుబేదారి



దివ్యాంగులందరికీ యూడిఐడి నెంబర్ జనరేట్ చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి దివ్య అన్నారు. శనివారం పంచాయతీరాజ్ కార్యదర్శి దివ్య సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, సోలార్ పవర్‌ప్లాంట్‌లపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి వైవి.గణేష్ కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. పంచాయతీ రాజ్ కార్యదర్శి దివ్య మాట్లాడుతూ దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ బదులు యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ చేయాల్సి ఉంటుందని, సదరన్ సర్టిఫికెట్ నుంచి ఈ కార్డు జారీ కు బదిలీ చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని అన్నారు. దివ్యాంగులకు వైద్యులచే ధవీకరించిన వైకల్యశాతంతో కూడిన సదరం సర్టిఫికెట్ ను యూడిఐడి పోర్టల్‌లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలని అన్నారు. దివ్యాంగులకు యూడిఐడి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా ఇంటి అడ్రస్ కు అందుతుందని ఆమె తెలిపారు.

అందులకు విజన్, కుష్టి వ్యాధి గ్రస్తులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూడిఐడి కార్డులు జారీ చేయాల్సి ఉంటుందని అన్నారు. నూతనంగా యూడిఐడి కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూడిఐడి జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు.

జిల్లాలో ఉన్న మీసేవ కేంద్రాల నిర్వహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, విఓఏలకు, సీసీలకు ఎంపీడీవోలకు, ఏడిఎంలకు యూడిఐడి దరఖా స్తుల నమోదుపై అవగాహన శిక్షణ అందించాలని అన్నారు. ఆసుపత్రిలో యూడిఐడీ నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాల న్నారు. జిల్లాఆసుపత్రి సూపరింటెండెంట్‌తో సమన్వయం చేస్తూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించి నూతనంగా కావాల్సిన వస్తువుల ప్రతిపాదనలు అందజేయాలని ఆమె కలెక్టర్లకు సూచించారు.నూతనంగా యూడిఐడి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రి లో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూడిఐడి కార్డు జనరేట్ చేయాలన్నారు. ప్రధానమంత్రి కుసుంపథకం కింద సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాలలో స్థలాలను గుర్తించడం జరిగిందని, అక్కడ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు చేసేవిధంగాడిపిఆర్‌లను తయారు చేయాలని పంచాయతీ కార్యదర్శి సూచించారు. వ్యవసాయ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిధులు, ప్రధానమంత్రి కుసం పథకం వినియోగించుకొని రైతులు మహిళా సంఘాల ద్వారా నడిపేలా చిన్నచిన్న సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళికబద్ధంగా పనిచేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఓ. మేనశ్రీను, డిడబ్ల్యూఓ జయంతి, మెడికల్ సూపరింటెండెంట్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చట్టానికి లోబడి బాధితులకు న్యాయం చేయండి : సీపీ అంబర్‌కిషోర్‌ఝూ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



న్యాయం కోసం పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు చట్టానికిలోబడి న్యాయంచేయాలని వరంగల్ సీపీ అంబర్‌కిషోర్‌ఝా పోలీస్ అధికారులకు సూచించారు. నెలవారిసమీక్షలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ శనివారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డీసీపీలు, ఏఎస్పీ , ఏసీపీలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్ఐలు ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజనల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్తులఅరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ముఖ్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిదిలో నమోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందనే అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్‌స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సమావేశంలో నేరాల నియంత్రణకు అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులతో పోలీస్‌కమిషనర్ మాట్లాడుతూ పెండింగ్‌లో వున్న చైన్‌స్నాచింగ్ కేసులను త్వరగా పరిష్కరించి నేరస్తులను పట్టుకోవాలని బెయిల్‌పై బయటకి కోర్టు వాయిదాలకు రాని నేరస్తులను కనిపెట్టి కోర్టు హాజరుపరచాలని, నిందితుల అరెస్ట్ విషయంలో నిర్లక్ష్యం వద్దని, నేరాల నియంత్రణకై రాత్రుల్లో ముమ్మరంగా పెట్రోలింగ్‌చేపట్టాలని, అధికారులు భూ తగాదాల్లో తలదూర్చవద్దన్నారు. రేపటి నుండి రంజాన్ మాసం ప్రారంభం అవుతున్న వేళ అధికారులు విజుబుల్ పోలీసింగ్‌లో రోడ్లపై నిరంతరం గస్తీ నిర్వహించాలని త్వరలో జరగనున్న పదవ తరగతి, ఇంటర్ పరీక్షలకు విద్యార్థులు సరైన సమయానికి పరీక్ష కేంద్రాలకు వెళ్ళేవిధంగా ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు రాకుండా అధికారులు ట్రాఫిక్ నియంత్రణ చేయాలని, ఇదే సమయం మైనర్ డ్రైవింగ్, స్పీడ్ డ్రైవింగ్ పై సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలని సీపీ అధికారులను అదేశించారు. ఈ సమావేశంలో డిసిపిలు, షేక్ సలీమా, రవీందర్, రాజమహేంద్రనాయక్, ఏఎస్పీ చేతన్, మనస్‌భట్‌తో పాటు ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

నగరంలో అంతర్‌రాష్ట్ర సాంస్కృతిక ఉత్సవాలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



నెహ్రూ యువ కేంద్ర వరంగల్ యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జాతీయ సమైక్యతను పెంపొం దించడం కోసం, భిన్నత్వంలో ఏకత్వం సాధించడమే లక్ష్యంగా ఇంటర్ స్టేట్ యూ త్ ఎక్ఛేంజ్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎన్‌వై కే డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల, కూరపాటి హాస్పిటల్ కూరపాటి రమేష్, అభయ హాస్పిటల్స్ డాక్టర్ గౌతమ్‌లు తెలిపారు. శనివారం హనుమకొండ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేరళ రాష్ట్రం నుండి 27 మంది యువతీ యువకులు వరంగల్‌కు వచ్చారని ఫిబ్రవరి 27 నుండి మార్చి 3వరకు ఐదు రోజులపాటు జరగనున్న కార్యక్రమంలో భాగంగా ఆదివారం వేయి స్తంభాల గుడి ప్రాంగణంలో సాయంత్రం 5 గంటలకు కేరళ, తెలంగాణ జానపద కళా సాంస్కృతిక ఉత్సవం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకుల పల్లి మధు, రాజేశ్వర్ పాల్గొన్నారు.

తపాలా శాఖ సేవలు వినియోగించుకోవాలి

శాయంపేట : ప్రజల వద్దకే తపాల సేవలు అందుతున్నాయని పరకాల ఎస్పీ అనంత్లా మ్‌నాయక్ అన్నారు. సోమవారం ప్రజల వద్దకు పోస్ట్ ఆఫీస్ సేవల కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొప్పుల గ్రామాన్ని సందర్శించి ఆసరా పెన్షన్, ఉపాధిహామీ నగదును లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ తపాలాశాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

శాయంపేట : మండలంలోని హుస్సేన్‌పల్లికి చెందిన భూతాల వీరన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం ఆరే సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వీరన్న కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరె సంఘం అధ్యక్షుడు గుజ్జుల రాజు, గుండెకారి రాజేందర్ గుజ్జుల రవీందర్‌జీ, మారుజోడి నిరంజన్, తుమ్మరపల్లి గోపాల్‌రావు, భాస్కర్ , రాజు, శ్రీనివాస్, కుడుతాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో కూలీలకు ఉపాధిపనులు కల్పించాలి

- ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు

నవతెలంగాణ-పరకాల



గ్రామాల్లో ప్రతీరోజూ 50 మంది కూ లీలు తగ్గకుండా ఉపాధిహామీ పనులను ప్రజలకు కల్పించాలని ఎంపిడిఓ పెద్ది ఆం జనేయులు ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. ఉన్నతాధికా రుల ఆదేశాల మేరకు ఎంపిడిఓ పరకాల మండలంలోని అన్ని గ్రామపంచాయతీల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బందితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి అన్ని గ్రామాలలో సోమవారం నుంచి కూలీల సంఖ్యను పెంచాలన్నారు.అంతేకాకుండా నర్సరీలలో రోజు రెండుసార్లు వాటరింగ్ చేయాలని, ప్రైమరీ బెడ్లలో విత్తనాలు వేసి ఉంచాలని చెప్పారు.అలాగే ప్లాంటేషన్‌కు సంబంధించి గత మూడేళ్లుగా నాటిన మొక్కలన్నింటికీ నిత్యం నీళ్ల పట్టాలని, ఎక్కడైనా మొక్కలు చనిపోతే వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటించాలన్నారు. ట్యాంకర్ పేమెంట్లు రెగ్యులర్గా చేయించాలని ఆదేశించారు. ఇంకా ఎవరికైనా ఉపాధి హామీ పనులు మంజూరీ అవసరం ఉన్నట్లయితే అట్టి పనులన్నీ కూడా రెండు రోజులలో ఎస్టిమేషన్ పూర్తి చేసి మంజూరుకు పంపించాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో కూడా దండోరవేయించి ఉపాధి హామీ కూలీలకు పనులు ప్రారంభిస్తున్నట్లుగా సమాచారం ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించడం జరిగింది.

అనంతరం గ్రామాలలో నీటి ఎద్దడి రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని ఏదైనా ఇబ్బంది ఉంటే ముందుగానే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే ఈనెల 15 వరకు గ్రామాలలో వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని ప్రతి రోజూ సానిటేషన్ పనులను పర్యవేక్షించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.

ఈ సమావేశంలో ఏపీఓ ఇందిర, ఈసీ రజనీకాంత్, టెక్నికల్ అసిస్టెంట్లు నాగరాజు,సుమలత పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు తదితరులు పాల్గొన్నారు.

ఏకశిల ప్రైమ్ విద్యార్థుల పండ్లు పంపిణీ

నవతెలంగాణ-దామెర



దామెరలోని ఏకశిలప్రైమ్ పాఠశాలలోని 9వ తరగతి సీబీఎస్ఈ విద్యార్థులు ఎంజీఎం ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి విద్యార్థులను అభినందించారు. ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ బేతికొండల్‌రెడ్డి ఆదేశానుసారం సైన్స్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఎంజీఎం ఆసుపత్రిలో ఉన్న రోగులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. బేతి కొండల్‌రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం చేయడం హర్షణీయమని పిల్లలకు సేవాభావం పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన సైన్స్ ఉపాధ్యాయులు మణికుమార్, సుకన్య, సజన్ కుమార్, ఉదయ్ కుమార్, కృష్ణంరాజు, వెన్నెల, విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మణికుమార్ స్టాఫ్ ఇంచార్జ్ విజయ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమమే ఫెడరేషన్ ధ్యేయం

- టీడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లాల జగన్

నవతెలంగాణ-ధర్మసాగర్



జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ పనిచేస్తుందని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లాల జగన్ అన్నారు. మండల కేంద్రంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి పోలుమారి గోపాల్ అధ్యక్షతన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జగన్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా ఫెడరేషన్ ఎప్పుడు ముందుంటుందన్నారు. నేటి సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వానికి ప్రజలకు వారిధిగా ఉంటూ అనేక కష్టనష్టాలను ఓర్చుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నారన్నారు. జర్నలిస్టులకు వారిసంస్థల తరఫున కనీసవేతనాలు లేక, నమ్ముకున్న వృత్తికి కట్టుబడి, ప్రజలకు సమన్యాయం చేయడం కోసం ప్రభుత్వాలకు విషయాలను తెలియపరచాలని పరితపిస్తూ కాలం వెల్లదీస్తున్నారని వివరించారు.

ఇప్పటికైనా జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి వారిని ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఇసంపల్లి రమేష్, గజ్జల సుమన్, పాండ్యాల రమేష్, నాగవెల్లి దుర్గారాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలి

నవతెలంగాణ-ఆత్మకూరు

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సన్నద్ధం కావాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు చౌళ్ళపల్లి, కామారం, తిరుమలగిరి గ్రామాల్లో కాంగ్రెస్ గ్రామశాఖల అధ్యక్షతన నిర్వహించిన పార్టీ సమావేశాల్లో గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై చర్చించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతిపక్షాల నాయకులు చేసే తప్పుడు ఆరోపణలు ఎప్పటికప్పుడు తిప్పికొడుతునే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గారెంటీల సంక్షేమ పథకాలను, ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్లను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ ఏఎంసీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మండల స మన్వయ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్లు కంచె రవికుమార్, ఎండి.గఫూర్, మార్క రజినికర్, ఏరుకొండ రవీందర్ గౌడ్, పర్వతగిరి రాజు, ముద్దం సాంబయ్య, అర్షం వరుణ్‌గాంధీ, అంబటి రాజస్వామి, బోరిగం స్వామి,ఎక్కతాల రవీందర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, రేవూరి జయపాల్ రెడ్డి,ఉడుత మహేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

పంటల బీమా పథకం అమలు చేయాలి

నవతెలంగాణ-పరకాల

రాష్ట్ర సర్కారు పంటల బీ మా పథకాన్ని వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అ ధ్యక్షుడు వరికెల కిషన్‌రావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆ యన శనివారం ఆర్డిఓకు వినతిపత్రం అందజేశారు. పంట బీమా ఆవశ్యక తను అందులో ప్రస్తావించారు. ప్రస్తుతానికి ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన అమలు చేసే అవకాశం లేనందున రాష్ట్ర ప్రభుత్వం పూనుకొని పం టల భీమాపథకం అమలుపరిచే కంపెనీలతో చర్చలుజరిపి, వారిని ఒప్పించి అతి తక్కువ ప్రీమియంతో ఇప్పటినుంచి పంటలు చేతికి వచ్చే వరకు పంటల బీమా పథకం అమలు చేయాలని విజ్ఞప్తిచేశారు.ఈ కార్యక్రమంలో రైతులు నాయకులు సురావు బాపూరావు, లోనే సతీష్, కోడెం రవీందర్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ



వరంగల్ మామునూరు విమానాశ్రయ ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన తరుణంలో వరంగల్ జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్.నాగరాజు ఆదేశాల మేరకు శనివారం కడిపికొండలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకు లు గంగుల శ్రీనివాస్‌రెడ్డి, నర్మెట వెంకటరమణ, కర్ర హరీష్‌రెడ్డి, జక్కుల స దానందం, కట్కూరి రమేష్, ఎండి.బషీర్, మాతంగి రవి, యాదవ రెడ్డి, కృష్ణ వేణి, దామెరుప్పుల కోటి, ఎడ్ల రాజమల్లారెడ్డి, శ్రీనివాసరెడ్డి, నక్కల యాదగి రి, అరుకాల కొమల, వెంకటస్వామి, కట్కూరి రేవంత్, బస్కే ప్రణయ్, భోగి కృష్ణ, దామెరుప్పుల హరి చందర్, కంకణాల సాయిప్రేమ్ రెడ్డి, ప్రదీప్, రవి, దీపక్, రజినీకాంత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా షైన్

నవతెలంగాణ-నయీంనగర్





అనునిత్యం మా గమ్యం విద్యార్థుల అభివృద్ధి, కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా పనిచేస్తున్నామని షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగ కుమార్ అన్నారు. వరంగల్ శివనగర్‌లో షైన్‌స్కూల్ డే సందర్భంగా ఆయన మాట్లాడుతూ షైన్ విద్యాసంస్థల విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు , ఉత్తమమైన, నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. నేటి పోటీ ప్రపంచానికి ధీటుగా విద్యార్థుల మేధాశక్తిని మెరుగుప రుస్తున్నామని అన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడమే ధ్యేయంగా పెట్టుకుని షైన్ విద్యాసంస్థలు పనిచేస్తున్నాయని అన్నారు. శివనగర్ స్కూల్లోని విద్యార్థులు అనేక పోటీ పరీక్షల్లో వరుసగా జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి అవార్డులను గెలుపొందడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ఇందుకుగాను ఉపాధ్యాయులకు వారికి సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రామ, వివిధ శాఖల షైన్ విద్యాసం స్థల ప్రిన్సిపాల్స్, శివనగర్ స్కూల్ ప్రిన్సిపల్ మానస, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పెయింటర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా కీర్తి రాజమౌళి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పెయింటర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా కీర్తి రాజమౌళి ఎన్నికయ్యారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జయశంకర్ పెయింటర్స్ యూనియన్ సభ్యుల సమక్షంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఎర్ర విజయ్, నోముల రఘు, ప్రధాన కార్యదర్శిగా తోటకూరి గణేష్, అరికెల్ల శ్యామ్, కోశాధికారి గుగులోతు రమేష్, అక్కపెల్లి సంపత్, సలహాదారులుగా కుక్క శ్రీనివాస్, గాలిపెల్లి గట్టయ్య, భూక్యా రమేష్, సహాయ కార్యదర్శిగా అతుక్కూరి మల్లేష్, జంగిలి ప్రమోద్, ప్రచార కార్యదర్శిగా అమృత అశోక్, సభ్యులుగా సెగ్గం దశరథం, రామకృష్ణ, పాలడుగుల ప్రవీణ్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ పెయింటర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి లక్ష్య సాధన దిశగా కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ-ములుగు



ప్రతి విద్యార్థి లక్ష్యాలను ఏర్పర్చుకొని లక్ష్య సాధన దిశగా కృషి చేస్తూ జీవితంలో ఉన్నంత శిఖరాలను అధిగమించి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ట్రాన్స్ఫామ్ స్కూల్, క్వాల్కమ్ విద్యాశాఖ ములుగు సమన్వయంతో జిల్లాలోని 6మండలాలలోని 20 పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న బాల బాలికలకు కెరీర్ ఫెయిర్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. పాల్గొని బాలబాలికలకు ఉన్నంత చదువు మరియు కెరీర్ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థి దశలో పదవ తరగతి కీలకమని, జీవితంలో ఎదగాలంటే కమిట్మెంట్, కాన్ఫిడెన్స్, ఫ్లెక్సీ బుల్టి ఈ మూడు విషయాలు దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగాలన్నారు. కష్టపడితేనే ఏదైనా సాధించవచ్చని తెలి పారు. ఈ కార్యక్రమంలో నేహారానా, ప్రతినిధులు, టీచర్స్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం..

సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ

కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే జీఎస్సార్

నవతెలంగాణ-భూపాలపల్లి



వరంగల్ మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణం కొరకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లా డుతూ... గతంలో సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభు త్వానికి పలుమార్లు లేఖలు అందజేసి విజ్ఞప్తి చేశారు. దీంతో పాటు కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖకు లేఖలు అందజేసి విజ్ఞప్తి చేసిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు.ఎయిర్ పోర్టు ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరనుందన్నారు. వరంగల్ మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేస్తూ, సీఎం రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యే గండ్ర ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

చదువుతోనే జీవితంలో ఉన్నత స్థాయి

కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య

నవ తెలంగాణ-మల్హర్‌రావు/కాటారం



ఉన్నత చదువులతో జీవితంలో ఉన్నతస్థాయిలో ఉండొచ్చని కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు. శనివారం కాటారం మండల కేంద్రంలోని ఎంజేపీటీ బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో అనువల్ డే సెలెబ్రేషన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుతూ జీవితంలో ఉన్నత స్థాయిలో స్థిరపడి, ఉపాధ్యాయులకు, తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు, మంచి జీవితం కోసం కలలు కనండి వాటికోసం శ్రమించాలని పదో తరగతి విద్యార్థులకు సూ చించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తెడ్ల గట్టయ్య ఆదర్శ నగర్ కాలనీ కన్వీనర్ ఆత్మకూరి కుమార్ యాదవ్, బిరెల్లి మహేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

రేపు అధికారికంగా శ్రీపాదరావు జయంతి

ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

నవతెలంగాణ-మల్హర్‌రావు/మహదేవ్‌పూర్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు అధికారికంగా జరపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు శనివారం ఉత్తర్వులు జారీ చేసింది తెలంగాణ ప్రభుత్వం నేడు ఆదివారం ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని స్టేట్ ఫంక్షన్‌గా నిర్వహించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని మంథని ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిచిన శ్రీపాదరావు స్పీకర్‌గా పని చేశారు. కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన శ్రీపాదరావు సర్పంచ్‌గా, సమితి ఉపాధ్యక్షుడిగా ఎల్ఎంబి బ్యాంకు చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 1983 నుండి వరుసగా మూడుసార్లు మంథని ఎమ్మెల్యేగా గెలిచారు. 1999 ఏప్రిల్ 13న మహదేవపూర్ మండలం అన్నారం సమీపంలో అప్పటి పీపుల్స్ వార్ నక్సలైట్లు హత్య చేశారు. అజాత శత్రువుగా పేరొందిన శ్రీపాదరావును బుచ్చి పంతులు అని పిలిచేవారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రధానోపాధ్యాయుడు మందల రవీందర్‌రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్




పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గొల్ల బుద్ధారం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మందల రవీందర్‌రెడ్డి సూచించారు. శనివారం భూపాలపల్లి మండలం గొల్ల బుద్ధారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మందల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ కార్యక్రమంలో భాగంగా తడినేలల పరిరక్ష దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఉపాధ్యాయులు,విద్యార్థులంతా కలిసి చౌరస్తాలో ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... పర్యావరణాన్ని నాశనం చేయడం వల్ల అనేక ప్రకృతి విపత్తులు కలుగుతున్నాయని,వాతావరణ సమతుల్యత దెబ్బతినడంతో ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నట్టు తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. స్వచ్ఛమైన గాలి, నీరు, మంచి ప్రకృతిని భావితరంలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించి,మొక్కల పెంపకాన్నిఉద్యమంగా చేపట్టాలని, నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపిపిసి అధ్యక్షురాలు సునిత, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం వంశి, మానస, గ్రీన్ ఉపాధ్యాయులు తిరుమలాదేవి, ప్రణీత, శ్రీనివాసరావు, తిరుపతి, పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరిలో బొగ్గు ఉత్పత్తి 85శాతం, రవాణా 72శాతం

- వివరాలు వెల్లడించిన జీఎం రాజేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-కోల్ బెల్ట్



భూపాలపల్లి ఏరియా ఫిబ్రవరి నెలకుగాను యాజమాన్యం నిర్దేశించిన లక్ష్యం 4.55 లక్షల టన్నులకు గాను 3.90 లక్షల టన్నులతో 85శాతం, 3.27 లక్షల టన్నులతో 72శాతం సాధించిందని ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి శనివారం ప్రకటనలో వెల్లడించారు. ఏరియాలోని గనుల వారీగా కేటీకే-1 ఉత్పత్తి లక్ష్యం 20వేల టన్నులకు గాను 14,787 టన్నులతో 74శాతం, కేటికె-5 ఉత్పత్తి లక్ష్యం 20వేల టన్నులకు గాను 14,664 టన్నులతో 73శాతం, కేటీ కె-6 ఉత్పత్తి లక్ష్యం14,200లకు గాను 11,259 టన్నులతో 79శాతం, కేటికె-8 ఉత్పత్తి లక్ష్యం 22 వేల టన్నులకు గాను15,271 టన్నులతో 69 శాతం, కేటికే-8 యుజి ఉత్పత్తి లక్ష్యం 76,200ల టన్నులకు గాను 55,981ల టన్నులతో 73శాతం సాధించగా, కేటికే ఓసి-2 ఉత్పత్తి లక్ష్యం 1,50,000 టన్నులకు గాను 1,56,502 టన్నులతో 104శాతం, కేటికే ఓసి-3 ఉత్పత్తి లక్ష్యం 2,29,000ల టన్నుల గాను 1,76,600ల టన్నులతో 77శాతం ఉత్పత్తి సాధించడం జరిగిందని తెలిపారు. మార్చి నెల ఏరియా ఉత్పత్తి లక్ష్యం 6.39 లక్షల టన్నులుగా యాజమాన్యం నిర్దేశించిందని తెలిపారు. గత ఫిబ్రవరిలో సంస్థ సీ అండ్ ఎండీ బలరాంనాయక్ ఏరియాలో పర్యటించి ఉత్పత్తి పెరుగుదలకు కావాల్సిన సూచనలు, సలహాలు కార్మికుల నుండి తీసుకోవడం జరిగిందని తెలిపారు. గైర్హాజరు శాతాన్ని తగ్గించి, ఉత్పత్తి పెరుగుదలకు కృషి చేయాలని అధికారులు, ఉద్యోగులను ఆదేశించారు. ఈనెల 8న మహిళా దినోత్సవాన్ని ఇల్లందు క్లబ్ లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

రంజాన్ మాసంలో ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి



రంజాన్ మాసంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మార్చి 2వ తేదీ నుండి ప్రారంభం కానున్న రంజాన్ మాసం ఏర్పాట్లుపై శనివారం ఐడిఓసి కార్యాలయంలో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, మున్సిపల్, విద్యుత్, ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని మసీదుల వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. రంజాన్ మాసంలో నిర్వహించే ప్రత్యేక ప్రార్థనా సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరంగా సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టాలని విద్యుత్తు అధికారులకు సూచించారు. లైన్‌మెన్ ఫోన్ నెంబర్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. భూపాలపల్లి, కాటారం, మహాదేవపూర్ మండలాల్లో పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాస ప్రార్థనలు చేస్తారని వారికి ఎలాంటి ఆటంకాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, మైనార్టీ సంక్షేమ అధికారి శైలజ, డీఎస్పి సంపత్‌రావు, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, డిపిఓ నారాయణ రావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి కమ్యూనిటీ హాల్లో జిల్లా సంక్షేమ అధికారిగా పని చేసిన కొట్టే చిన్నయ్య పదవి విరమణ మహోత్సవానికి శనివారం ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా కొట్టె కస్తూరి-చిన్నయ్య దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని డిడబ్ల్యూగా చిన్నయ్య జిల్లాకు అనేక సేవలు చేశారని కొనియాడారు. చిన్నయ్యను జిల్లా అధికారులు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. పదవి విరమణ పొందిన సంక్షేమ అధికారి చిన్నయ్య తన శేష జీవితం సుఖ సంతోషాలతో ఐశ్వర్యాలతో సంతోషంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, పీసీసీ సభ్యులు చల్లూరి మధు,టీఎన్జీవో ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బూరుగు రవి, వర్ధమాన కవి గాయకుడు బహుజన వాది మచ్చ దేవేందర్,ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి జిల్లా ఇన్చార్జ్ అంబాల చంద్రమౌళి,ఐసిడిఎస్ అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

ఫాస్టాగ్‌తో అటవీశాఖకు ఆదాయం

వాహనదారులు సహకరించాలి

ఎఫ్ఆర్ఓ అబ్దుల్ రెహమాన్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



జిల్లాలో నూతనంగా ప్రారంభించబడిన ఫాస్టాగ్ చెక్‌పోస్టులో అటవీశాఖకు ఆదాయం వస్తుందని అటవీశాఖ రేంజ్ అధికారి అబ్దుల్‌రెహమాన్ తెలిపారు. శనివారం ఉదయం నుంచి ఫాస్టాగ్ చెక్‌పోస్టు మీదుగా వాహనలు వెళ్తున్నాయి. అయితే స్థానిక మండలంలోని వాహనాలకు ఫాస్టాగ్ నుంచి మినాయింపు కల్పించారు. ఇందుకోసం స్థానిక వాహనదారులు వారి ఫోర్‌వీల్స్ వాహనాల ఆర్‌సీ పేపర్స్, ఆధార్ కార్డులను అటవీశాఖ కార్యాలయంలో అందజేస్తే వారికి ఫాస్టాగ్ నుంచి మినహాయింపు ఉంటుందన్నారు. వాహనాల నుంచి ఆన్‌లైన్ పేమెంట్ జరగడం వల్ల అన్ని రకాలుగా సౌకర్యంగా ఉంటుందన్నారు. వాహనదారులు విధిగా ఫాస్టాగ్‌ను వినియోగించుకోవాలని కోరారు. అటవీశాఖకు సహకరించి అటవీఅభివద్ధి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎఫ్‌బీటీ, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాశాఖ బలోపేతానికి ప్రధానోపాధ్యాయులే కీలకం

వరంగల్ ఆర్జెడిఎస్ఇ సత్యనారాయణరెడ్డి

నవతెలంగాణ-ములుగు



విద్యాశాఖను బలోపేతం చేయడానికి ప్రధానోపాధ్యాయులు కీలకపాత్ర వహించాలని వరంగల్ ఆర్జెడిఎస్ఇ సత్యనారాయణరెడ్డి అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ములుగు కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని అధ్యక్షతన శనివారం జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులతో విద్యా సంబంధమైన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వరంగల్ ఆర్జెడిఎస్ఇ సత్యనారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యాశాఖను బలోపేతం చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్నకార్యకలాపాలు క్షేత్రస్థాయిలో విద్యార్థులకు చేరడానికి ప్రధానోపాధ్యాయులు కీలకపాత్ర వహించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల స్థాయిని బట్టి ఏ,బి,సి గ్రూపులుగా చేసి సి గ్రూపు విద్యార్థులకు మరింత ఉత్తమ ఫలితాల సాధనకు ప్రోత్సాహాన్ని ప్రత్యేక కార్యాచరణను చేపట్టాలన్నారు. డేటా క్యాప్చర్ అతంటికేషన్ ఫామ్‌లో ప్రధానోపాధ్యాయులు యుడైస్ ప్లేస్‌లో సరైన సమాచారం నింపినట్లైతే కావాల్సిన అవసరాలను ప్రభుత్వం గుర్తించి నిధులు మంజూరు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు అడిగే సమాచారాన్ని ప్రధానోపాధ్యాయులు వెంటనే ఇవ్వడానికి సహకరించాలన్నారు. పాఠశాలలో నిర్వహించాల్సిన అన్ని రికార్డులు విధిగా నిర్వహించాలని అన్నారు. ఎస్ఎల్ఎస్, లిప్ కార్యక్రమంలో 40శాతం బోధన ద్వారా 60శాతం విద్యార్థులకు ప్రాక్టీస్ ద్వారా సాధన చేయించాలని సూచించారు. విద్యార్థులు ప్రతిరోజు ఎంతమంది మధ్యాహ్న భోజనం తీసుకున్నారనేది ఉదయం 11 గంటలలోగా యాప్‌లో అప్డేట్ చేయాలని, ప్రతి పాఠశాలలో ప్రతి విద్యార్థికి అపార్ ఐడి జనరేట్ చేయాలని అన్నారు. పాఠశాలలకు, కాంప్లెక్స్, ఎంఆర్సి లకు విడుదల చేసిన నిధులను నిబంధనల మేరకు ఖర్చు చేసి రికార్డులు నిర్వహించాలని అన్నారు. పాఠశాలల్లోని మౌలిక వసతులను ఇన్ఫ్రా స్ట్రక్చర్ ఫెసిలిటీలను పునః పరిశీలించి సరైన వివరాలను యుడైస్ ప్లేస్‌లో నవీకరించాలని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలని, ప్రీ ఫైనల్ పరీక్షలలో ఈసారి రెండు పరీక్షలకు ఓఎంఆర్ షీట్ కూడా అందజేయబడుతుందని, దీనిపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జిపాణిని, డిసిఇబి కార్యదర్శి ఈ సూర్య నారాయణ, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, కాటం మల్లారెడ్డి, రమాదేవి, గుల్లపల్లి సాంబయ్య, సైకం శ్రీనివాస్ రెడ్డి, ఏసీజీఈ అప్పని జయదేవ్, జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలతోనే లక్ష్యాల సాధన సులభం

డీఎంహెచ్ఓ డాక్టర్ ఎన్ గోపాలరావు

నవతెలంగాణ-ములుగు



మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందించినట్లయితే నిర్దేశించిన లక్ష్యాలను సులభంగా సాధించవచ్చునని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్ గోపాలరావు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో మాతృ మరణాల సమీక్ష, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పనితీరుపై శనివారం ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడారు. పటిష్టమైన కార్యాచరణ కృషి చేసే సేవా తత్వాన్ని పెంపొందించి మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందించినట్లయితే, ప్రభుత్వము నిర్దేశించిన లక్ష్యాలను సులభంగా సాధించవచ్చునని, జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులకు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, సూపర్వైజర్స్ ఆరోగ్య కార్యకర్తలు మరియు ఫార్మసిస్టుకు తెలిపారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లో ప్రతి వారంలో ఒకరోజు గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి ప్రమాద సూచికలను గుర్తించి, చికిత్స అందిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రులలోనే డెలివరీ చేసుకునే అవగాహన కల్పించాలని సూచించారు. జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో పని చేస్తున్న సిబ్బంది, సమగ్రమైన సూక్ష్మ ప్రణాళికలను తయారు చేసుకొని, దాని కనుగుణంగా టీబి నిర్ధారణ కేసులను గుర్తించి, వారికి చికిత్సను అందించి, క్షయ వ్యాధి వ్యాప్తిని అరికట్టాలని, నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై శాఖా పరమైన కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. వేసవికాలంలో వచ్చే వడదెబ్బకు తీసుకోవాల్సిన నివారణ చర్యలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో ఉప కేంద్రాలలోని సిబ్బంది ముందస్తు కార్యాచరణ తయారు చేసుకోవాలన్నారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో బుధ శనివారాల వ్యాక్సిన్ వినియోగం, నిల్వల వివరాలను ఈవిన్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఫార్మసిస్టులకు సూచించారు. వేసవి కాలమని నిర్లక్ష్యం చేయకుండా ,మలేరియా డెంగ్యూ మొదలగు కీటక జనిత వ్యాధులపై ప్రత్యేక శ్రద్ధ వహించి, దోమల నివారణ పట్ల ,ఆరోగ్య కార్యకర్తల, ఆశా కార్యకర్తలతో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్, ఐటీడీఏ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్. క్రాంతి కుమార్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్. శ్రీకాంత్ డాక్టర్. పవన్ కుమార్ డాక్టర్. చంద్రకాంత్ డాక్టర్. రణధీర్ డెమో. సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, దుర్గారావు, డిపి హెచ్ ఎస్ శకుంతల ,డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ సాంబయ్య ,ఎస్ఓ . స్వరూప రాణి , ప్రోగ్రాం మానిటరింగ్ సూపర్వైజర్స్ సురేష్ బాబు, వెంకట్ రెడ్డి, అరుణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ సబ్ యూనిట్ ఆఫీసర్స్, సూపర్వైజర్స్ ,ఫార్మసిస్ట్ ,ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

25 ఏళ్ల తర్వాత వీడిన సంకెళ్లు

మంత్రి సీతక్క ఆదేశంతో తొలగిన గేట్లు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ



ఏటూరునాగారం పోలీస్‌స్టేషన్‌కు భద్రతపరంగా గత 25ఏళ్ల నుండి జాతీయ రహదారిపై వేసిన గేట్లు శనివారం ఎట్టకేలకు తొలగించారు. 2001 సంవత్సరంలో అప్పటి పీపుల్స్ వారు ఏటూరు నాగారం పోలీస్ స్టేషన్‌పై దాడి చేసి మందు గుండ సామాగ్రితో పోలీస్ స్టేషన్ పేలిచి వేసే ప్రయత్నం చేశారు. ఆ ఘటనలో ఐదుగురు పోలీస్ జవాన్లు మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే అలాంటి సంఘటనలు తిరిగి పునరావృతం కాకుండా పోలీసు ఉన్నత శాఖ పోలీస్ స్టేషన్ ముందు ఉన్న జాతీయ రహదారిపై రెండువైపులా గేట్లను గేట్లను వేసి రవాణా నిలిపివేశారు. దాంతో ఐటీడీఏ పీవో గెస్ట్‌హౌస్ మీదగా భారీ వాహనాలు నిత్యం వెళ్తూ ప్రయాణికులకు ప్రాణ సంఘటనగా మారాయి. ప్రయాణికులు చాలా అవస్థలు పడ్డారు. వాహనాలు వెళ్లడానికి మళ్లించిన రహదారి గుంతల మయమై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ సంఘటనపై 'నవతెలంగాణ' పత్రికలో పలుమార్లు ప్రయాణికుల అవస్థలు పడుతున్న తీరును ప్రచురించారు.

మంత్రి సీతక్క ఆదేశంతో తొలగిన గేట్లు

ప్రయాణికులు తిరిగి వెళ్లడానికి పడుతున్న అవస్థలను గమనించిన మంత్రి సీతక్క సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. కాగా ప్రభుత్వం నుండి పోలీసు ఉన్నత శాఖకు ఆదేశాలు రావడంతో ఎట్టకేలకు పోలీస్ శాఖ గేట్లనుతొలగించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇరుస వడ్ల వెంకన్న పార్టీ నాయకులు జాతీయ రహదారిపై నిలబడి వాహనాలను పంపించారు. మంత్రి చొరవతోనే సాధ్యమైందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఏఎన్ఎం సురేఖ మృతి బాధాకరం

మాజీ జెడ్పి చైర్ పర్సన్ బడే నాగజ్యోతి

నవతెలంగాణ-గోవిందరావుపేట



ఏఎన్ఎం సురేఖ మృతి చాలా బాధాకరమని మాజీ జెడ్పి చైర్ పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. శనివారం మండలంలోని పసర గ్రామంలో నాగజ్యోతి బీఆర్ఎస్ నాయకులతో కలిసి సురేఖ ఇంటికి చేరుకొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. సురేఖ మృతి తీరని లోటు అని, సురేఖ కుటుంబానికి ఎప్పుడూ బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. నాగజ్యోతి వెంట మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి, బీఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లాకావత్ నరసింహ, గ్రామ కమిటీ అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాస్, పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రోబోటిక్ ఎగ్జిబిషన్లో మోడల్ స్కూల్ విద్యార్థులు

నవతెలంగాణ-గోవిందరావుపేట



ములుగు విద్యాశాఖ, సోహన్ రోబోటిక్ అకాడమీ వాళ్ళ ములుగు జిల్లాలోని ఎంపిక చేసిన కొన్ని పాఠశాలలో విద్యార్థులకు రోబోటిక్స్‌పై శిక్షణ ఇచ్చారు. ఆన్‌లైన్ ద్వారా శిక్షణ కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో మార్చి ఒకటో తారీకు శిల్పారామంలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఫోర్త్ ఆనువల్ రోబోటిక్ ఎగ్జిబిషన్లో మోడల్ స్కూల్ చల్వాయి నుంచి 9వ తరగతికి చెందిన బి తరుణ్ కుమార్, ఏ భాను ప్రకాష్ అనే విద్యార్థులు పాల్గొని తాము పాఠశాలలో రోబోటిక్స్ కిట్టును ఉపయోగించి సొంత ఆలోచనతో సింగరేణి ఇలాంటి బొగ్గు గనుల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా, ఎక్కువ ఉష్ణోగ్రతలు వచ్చిన వెంటనే అందులో ఫ్యాన్లు ఆన్ అయ్యేలా, ప్రమాదాన్ని గమనించి సింగరేణి కార్మికులు బయటికి వచ్చేందుకు ఒక అలారం సిస్టం కనుక్కొని ఆ ఎగ్జిబిట్‌ను శనివారం శిల్పారామంలో ఏర్పాటు చేసిన నాలుగవ వార్షిక రోబోటిక్ ప్రదర్శనలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ చల్వాయిలోని రోబోటిక్స్ ఇన్చార్జి హారిక, విద్యార్థులతో పాటు పాల్గొన్నారు. విద్యార్థులు రోబోటిక్స్ లో మంచి ప్రతిభ కనబరచడాన్ని ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు అందరూ అభినందనలు వ్యక్తం చేశారు.

ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలి

తెలంగాణ ఉద్యమకారుల మండల మహిళా సంఘం అధ్యక్షురాలు యాస పూలమ్మ

సీఎం రేవంత్ రెడ్డికి పోస్టు కార్డులు పోస్ట్ చేసి నిరసన

నవతెలంగాణ-గోవిందరావుపేట



తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల మహిళా అధ్యక్షురాలు యాస పూలమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పసర గ్రామంలో పూలమ్మ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటులో ఉద్యమకారుల పాత్ర కీలకమైనదని ప్రభుత్వం గతంలో గుర్తించి ఎన్నికలకు ముందు ఉద్యమకారుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఉద్యమకారులకు ఇండ్లు ఇండ్ల స్థలాలు హెల్త్ కార్డులు ఉచిత బస్సు పాసులు పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఉద్యమకారుల డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లేందుకు వీలుగా తాము పోస్టు కార్డుల ద్వారా పోస్ట్ చేసి నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంధ్యారెడ్డి, మల్లమ్మ, సామలక్ష్మీ, సమ్మక్క పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరణ

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్

నవతెలంగాణ- ములుగు



మొక్కజొన్న విత్తన ఉత్పత్తికి సంబంధించి సింజంట హైటెక్, బేయర్ కంపెనీలకు సంబంధించిన విత్తనాలతో వాజేడు కన్నాయిగూడెం, వెంకటాపురం మండలాల్లో నష్టపోయిన రైతుల పంటలను క్షేత్రస్థాయిలో ఏడు టీమ్స్ ఏర్పాటు చేసి పరిశీలించి రైతుల వివరాలు సేకరించినట్టు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ శనివారం తెలిపారు. ప్రస్తుతానికి 414మంది రైతులకు సంబంధించి 838 ఎకరాలు వరకు మొక్కజొన్న విత్తన ఉత్పత్తి సంబంధించి నష్టపోయినట్టుగా గుర్తించడం జరిగిందని, ఇంకా క్షేత్ర పరిశీలన సోమవారం వరకు కూడా కొనసాగుతుందని తెలిపారు. తదుపరి ఎవరైనా మిగిలిపోయినట్టయితే రైతులు సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారికి వారి వివరాలు అందిస్తే వరకు మార్చి 5వరకు పూర్తిస్థాయిలో క్షేత్ర పరిశీలన చేసి జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పిస్తామని తెలిపారు.

నవతెలంగాణ 4
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
ఆదివారం | మార్చి 02, 2025 | www.navatelangana.com

అగ్నిమాపక యంత్రాలపై అవగాహన ఉండాలి

- అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కార్యాలయం సమావేశ మందిరంలో అగ్నిమాపక యంత్రాల వినియోగంపై కలెక్టర్ కార్యాలయం సిబ్బందికి శనివారం శిక్షకులతో శిక్షణ ఇప్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ అగ్నిప్రమాదాలను ఎదుర్కొనేందుకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. అగ్నిమాపక యంత్రాలపై పూర్తిస్థాయిలో అవగాహన పొందాలని, వాటి పనితీరును తెలుసుకోవాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కలెక్టరేట్ పర్యవేక్షకులు ఏ.కె.మన్సూరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేవాదుల నీటితో రైతుల పంటలు కాపాడండి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గంగాపురం మహేందర్
- ఎండిన పంటలను పరిశీలించిన సీపీఐ(ఎం) బృందం



నవతెలంగాణ-జనగామ

దేవాదుల నీటితో చెరువులు కుంటలు నింపి రైతుల పంటలు కాపాడాలని సిపిఎం రఘునాథ్ పల్లి మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లాలోని రఘునాథపల్లి మండలం కురుచపల్లి గ్రామంలో ఎండిన వరి పంట పొలాలను సిపిఎం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ మండలంలో చెరువుల నింపడంలో ఇరిగేషన్ వ్యవసాయ అధికారులు సమన్వయ లోపం వల్ల పొట్ట దసకు వచ్చిన వరి పంట ఎండిపోతుందని పేర్కొన్నారు. మాదారం కుర్చపెల్లి అలాగే మండలంలోని చాలా గ్రామాల్లో వందల ఎకరాల వరి పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంపదిత అధికారులు ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని సాగునీరు విడుదల చేస్తే కొంతమేర నష్టాన్ని నివారించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కాసాని పుల్లయ్య, కాసాని రాములు, గోపగోని వెంకటేశ్వర్లు, కాసాని రవికుమార్, కాసాని సోమల్లు శివ, కాసాని యాక లక్ష్మి, కాసాని వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

విమానాశ్రయం ఏర్పాటు వరంగల్‌కు తలమానికం

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

ఉమ్మడి వరంగల్ జిల్లా మామునూరులో విమానాశ్రయం ఏర్పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాకి తలమానికమని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తో కలిసి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల చిరకాల కోరిక విమానాశ్రయం ఏర్పాటుతో నెరవేరుతుందని తెలిపారు. మామునూరులో విమానాశ్రయం నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టడంతో కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి నిదర్శనం అన్నారు. శంషాబాద్ విమానాశ్రయానికి 150 కిలోమీటర్ల పరిధిలో ఉమ్మడి వరంగల్ జిల్లా మామునూరులో విమానాశ్రయం ఏర్పడడం తెలంగాణ అభివృద్ధికి దోహద పడిందని తెలిపారు. విమానాశ్రయం ఏర్పాటుకు అహర్నిశలు కృషిచేసిన సీఎం రేవంత్ రెడ్డికి మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతీ కాంగ్రెస్ కార్యకర్తకు ఉందని జిల్లా నాయకులు కొలిపాక సతీష్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ ను మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలిపారు. గతంలో 1999 నుండి 2022వరకు ఆమె ఎన్ఎస్ యూఐ జాతీయ అధ్యక్షులుగా ఉన్నపుడు కాంగ్రెస్ అందించిన పలు పదవుల్లో సేవలు అందించినట్లు పేర్కొన్నారు. క్రమశిక్షణ కలిగిన ప్రతీ కార్యకర్తకు పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు. సంస్థాగత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి, సీఎం రేవంత్ రెడ్డికి కానుక ఇద్దామని తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన గుర్రపు లక్ష్మీ ఇటీవల మరణించగా, ఆదివారం మాజీ వైస్ ఎంపీపీ చల్లాసుధీర్‌రెడ్డి బాధిత కుటుం బాన్ని పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమంలో గుర్రపు దశరథం, బుచ్చయ్య, చొక్కయ్య, పెద్దపురం, ఎడమ రమేష్, ఏ. వెంకటయ్య ఎండీ. మోసిన్ అలీ, నాగరాజు, రవి, శ్రీను, అనిల్, తిరుమలేష్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కడియంకు శ్రీపతిపల్లివాసుల కృతజ్ఞతలు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామస్తులకు త్రాగునీటి సమస్య ఏర్పడిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరికి విన్నవించగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే కడియం సంబధిత అధికారులతో మాట్లాడి బోరు వేయించి, గ్రామస్తుల దాహార్తిని తీర్చగానే మహిళలు సంతోషం వ్యక్తం చేస్తూ, కడియం శ్రీహరి చిత్రపటానికి జలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో యువజన విభాగం నాయకులు రంగు రమేష్, మోతే మహేష్, పాలబోయిన నరేష్, తుపాకుల సాంబరాజు, భాషబోయిన బాపురాజు గుర్రపు రాజు , పిట్టల రాజుకుమార్,మోతే ఉపేందర్, మోతే చంద్రయ్య, రొడ్డ సిద్దయ్య, ముక్క వెంకటయ్య, మహిళలు పాల్గొన్నారు.

వరంగల్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-పాలకుర్తి

వరంగల్ ను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు మామునూరులో విమానాశ్రయం ఏర్పాటుకు నిధులు విడుదల చేయడం వరంగల్ అభివృద్ధికి నిదర్శనమని, కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్, బిజెపి మండల అధ్యక్షుడు మారం రవికుమార్ అన్నారు. విమానాశ్రయ ఏర్పాటుకు నిధులు కేటాయించడం పట్ల శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ మంచినీళ్ల ఉపేందర్ రెడ్డి, జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, దుంపల సంపత్, మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్ వేల్పుల దేవరాజు, మండల నాయకులు కాసోజు సమ్మయ్య చారి, మామిండ్ల వెంకన్న, నాయకులు రానప్రతాప్ చారీ, తండ వినయ్, కర్ణాకర్, బెల్లి సతీష్, కుమార్, శ్రీనివాస్, చారీ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయించాలి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహాల నిర్మాణాలను వేగవంతం చేయించాలని తెలంగాణ గృహనిర్మాణ కార్పొరేషన్ మేనేజింగ్‌డైరెక్టర్ విపి.గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై అదనపు కలెక్టర్ లతో సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం గా చేపట్టేందుకు లబ్ధిదారులను ప్రోత్సహించాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి ఇండ్ల నిర్మాణాల లబ్ధిదారులతో మాట్లాడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ వివరిస్తూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు జిల్లాలో మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. మోడల్ హౌస్ ల నిర్మాణం చేపడతామన్నారు. ఇంటి నిర్మాణం పనులను వేగవంతం చేసేందుకు లబ్ధిదారులతో మాట్లాడుతున్నామని, గ్రౌండింగ్ చేపట్టామన్నారు. క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తూ లబ్ధిదారులను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హౌసింగ్ పిడి మాత నాయక్, డిఈలు భజరంగ్ లాల్, సాయిరాం రెడ్డి, ఎంపీడీఓ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఐఎఫ్ నిధుల పంపిణీపై నిర్లక్ష్యం ఎందుకు ?

- మహిళల ఆర్థిక బలోపేతంలో అధికారుల అలసత్వం
- నిధుల వినియోగంపై అటకెక్కిన పర్యవేక్షణ
- మార్కెటింగ్ కమిషన్ కోసం నిర్వాహకుల ఎదురుచూపు
- ఆరోపణలకు అవకాశం లేదంటున్న అధికారులు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని అనే చందంగా ఉంది జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారుల పనితీరు. పర్యవేక్షణలో నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా మారింది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రత్యక్షంగా మహిళా సంఘాల ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అందజేస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవడంలో వారి అలసత్వం కొట్టొచ్చినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. జిల్లాలోని 12మండల సమాఖ్యల్లో దాదాపు రూ.15 కోట్లతో పాటు స్వయం సహాయక సంఘాలు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ ద్వారా వచ్చే కమిషన్ మరో 6 కోట్ల నిధులు మురిగిపోతున్నా ! సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుండడం విశేషం. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహించినందుకుగాను జిల్లాలోని గ్రామైక్య సంఘాలకు ఇప్పటివరకు 4 సీజన్లకు గాను రావలసిన కమిషన్ గురించి ప్రభుత్వాన్ని అడిగే వారే లేరు...? ఈ నాలుగు సీజన్లలో మహిళా సంఘాలకు రావలసిన కమిషన్ డబ్బులు అక్షరాల రూ.6కోట్లు అంటే అతిశయోక్తి కాదు. స్వయం సహాయక సంఘాలకు రుణాల రూపంలో చెల్లించేందుకు 12 మండల మహిళా సమాఖ్యల వద్ద మరో 15 కోట్లు మూలుగుతున్నాయి. వీటిని మహిళా సంఘాలకు ఇచ్చే రుణాల ద్వారా వచ్చే వడ్డీలతో మండల సమాఖ్యల నిర్వహణ కొనసాగించాలనేది ప్రభుత్వ ఉద్దేశం. జనగామ జిల్లాలో 12 మండల సమాఖ్యల ఆధ్వర్యంలో ప్రస్తుతం11,240 స్వయం సహాయక సంఘాలలో 1,28,115 మంది డ్వాక్రా (స్వయం సహాయక సంఘాల) మహిళలు ఉన్నారు. ఒక్కో గ్రామంలో గ్రామైక్య సంఘంలో 20 నుండి 25 వరకు స్వయం సహాయక సంఘాలు ఉంటాయి. ఒక్కో గ్రామ ఐక్య సంఘానికి ఐదుగురు వివో ప్రతినిధులతో పాటు వివో ఏ (విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్) సహాయకులుగా పనిచేస్తుంటారు. వీరికి తగిన సలహాలు సూచనలు చేయుటకు కమ్యూనిటీ కోఆర్డినేటర్ (సిసి) పనిచేస్తుంటారు. వీరు మండలానికి నలుగురు లేదా ఐదుగురు సెర్ప్ ఉద్యోగులు విధులను నిర్వహిస్తుంటారు. అలాగే, మండల సమాఖ్యకు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ (ఏపీఎం) పేరుతో మండల స్థాయి అధికారి ఒకరు పర్యవేక్షణ చేస్తూ ఉంటారు. వీరందరిపై జిల్లా గ్రామీణ అభిద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా సమాఖ్య ఉంటుంది. ఆ సమాఖ్యకు అదనపు గ్రామీణ అభివద్ధి అధికారి జిల్లా మహిళా సంఘాల నిర్వహణకు పర్యవేక్షకులుగా వ్యవహరిస్తారు. అదనపు డిఆర్డిఓ విధుల నిర్వహణకు మరో 5గురు డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు మేనేజర్ (డిపిఎం) పేరుతో విధులను నిర్వర్తిస్తుంటారు.

బ్యాంకు లింకేజీ, జిల్లా సమాఖ్య పర్యవేక్షణ, ఐబి, ఆర్థిక నిర్వహణ, ఆడిటింగ్ ఫామ్ (వ్యవసాయ ఉత్పత్తులకు), నాన్ ఫామ్ (వ్యవసాయేతర ఉత్పత్తులు) మార్కెటింగ్, పింఛన్లు, సదరం ధ్రువీకరణ పత్రాల నిర్వహణ తదితర పనుల కోసం ఇంకో డిపిఎం లుగా విధుల నిర్వహణలో ఉంటారు. వీరందరికీ జిల్లా కార్యనిర్వహణ అధికారిగా గ్రామీణాభివృద్ధి అధికారి ఉంటారు. కమ్యూనికేషన్ లింకు ఉన్న ఈ వ్యవస్థీకత పాలనలో నిధుల సద్వినియోగం అటకెక్కిందని చెబుతున్నారు.

సీఐఎఫ్ నిధులు రూ.15 కోట్లు...

ఒక్కో మండల సమాఖ్యకు కమ్యూనిటీ ఇన్వెస్ట్మెంట్ ఫండ్ (సిఐఎఫ్) పేరుతో ప్రభుత్వం నిధులను మంజూరీ చేస్తుంది. ఈ నిధులను గ్రామాల్లోని మహిళా గ్రూపులకు రుణాలను ఇచ్చి వచ్చిన వడ్డీ తో మండల సమాఖ్య నిర్వహణ కొనసాగించాలన్నదే ప్రభుత్వ సదుద్దేశం. 2025 జనవరిలో సెర్ప్, ఎస్ ఆర్ ఎల్ ఎం (జాతీయ గ్రామీణ జీవనోపాదుల మెషిన్) నుండి జిల్లాలోని 12 మండల సమాఖ్యలకు వచ్చిన గ్రాంట్ వివరాలు మండలాల వారీగా ఇలా ఉన్నాయి.

బచ్చన్నపేట రచన మండల సమాఖ్య కు రూ 1,09,05,603, చిల్పూర్ భారతి సమాఖ్యకు రూ.97,17,005, దేవరుప్పుల చందనకు రూ 1,07,16,675, స్టేషన్ ఘనపూర్ స్వర్ణవిజయం మండల సమాఖ్యకు రూ 2,59,87,957 నిధులు, జనగామ దివ్యజ్యోతికి రూ 1,00,40,482, కొడకండ్ల శ్రీ వెంకటేశ్వర రూ 1,02,73,591, లింఘాలఘణపురం సుభాంజలికి రూ 1,15,00,605 నిధులు, నర్మెట్ట ఉషశ్రీ మండల సమాఖ్యకు రూ 98,98,185, పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ సంఘానికి రూ 1,33,79,500, రఘునాథపల్లి నవభారతి మండల సమాఖ్యకు రూ.1,46,87,499 నిధులు, తరిగొప్పుల జీవనజ్యోతికి రూ 85,40,000/-, జఫర్గడ్ స్వర్ణభారతి మండల సమాఖ్యకు సి ఐ ఎఫ్ నిధులు రూ 1,12,52,984 మొత్తం 14,68,99,886 నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. వీటికి తోడు జిల్లా వ్యాప్తంగా నాలుగు సీజన్లుగా ఐకెపి ఆధ్వర్యంలో మహిళా సంఘాల ప్రతినిధులు చేసిన ధాన్యం వ్యాపారానికి గాను కమిషన్ రూపంలో వచ్చే దాదాపు రూ.6 కోట్లు అదనం ఈ నిధులు అన్నింటిని మహిళా సంఘాలలో ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఉద్దేశించారు. నిధులను సభ్యులను సద్వినియోగం చేసుకునేలా అధికారాలు ఆశించిన మీద చొరవ చూపడం లేదు.

కమిషన్ అడుగుతున్నాం : జ్యోతి, ఏపీఎం

మహిళా సంఘాలు ధాన్యం వ్యాపారం చేసినందుకు నాలుగు సీజన్లుగా కమిషన్ రావాల్సి ఉంది. పౌరసరఫరాల సంస్థ అధికారులను అడుగుతూనే ఉన్నాం. త్వరలోనే చెల్లిస్తామని సంబంధిత అధికారులు చెబుతున్నారు. నిధులు రాగానే నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటాం.

నిబంధనల ప్రకారమే అన్నీ జరుగుతున్నాయి : వరలక్ష్మి, డీపీఎం

మహిళా సమాఖ్యల నిర్వహణ మొత్తం నిబంధనల ప్రకారమే జరుగుతుంది. ఎక్కడ కూడా ఆరోపణలకు తావు లేకుండా అధికారుల సూచనల, ఆదేశాల మేరకు మేము విధులు నిర్వహిస్తున్నాం. మహిళలను, మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తూనే ఉన్నాం.

ఇంటర్ పరీక్షలను సజావుగా నిర్వహించాలి : కలెక్టర్

- ఈనెల 5 నుంచి 25 వరకు పరీక్షలు



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలో ఇంటర్ పరీక్షలను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఇంటర్ పరీక్షల నిర్వహణపై అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజమహేంద్రనాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్మెంట్ అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 5 నుంచి 25 వరకు ఉదయం 9 గంటల నుంచి 12గంటల వరకు జరగనున్న ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం 17 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 4251మంది, రెండవసంవత్సరంలో 4694 మందితో మొత్తం 8945 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్నట్లు వివరించారు. పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో అంతరాయం కలగకుండా జాగ్రత్త వహించాలన్నారు.

ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించాలని, పరీక్షా కేంద్రం వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్ష కేంద్రాలకు సమీపంలో గల జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని, సీసీ కెమెరాల పనితీరును సరిచూసుకోవాలన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులను పూర్తిగా తనిఖీచేసిన తర్వాతే కేంద్రంలోకి అనుమతించాలని సూచించారు. మాల్‌ప్రాక్టీస్‌కు ఎక్కడా కూడా అవకాశం లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, మూత్రశాలలు, ఫర్నిచర్, బెంచీలు, ఫ్యాన్ లు, తదితర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రశ్న పత్రాలు, జవాబు పత్రాలను ఎంతో జాగ్రత్తగా భద్రపరుచుకొని తరలించాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి ఎవరికీ కూడా ఎట్టి పరిస్థితుల్లోనూ మొబైల్ ఫోన్ ల అనుమతి లేదని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఔషధాలు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణను సరైన విధంగా నిర్వహించాలని, ఫాగింగ్ చేయించాలన్నారు. తహసీల్దార్లు పరీక్ష కేంద్రాలను సందర్శించి, పర్యవేక్షించాలని సూచించారు. ఈ గూగుల్ మీట్ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జితేందర్‌రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అండర్ పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలి

- అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించాలి
- కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి బాల్న వెంకట మల్లయ్య



నవతెలంగాణ-జనగామ

బాణాపురం బైపాస్ రోడ్డు పై అండర్ పాస్ బ్రిడ్జిని ఏర్పాటు విషయంలో అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్న వెంకట మల్లయ్య అన్నారు. జనగామ పట్టణంలోని హైదరాబాద్ ఎన్‌హెచ్ బైపాస్ రోడ్డు మీద అండర్పాస్ బ్రిడ్జిని తప్పనిసరి వెంటనే నిర్మించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహ దీక్షలు శనివారం 37వ రోజు జనగాం జిల్లా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్న వెంకటమల్లయ్య దండవేసి నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ దీక్షలో శాఖ కార్యదర్శిలు బూడిది అంజమ్మ, కుంటి మురళి, శిరీష, సాయి కీర్తి, అండాలు, జాషువా, విజయ, యాదమ్మ లక్ష్మి, పద్మనరసమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటమల్లయ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ స్పందించి అండర్‌పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేసి ప్రజల కష్టాలను తీర్చాలని అన్నారు.ప్రభుత్వం, అధికారులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ఎంపీ, ఎమ్మెల్యే, అధికారులు స్పందించి అండర్ పాస్ బ్రిడ్జినిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ న్యాయమైన దీక్షలకు జనగామ జిల్లా కల్లుగీత కార్మిక సంఘం అండగా ఉంటుందని అన్నారు. ఇక్కడున్న మహిళలందరినీ, ప్రజలను చైతన్యం చేసి జిల్లా వ్యాప్తంగా పూర్తి మద్దతు కూడగడతామన్నారు.

ఇక్కడ మొత్తం మహిళలు ఉదయం లేచి మున్సిపల్ లో, హోటల్లో పని చేసుకుని రాత్రి పూట ఇంటికి కాలునడకన వస్తుంటారు అన్నారు. వారి న్యాయమైన కోరికను అండర్పాస్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇక్కడ ఉండే ప్రజలు దళితులు మైనార్టీలు మహిళలు రోజు వారిగా పని చేసుకుంటూ జీవనం కొనసాగే వారు కాబట్టి వారు పనికి వెళ్తూ వస్తూ ఉన్న సమయంలో అనేకమైన ప్రమాదాలకు గురికాకుండా ఉండడం కోసం అండర్పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని వారు అన్నారు. లేకుంటే ఆయా గ్రామాల ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ఆసర్ ఖానా నిర్మాణంకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో ముస్లీం పీరీల పండగ కోసం నిర్మించే ఆసర్ ఖానా భవన నిర్మాణంకై నియోజక వర్గ బీఆర్ఎస్ యూత్ నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రంగు హరీష్ ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమంలో ఎండీ. హిమామ్, దిండిగల రాజయ్య, రాజు, కిషన్, చంద్రలింగం, , తదితరులు పాల్గొన్నారు.

అగ్నిగుండాలతో ముగిసిన బ్రహ్మోత్సవాలు



అగ్నిగుండాల్లో అపశృతి - ఇద్దరు మహిళలకు గాయాలు

నవతెలంగాణ-పాలకుర్తి

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి 25 నుండి మార్చి 1 వరకు జరిగిన హరిహరుల శైవ క్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు శనివారం ఉదయం ఐదు గంటలకు బ్రహ్మోత్సవాలతో అంగరంగ వైభవంగా ముగిశాయి. అగ్నిగుండాలను ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు ప్రారంభించారు. స్వామివారి శావను వాహన కారులు మోసుకొని అగ్నిగుండాల్లో పాల్గొన్నారు. పాలకుర్తి గ్రామానికి చెందిన పర్వతప్ప అగ్నిగుండాల్లో పాల్గొనగా వాహనకారులు గోవిందాగోవిందా అంటూ శివనామ స్మరణంతో పాల్గొన్నారు. అనంతరం సన్నాయిలతో ఓంకారేశ్వర ఆలయం చుట్టూ తిరిగి స్వామివారి సన్నిధికి చేరుకున్నారు. అగ్నిగుండాల్లో భక్తులు తండలుగా భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.

అగ్నిగుండాల్లో అపశృతి



శ్రీ సోమేశ్వర లక్ష్మీనర సింహస్వామి బ్రహ్మోత్స వాల ముగింపు సందర్భంగా శనివారం నిర్వహించిన అగ్నిగుండాల సందర్భంగా అపశృతి నెల కొంది. అగ్నిగుండాల్లో పాల్గొన్న పాలకుర్తి గ్రామానికి చెందిన చి లుకమారి స్వరూప అగ్నిగుండాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు అగ్నిగుండాల్లో పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. గుగ్గిళ్ళ మంజుల అగ్నిగుండాలు దాటిన అనంతరం సిసి రోడ్డుపై పడడంతో స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే పోలీసులు ఇద్దరికీ సహాయక చర్యలు చేపట్టి వైద్య శిబిరంలో ప్రాథమిక చికిత్స నిర్వహించారు. స్వరూప కు ముందు భాగంతో పాటు చేతులు కాలయాయని తెలిపారు.

పోలీస్ బందోబస్తు మధ్య అగ్నిగుండాలు

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నిర్వహించిన అగ్ని గుండాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐలు దూలం పవన్ కుమార్, లింగారెడ్డిలు పోలీస్ బందోబస్తు నిర్వహించారు. అగ్నిగుండాల్లో పాల్గొనేందుకు భక్తులు ఒక్కసారిగా తండోపతండాలుగా రావడంతో పోలీసులు కట్టడి చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సోమిరెడ్డి, కానిస్టేబుళ్ల నాగరాజు, ప్రశాంతి, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

69 ఏళ్లుగా అగ్నిగుండాల్లో పాల్గొంటున్న : పర్వతప్ప



1956 నుండి నేటి వరకు ఆలయ బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహిస్తున్న అగ్నిగుండాల్లో పాల్గొంటున్నానని పాలకుర్తి గ్రామానికి చెందిన పర్వతప్ప తెలిపారు. కర్ణాటక నుండి పాలకుర్తికి వచ్చిన అనంతరం 1956 కు ముందు 50 ఏళ్ల మా మామయ్య అగ్నిగుండాల్లో పాల్గొనేవాడని, అదే స్ఫూర్తితో వారసత్వంగా పాల్గొంటున్నామని తెలిపారు. నా తదనంతరం మా కుమారుడు అగ్నిగుండాల్లో పాల్గొంటారని తెలిపారు. అగ్ని గుండాల సందర్భంగా ముందుగా నడిచేది తానేనని, ఆ తరువాత స్వామివారి శావతో వాహన కారులు పాల్గొంటారని తెలిపారు.

ప్రజలకు కృతజ్ఞతలు : మోహన్ బాబు, ఈవో

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని హరిహరుల శైవ క్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసిన అధికారులకు, ప్రజలకు ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు కతజ్ఞతలు తెలిపారు. శనివారం మోహన్ బాబు మాట్లాడుతూ జాతర బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవోపేతంగా, కనుల పండుగగా, వేద పండితుల మంత్రోచ్చారణాల మధ్య నిర్వహించడం జరిగిందని అన్నారు. బ్రహ్మోత్సవాల విజయవంతానికి సహకరించిన వివిధ శాఖల అధికారులు, దేవాదాయ ధర్మదాయ శాఖ, పోలీస్, విద్యుత్, ఫైర్, ఆర్ అండ్ బి, పంచాయితీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, రవాణా శాఖ, వైద్య ఆరోగ్య, వెటర్నరీ, ఎక్సైజ్, సానిటేషన్, ఆలయ అర్చకులు, అలయ సిబ్బంది, ఎన్ఎస్ ఎస్, ఎన్సిసి, భక్తులకు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ధన్యవాదాలు, కతజ్ఞతలు తెలిపారు. బ్రహ్మోత్సవాలలో కళ్యాణం అలంకరణకు ఆరుద్రోత్సవ దాతలు 40,000, పూజ సామగ్రి కొరకు గుజ్జ సుమన్ రావు 50000, పండ్లు అందించిన కోడూరు.సోమ నర్సింహా రెడ్డి, యాతవాకిల్ల.శిరీష్ కుమార్, నాగమల్ల.సతీష్ కుమార్ 96000 అందజేశారని తెలిపారు. దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలని అన్నారు..

విద్యార్థినీలు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

నవతెలంగాణ-పాలకుర్తి

లక్ష్యసాధన కోసం విద్యార్థినిలు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో గల కేజీబీవీలో ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యార్థినీలకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను ఎస్ఐ లింగారెడ్డి, ఎంఈవో పోతుగంటి నర్సయ్యలతో కలిసి గంటా రవీందర్ బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినప్పుడే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని తెలిపారు. పరీక్ష ఫలితాల్లో వంది శాతం ఫలితాలను సాధించి గురుకుల పాఠశాలకు ప్రత్యేక గుర్తింపును తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లోని విద్యార్థినిలకు నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రత్యేక అధికారి బైరపాక నవీన, వీరమల్ల బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

5

మహబూబాబాద్

ఆదివారం | మార్చి 02, 2025 | www.navatelangana.com



హైర్ బస్సు డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి..

● హైర్ బస్సు యూనియన్ గౌరవ అధ్యక్షులు కుమ్మరికుంట్ల నాగన్న

నవతెలంగాణ-మహబూబాబాద్

హైర్ బస్ డ్రైవర్లు తమ సమస్యలు పరిష్కరించాలని శనివారం మహబూబాబాద్ ఆర్టీసీ డిపో ముందు ధర్నా నిర్వహించారు ఈ ధర్నా కార్యక్రమంలో హైర్ బస్సు యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కుమ్మరికుంట్ల నాగన్న మాట్లాడుతూ హైర్ డ్రైవర్లకు అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనమిచ్చి వెట్టి చాకిరి చేయించుకొని పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్య వ్యక్తిగత ఇన్సూరెన్స్ లేకుండా పని చేయిస్తున్నారన్నారు. పని భద్రత లేకున్నా పది పదిహేను సంవత్సరాల నుండి రేపటికైనా బ్రతుకులు మారుతాయేమోనని ప్రభుత్వం మీద నమ్మకంతో పనిచేస్తున్నారన్నారు. ఎంప్లాయిమెంట్ ద్వారా డ్రైవర్లను తీసుకుంటామన్న పద్ధతిని రద్దు చేయాలని దీనిని నమ్ముకొని ఉన్న వారి సీనియార్టీ ప్రకారం వీరినే విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిఎడల రాబోయే కాలంలో రాష్ట్రంలో ఉన్నటువంటి హైర్ బస్ డ్రైవర్లను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం డిపో మేనేజర్‌కు మెమోరండం అందజేశారు. ఈకార్యక్రమంలో శ్రావణ్, రవీందం, మహేందర్, వెంకటేష్, కొమురవెల్లి సతీష్, రాజు, రాకేష్, ఎలేందర్, సాగర్, ఎల్లయ్య లింగన్న ప్రభాకర్, రమేష్ కిషన్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

నీరాకేఫ్ మాకు అప్పగించాల్సిందే

● కేజీకేఎస్ రాష్ట్ర ముఖ్య సలహాదారుడు గుడిగంటి మోహన్

నవతెలంగాణ-చిన్నగూడూరు

మా సొంత డబ్బులతో నిర్మాణం చేసిన నీరాకేఫ్ మాకు అప్పగించాల్సిందే అని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ముఖ్య సలహాదారుడు గునిగంటి మోహన్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చొరవతో నీరాకేఫ్‌ను ఆధునిక హంగులతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నీరాకేఫ్‌ను తొలగించి హోటల్ ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. నీరాకేఫ్ పేరుతో ఉన్న బోర్డులన్ని నిర్వాహకులు ఇప్పటికే తొలగించారని వారు అసహనం వ్యక్తం చేశారు. నగరం నడి గడ్డపై గౌడన్నల ఆనవాళ్లు లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. కేఫ్‌ను పూర్తిగా అన్యాక్రాంతం చేసేందుకు ఆదేశాలను సైతం టూరిజం శాఖ సిద్ధం చేసినట్టుగా ఆరోపించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు కొనిగంటి రాజు, గంధసిరి వెంకన్న, గడిపెల్లి నర్సయ్య, గునిగంటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలు ఉధృతం చేయాలి

● సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ సారధి

నవతెలంగాణ-మహబూబాబాద్



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు ఎలక్షన్‌గా పోరాటాలు ఉధృతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి పిలుపునిచ్చారు. శనివారం మహబూబాబాద్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ మహబూబాబాద్ నియోజకవర్గ విస్తృత స్థాయి కౌన్సిల్ సమావేశం సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి డి.అజయ్‌సారథిరెడ్డి అధ్యక్షతన స్థానిక వీరభవన్‌లో జరిగింది. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి మాట్లాడుతూ రానున్న మున్సిపాలిటీ గ్రామపంచాయతీ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో సీపీఐ పార్టీకి స్థానం ఇవ్వాలని, ప్రజా సమస్యల కోసం అభివృద్ధి కోసం సమరం చేస్తామన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ నియోజకవర్గంలోని సీపీఐ శ్రేణులకు బి.విజయసారథి దిశా నిర్దేశం చేశారు. రానున్న ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లాగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈసమావేశంలో సీపీఐ నాయకులు, పెరుగు కుమార్ రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, వరిపల్లి వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, తండ సందీప్, చొప్పరి శేఖర్, బైసా స్వామి, మాలోతు రవీందర్, వెలుగు శ్రావణ్ నర్రా శ్రావణ్‌లు పాల్గొన్నారు.

దత్తత పేరుతో పిల్లలను అమ్ముకోవడం చట్టరీత్యా నేరం

● చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్

నవతెలంగాణ-తొర్రూర్



మాతృత్వం ఒక వరం, దత్తత మరో మార్గమని దత్తత పేరుతో పిల్లలను అమ్మడం చట్టరీత్యా నేరమని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. శనివారం స్థానిక అడ్వకేట్ ప్రవీణ్ రాజ్ ఆధ్వర్యంలో అక్రమ దత్తతపై కరపత్రాలతో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టవిరుద్ధంగా పిల్లలను పెంచుకోవడం నేరమని, చట్ట విరుద్ధంగా పిల్లలను దత్తత ఇచ్చినా, తీసుకున్న వారికి మూడు సంవత్సరాల కారాగార శిక్షతో పాటు, రూ.లక్ష జరిమానా పడుతుందని, ఏప్రయోజనం కోసమైనా ఒక బాలుడు కాని బాలికను. కాని అమ్మటం లేదా కొనడం కాని జరిగితే వారికి ఐదేళ్ల వరకు కఠిన కారాగార శిక్ష విధించబడుతుందని ఆయన హెచ్చరించారు. ప్రస్తుతం చట్టాలు సులభతరంగా మారాయని, క్రమ పద్ధతిలో దత్తత మార్గాన్ని సులభతరం చేసుకోవచ్చని, సంబంధిత అధికారులను సంప్రదించి ప్రజలు సురక్షితంగా స్వేచ్ఛగా జీవించాలని కోరారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూర్ ప్రాంత అడ్వకేట్స్ వెంకటేశ్వర స్వామి, ఆరెల్లి శ్రీనివాస్, అనుమాల్ల ప్రేమ్‌చందర్, ఏకాంతం, రహీంపటేల్, వెంకటరత్నం, ప్రభాకర్‌రెడ్డి, బండపల్లి వెంకట్, గంధసిరి ఉప్పలయ్య, వల్లభ్ ఐలోని, గౌస్, ముకుందరావు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు యూడీఐడీ నెంబర్ జనరేట్ చేయాలి

● వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పీఆర్ శాఖ కార్యదర్శి

నవతెలంగాణ-మహబూబాబాద్

దివ్యాంగులకు యూడీఐడీ నెంబర్ జనరేట్ చేయాలని పంచాయతీరాజ్ కార్యదర్శి దివ్య అన్నారు. శనివారం పంచాయతీరాజ్ కార్యదర్శి దివ్య సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, సోలార్ పవర్ ప్లాంట్‌లపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈవీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో తో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు. పంచాయతీ రాజ్ కార్యదర్శి దివ్య మాట్లాడుతూ దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ బదులు యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ చేయాల్సి ఉంటుందని, సదరన్ సర్టిఫికెట్ నుంచి ఈ కార్డు జారీ కు బదిలీ చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలన్నారు. జిల్లాలో ఉన్న మీ-సేవా కేంద్రాల నిర్వాహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, వీవోఏలకు, సీసీలకు ఎంపీడీవోలకు, ఏడీఎంలకు యూడీఐడీ దరఖాస్తుల నమోదుపై అవగాహన శిక్షణ అందించాలన్నారు. ఈసమావేశంలో డీఆర్‌డీవో మధుసూదన రాజు, డీడబ్ల్యూవో ధనమ్మ, మెడికల్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రావు, ఆర్‌ఎంఓ డాక్టర్ జగదీశ్వర్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ డీలర్లకు యూరియా కేటాయించాలి

● యూరియా కొరతతో రైతాంగం ఇక్కట్లు

● ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కాలం శ్రీనివాసరెడ్డి


నవతెలంగాణ-మరిపెడ



మార్కెట్‌లో యూరియా కొరత వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, గతంలో మాదిరి యూరియాలు ప్రైవేట్ డీలర్లకు కేటాయించాలని ఫెర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ మరిపెడ మండల అధ్యక్షుడు కాలం శ్రీనివాసరెడ్డి శనివారం ఒక ప్రకటనలో కోరారు. యాసంగి సమయంలో రైతులకు అవసరమయ్యే మేరకు యూరియాను ప్రభుత్వ అందుబాటులో ఉంచిందని అయితే సొసైటీల ద్వారానే యూరియా సరఫరా జరుగుతూ ఉండడంతో సమయానికి రైతులకు యూరియా అందడం లేదన్నారు. దీనివల్ల రైతులు పంట నష్టపోయే ప్రమాదం వస్తుందని, మరో 15 రోజులపాటు యూరియాకు డిమాండ్ ఉండాలన్న సమయంలో సబ్ డీలర్లకు యూరియా సరఫరా చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్‌తో పాటుగా జిల్లా వ్యవసాయ శాఖాధికారులు స్పందించి రైతులకు మేలు జరిగేలా చూడాలన్నారు.

బయ్యారంలో ఉక్కు పరిశ్రమ నిర్మాణం జరిగేనా ..?

● అధికారంలోకి వచ్చాక మాటమారుస్తున్న బీజేపి ప్రభుత్వం .. !
● ఉక్కు పరిశ్రమ హామీలు నీటి మీది రాతలు
● స్టీల్ పరిశ్రమ ప్రారంభానికి నోచుకోని బయ్యారం
● నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బీజేపి ప్రభుత్వం
● గతంలో 5 సంవత్సరాల సర్వే జీవోతో కాలయాపన
● ఉక్కు కర్మాగారంపై అధికారంలోకి వచ్చాక పట్టింపేది





నవతెలంగాణ-బయ్యారం:

బయ్యారం గునుల గుట్టను అధికారంలోకి రాకముందు 2013 సం॥లో బయ్యారం గనుల గుట్టను బీఆర్ఎస్ రాష్ట్ర బృందం సందర్శించడం జరిగింది. అప్పటి బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు, జిల్లా నాయకులు ప్రభుత్వ రంగ స్టీల్ పరిశ్రమ నిర్మాణం బయ్యారంలో చేపట్టాలని తీవ్ర ఆందోళన చేపట్టారు. అప్పటి బీఆర్ఎస్ నాయకులు ఈటల రాజేందర్, దిండిగల రాజేందర్, స్వామి గౌడ్ తదితర బీఆర్ఎస్ నాయకులు, అదే విధంగా బీజేపి రాష్ట్ర, జిల్లా నాయకుల బృందం గనుల గుట్టను సందర్శించి ప్రభుత్వం మనదైతే పరిశ్రమ తథ్యమని హామీలు వెల్లబుచ్చారు. కానీ కేంద్రంలో బీజేపి, గతంలో రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలోకి వచ్చినా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ అనంతరం బీజేపి, బీఆర్ఎస్ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చాక మాటమార్చాయి. స్టీల్ ప్లాంట్ నిర్మాణంపై కాలయాపన చేసుకుంటూ కాలం వెల్లబుచ్చాయి. అధికారంలోకి వస్తే బయ్యారంను బంగారు బయ్యారంగా మార్చి ఇక్కడి నిరుద్యోగులకు ఉద్యోగాలు, కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ప్రగల్భాలు పలికిన బీజేపి, బీఆర్ఎస్ నాయకులు వారు ఇచ్చిన హామీలు నీటి మీది రాతలుగానే మారాయి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాతైనా తమ బతుకులు బాగుపడతాయని ఆశగా ఉన్న బయ్యారం గిరిజన ప్రజలకు, నిరుద్యోగులకు, కార్మికులకు నిరాశే ఎదురైంది. ఇదిలా ఉండగా గతంలో కేంద్ర ప్రభుత్వంపై సాకు చూపుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం జిందాల్ లాంటి కార్పోరేట్ సంస్థలకు బయ్యారం గనులను కట్టబెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శలు వెల్లువెత్తాయి.

● **గనుల గుట్టను పలు రాజకీయ నాయకుల సందర్శన**

బయ్యారంలో ప్రభుత్వ రంగ స్టీల్ పరిశ్రమను ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో 2013 సంవత్సరంలో టీడీపీ, కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బయ్యారం గనుల గుట్టలో ఉన్న ఇనుప రాయిని సందర్శించి, గనులను పరిశీలించి స్థానికంగా స్టీల్ పరిశ్రమ ఏర్పాటు చేసే వరకు ఉద్యమిస్తామని సభలు ఏర్పాటు చేసి, హామీలు ఇవ్వడం జరిగింది.

● **ప్రారంభానికి నోచుకోని ప్రభుత్వ రంగ ఉక్కు పరిశ్రమ**

సుదీర్ఘ పోరాటాల ఫలితంగా 2014 సం॥ ఫిబ్రవరి 18న పార్లమెంట్ ఆమోదించిన పునర్విభజన బిల్లులో 6 నెలల్లో ప్రభుత్వరంగ ఉక్కు సంస్థ అయిన సెయిల్ ఆధ్వర్యంలో రూ.30 వేల కోట్ల వ్యయంతో బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ప్రక్రియ ప్రారంభిస్తామని పేర్కొన్నారు. పది సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు బయ్యారంలో స్టీల్ పరిశ్రమ ప్రక్రియ ప్రారంభం కాలేదు. పార్లమెంట్ ఆమోదం పొందింది. రాష్ట్రపతి సంతకం కూడా అయి చట్టంలో పొందుపరచబడిన స్టీల్ ప్లాంట్ విషయంలో తెలంగాణ, బీజేపీ ప్రభుత్వాలు ఇంతటి కాలయాపన చేస్తున్నాయి.

● **స్టీల్ ప్లాంట్ నిర్మాణంపై తెలంగాణ రాష్ట్రం చిన్నచూపు**

గత రాష్ట్ర ముఖ్యమంత్రి బయ్యారంలో సెయిల్ ఆధ్వర్యంలో స్టీల్ పరిశ్రమ పెట్టాలని ప్రధానికి లేఖ రాయటం, అసెంబ్లీలో తీర్మాణం చేయడం చేశారు. కేంద్ర ఉక్కు శాఖామంత్రిని కలిసినప్పుడు లాభనష్టాలతో సంబంధం లేకుండా స్టీల్ పరిశ్రమను పెట్టాలని కోరారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తి మేరకు జియాలజికల్ సర్వే ఇండియా మైనింగ్ శాఖ వారు సంయుక్త సర్వేకు ఆదేశించారు. ఈజాయింట్ సర్వేను 5 సం॥లలోపు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడం జరిగింది. అదే సందర్భంలో బయ్యారం స్టీల్ పరిశ్రమ నిర్మాణానికి సెయిల్ ముందుకు రాకపోతే జిందాల్ కంపెనీకి అవకాశం ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం పలు అనుమానాలకు దారి తీసింది. అదే విధంగా కేంద్రం పరిశ్రమకు సరిపడినంతా ఖనిజం ఉందా లేదా అని 5 సం॥రాలు సర్వే చేస్తున్న సందర్భంలోనే గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కరీంనగర్, మెదక్ జిల్లాలో రూ.2500 కోట్లతో స్టీల్ పరిశ్రమ నిర్మాణానికి ఆస్ట్రేలియా ప్రయివేట్ కంపెనీతో ఒప్పందం చేసుకోవడం గమనార్హం. తెలంగాణలో 30 వేల కోట్లతో పబ్లిక్ రంగ ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి ప్రయత్నాలు జరుగుతున్న సందర్భంలో తెలంగాణ ఇనుప ఖనిజాన్ని దానికోసం రిజర్వు చేయకుండా విదేశీ ప్రయివేట్ కంపేనీకి కేటాయించడం గమనార్హం.

● **ఉక్కు పరిశ్రమకు అవకాశం లేదనడం గమనార్హం**

విభజన చట్టంలో తెలంగాణాకు ఇచ్చిన ఉక్కు పరిశ్రమకు ఫీజుబులిటీ లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రకటించడంపై మండల ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక పరిశీలనలు, పరిశోధనల తర్వాత వచ్చిన నివేదికలను ఉక్కు పరిశ్రమకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపిన విషయం విధితమే. ఉక్కు పరిశ్రమ నిర్మాణంపై కేంద్రంలోని బీజేపీకి చిత్తశుద్ధి లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కేంద్రలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను టోకుగా ప్రైవేటు గుత్తేదారులకు అమ్మకానికి చూస్తుందని మండల ప్రజలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉక్కు పరిశ్రమకు అవకాశం లేదంటూ చేతులు దూలుపుకుంటుంటే, గతంలో రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం బయ్యారం ఉక్కు పరిశ్రమ కేంద్రం నిర్మించకుంటే సొంతంగా తామే పరిశ్రమ స్థాపిస్తామంటూ బీఆర్ఎస్ హామీ ఇవ్వడం జరిగింది. ఆతర్వాత స్టీల్ ప్లాంట్ విషయంలో సర్వేలతోనే కాలం వెల్లబుచ్చుకుంటూ వచ్చింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, గతంలో రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలు బయ్యారం గనుల గుట్టను ప్రైవేట్ కంపెనీలకు ధారాధత్తం చేయడం కోసమే ఒకరి పై మరోకరు సాకులు చూపిస్తూ, బయ్యారంలో ప్రభుత్వ రంగ ఉక్కు పరిశ్రమ నెలకోల్పకుండా జిందాల్ లాంటి బడా కార్పోరేట్ కంపెనీలకు కట్టబెట్టడం కోసం కుటిల ప్రయత్నాలు తీవ్రంగా కొనసాగుతున్నాయని, దీనిని సహించేది లేదని, ప్రైవేట్ కంపెనీలకు కట్టబెట్టే ఆలోచనలను ప్రభుత్వాలు మానుకోని ప్రభుత్వం రంగ ఉక్కు పరిశ్రమ బయ్యారంలోనే నెలకొల్పాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బయ్యారంలో ప్రభుత్వ రంగ స్టీల్ పరిశ్రమను నెలకొల్పాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఇంటర్ పరీక్షల నిర్వహణకు పకడ్బంధీ ఏర్పాట్లు



● ఉపాధి హామీ పనుల్లో పని దినాలు పెంచి కూలీల సంఖ్య లక్ష్యం చేరాలి
● రంజాన్ మాసంకు ఏర్పాట్లు పూర్తి చేయాలి
● కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్‌కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో పగడ్బంధీ ఏర్పాట్లు చేయాలని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో పని దినాలు పెంచి కూలీల సంఖ్య పెంచాలని, రంజాన్ మాసం ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలోని మండల స్పెషల్ ఆఫీసర్స్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయితీ విస్తరణ అధికారులు, తహసీల్దార్లు సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బంధీ ఏర్పాటు చేశామని, జిల్లాలో మొదటి సంవత్సరం 3196, ఒకేషనల్ 1199, మొత్తం 4395, మంది, రెండవ సంవత్సరం 3716, ఒకేషనల్ 1206, మొత్తం 4922,

మొత్తం 9317 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, మొత్తం 20 పరీక్ష కేంద్రాలు, చీఫ్‌సూపరిండెంట్స్ 05, ఫ్లయింగ్ స్క్వాడ్-1, ఇన్విజిలేటర్స్ 219, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని అమలు చేస్తూ పక్కగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో పని దినాలు పెంచి కూలీల సంఖ్య లక్ష్యం చేరాలని, స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మంజూరు అయిన పనుల వివరాలు నమోదు చేయాలని, సూచించారు. రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా జిల్లాలో ఉన్న మసీదులలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, గ్రామపంచాయతీ, పోలీస్, విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, లేబర్, అగ్నిమాపక, సివిల్ సప్లై, తదితర సంబంధిత శాఖలు సమన్వయంతో కలిసి రంజాన్ పండుగ మాసం విజయవంతం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.వీర బ్రహ్మాచారి, సంబంధిత జిల్లా అధికారులు, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలి..

● జల్లే జయరాజు, సీఐటీయూ మండల కార్యదర్శి

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు దుంపల రాజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజు పాల్గొని మాట్లాడారు. భవన నిర్మాణ, ఇతర నిర్మాణ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు లేబర్ కార్డుల కోసం ఆన్‌లైన్‌లో అప్లై చేసుకుని సంవత్సరం కావస్తున్న ఇప్పటివరకు సంబంధిత కార్మికులకు కార్డులు ఇవ్వలేదన్నారు కార్మికులకు సంబంధించిన మ్యారేజ్ గిఫ్ట్, మెటర్నరీ డెత్ క్లైములు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భవనర్మాణ కార్మిక సంక్షేమ నిధులను ఇతర పథకాలకు మళ్లించకుండా కార్మికులకు చెందే విధంగా చూడాలనిన్నారు. అర్హులైన కార్మికులకు నెలకు రూ.6000ల పెన్షన్ ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి పెండింగ్‌ల ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉత్తెపు శ్రీనివాస్, కొనకంటి గిరిబాబు, మట్టపల్లి అశోక్, నరసయ్య, ఆవుల వెంకన్న, ఉప్పలయ్య వేముల భిక్షపతి, కందాల మధుకర్, సోమ శంకరయ్య, ముల్క భాను, ఎస్‌కే.అమీర్, అనిల్, హరీష్, నరసయ్య పేషెట్టి, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

సబ్ సెంటర్‌ల ఆకస్మిక తనిఖీ..

నవతెలంగాణ-గార్ల:



జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ లక్ష్మీ నారాయణ శనివారం మండల కేంద్రంలోని ముల్కనూరు పీహెచ్‌సీ పరిధిలో ఉన్న 1,2,3 సబ్ సెంటర్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది పిల్లలకు అందిస్తున్న టీకాలను స్వయంగా పరిశీలించారు.ఎట్టి పరిస్థితులలో టీకాల పట్ల నిర్లక్ష్యం వహించ వద్దని, ఏ వయసులో వేయాల్సిన టీకాలను ఆ వయసులో చిన్నారులకు నిర్ణీత సమయానికి టీకాలు వేసే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అనంతరం మండల కేంద్రం లోని అంగన్‌వాడీ సెంటర్‌ను పరిశీలించి అంగన్ వాడీ పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింత లకు అధిక పోషక విలువలు కలిగి ఉన్న ఆహారాన్ని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, సీహెచ్ వో సక్కుబాయి, ఎంఎల్‌హెచ్‌పీ నందిని, ఎఎన్ ఎం సునీత, ఆశ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

అర్ధాంతరంగా నిలిచిపోయిన బంజారాయితండా రోడ్డు

● రోడ్డు పనులు పూర్తి చేయించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



కురవి మండలం, కొత్తూరు(జి) శివారు బంజరాయితండా గ్రామంలోని ప్రధాన రహదారి నిర్మాణం విషయంలో గుత్తేదారు నిర్లక్ష్యం కారణంగా గ్రామ ప్రజలు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారని బానోతు దేవేందర్, సుధాకర్‌లు విమర్శించారు.2023-24 ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ.80 లక్షలు మం జూరు చేయబడిన బీటీ రహదారి పనులు ఇప్పటికీ పూర్తికాలేదన్నారు. 2023 అక్టోబర్ 4న శంకుస్థాపన చేసినప్పటికీ, పనులు తాత్కాలికంగా ప్రారంభమై మళ్లీ నిలిచిపోయాయన్నారు. గ్రామ ప్రజలు ప్రశ్నిస్తేనే పనులు చేస్తారా అంటూ స్థానిక నాయకులు బానోతు దేవేందర్, మాలోతు సూధకర్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. ప్రజా ప్రతినిధులు తమ బాధ్యతను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు రోడ్డు నిర్మాణానికి కేటాయించిన నిధులతో పూర్తి స్థాయిలో పనులు జరగాల్సిన చోట, గుత్తేదారు మాత్రం ప్రాథమిక స్థాయిలో కొంత భూసంస్కరణ చేసి పని అర్ధాంతరంగా నిలిపేశారన్నారు జేసీబీ సహాయంతో రహదారిపై భాగాన్ని చదును చేయించినప్పటికీ, నాణ్యమైన మట్టిని తెప్పించి స్థిరమైన రోడ్డు నిర్మాణం జరగలేదన్నారు. గ్రామ ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ గుత్తేదారి మాత్రం మళ్లీ మళ్లీ చిన్న పనులు చేసి చేతులు దులుపుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. . తక్షణమే ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ స్పందించి రోడ్డు పనులు పూర్తి చేయించాలని కోరారు.

రామాలయంలో.. మహాఅన్నదానం..

నవతెలంగాణ- మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ సీతారామాం జనేయ స్వామి దేవస్థానం రామాలయం (బంగ్లా)లో ఆంజనేయస్వామి నక్షత్రం (పూర్వభాద్ర నక్షత్రం) సందర్భంగా శనివారం భక్తులకు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు సుదర్శన్ బట్టార్ ఆధ్వర్యంలో స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు, విశేష పూజలు చేశారు. అనంతరం 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి, కోశాధికారి వుల్లి శ్రీనివాస్, వెంపటి వెంకటేశ్వర్లు, బోనగిరి సత్యనారాయణ, బోడ రూప్లానాయక్, డిష్ నరసింహారెడ్డి, కొంపెల్లి వేణుగోపాల్‌రెడ్డి, గూడూరు నాగేశ్వరరావు, బూర్గుల దిలీప్, టీకే చారి, గద్రెపెల్లి జానకి రాములు, నరసయ్య గద్రెపెల్లి నాగేష్, ఎర్రమళ్ళ వెంకన్న, రాంబాబు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

టాలెంట్ నిర్వహించడం అభినందనీయం

● ప్రశ్నపత్రాలను ఆవిష్కరించిన ఎస్సై సురేష్

నవతెలంగాణ-మరిపెడ



విద్యార్థి ఉద్యమాలే కాకుండా పదవ తరగతి విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించడం అభినందనీయమని నరసింహుల పేట ఎస్సై సురేష్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా నరసింహులపేట మండల కేంద్రంలో శనివారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే టాలెంట్ టెస్ట్ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సింహులపేట ఎస్సై సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంధసిరి జ్యోతిబసు మాట్లాడుతూ విద్యార్థులు భయం పోగొట్టేందుకే పబ్లిక్ పరీక్షలకు సిద్ధం చేసేందుకు నిర్వహిస్తున్న టాలెంట్‌టెస్ట్‌లో అందరు విద్యార్థులు పాల్గొని తమ టాలెంట్‌ను నిరూపిం చుకోవాలన్నారు. అదేవిధంగా పరీక్షలు అనగానే చాలామంది విద్యార్థులు భయ పడుతున్నారని ఆ భయాన్ని మెదడులో నుంచి పారదోయాలని తెలిపారు. అందుకే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే టాలెంట్ టెస్ట్‌లు ఉపయో గపడుతాయన్నారు. సమాజంలో రుగ్మతలు లేని సమాజం కొరకు మీ మార్కులు ఉపయోగపడాలని కోరారు. నేటి బాలలే-రేపటి పౌరులని దేశ భవిష్యత్తు అంతా విద్యార్థుల చేతిలో ఉందని కావున ఈ దేశం సరైన మార్గంలో నడవాలంటే విద్య విధానంలో వైజ్ఞానిక విద్యా అవసరమన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నరేష్,ప్రజ్వల్, ప్రభు, ఉమేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుని కుటుంబాన్ని ఆదుకోవాలి

● జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య

నవతెలంగాణ-మరిపెడ



భవన నిర్మాణ కార్మికుడు గుడిసె శ్రీను(45) ఆయన తల్లి ఇద్దరు ఒకేరోజు అకాల మరణం చెందడంతో ఆకుటుంబం వీధిన పడిందని, ఆకుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఎల్లంపేట గ్రామంలో గుడిసె శ్రీను కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలదండతో నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తల్లి అంత్యక్రియలకు వెళ్లి వస్తుండగా గుండెపోటుతో గుడిసె శ్రీను మతి చెందడం భవన నిర్మాణ కార్మిక రంగానికి, ఆకుటుంబానికి తీరని లోటు ఏర్పడిందన్నారు. వారి పిల్లల చదువుల బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో గుడిసె శ్రీను భార్య ధనమ్మ, కొడుకు శ్రీకాంత్, కూతురు శృతి, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఆలేటి ఉప్పలయ్య, బూర్గుల ఉపేందర్, కోటపాటి గోపి, బూర్గుల వెంకన్నలతోపాటు మండల నాయకులు భాష్‌పాక ముత్తయ్య, సురబోయిన భిక్షం, కొమురే వీరయ్య, పఠాన్ రంజాన్, పరశురాములు, రాజు, తదితరులు ఉన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఉమెన్ పీఎస్ ఎస్సై ఆనందం తెలిపారు. గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఆడిటోరియం మహబూబాబాద్ నందు గవర్నమెంట్ నర్సింగ్ కాలేజ్- మహబూబాబాద్ నిర్వహించినటువంటి నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకో ట్రాఫిక్ సబ్‌స్టెన్సెస్(ఎన్‌డీపీసీ అవగాహన కార్యక్రమం నందు ఉమెన్ పీఎస్ ఎస్సై ఆనందం షీ టీం సిబ్బంది హాజరయ్యారు. ఈసందర్భంగా షీ టీం ఎస్సై ఆనందం అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల నిరోధానికి ఈఎన్‌డీపీఎస్ చట్టంను 1985 లో చట్టం చేశారని , 1986 నుండి అమల్లో ఉందని తెలిపారు. మాదక ద్రవ్యాలు రవాణ, వినియోగం, సాగు మొదలగున వాటిపై ప్రత్యేక నిఘా ఉంచుతుందన్నారు. ఈ కేసుల్లో ఉన్నవారికి శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నారని, ఇటువంటి కేసుల్లో నిందితులకు 10 నుండి 20 సంవత్సరాల జైలు శిక్ష జరిమానా విధించడం జరుగుతుందన్నారు . ఈకార్యక్రమంలో గవర్నమెంట్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ లీలాదేవి, నర్సింగ్ కాలేజ్ అధ్యాపక బృందం, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌నాయక్, డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు, డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, షీ టీం సిబ్బంది అరుణ,పార్వతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహ నిరోధక చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్

నవతెలంగాణ -ములుగు

బాల్య వివాహ నిరోధక చట్టాల విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలనీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ అన్నారు.జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం మల్లంపల్లి మండలం శ్రీనగర్ లో భవాని హై స్కూల్ లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ మోటర్ వెహికిల్ చట్టం గురించి,విద్యాహక్కు చట్టం గురించి ,బాల్య వివాహ నిరోధక చట్టాల గురించి ,బాలకర్మికుల చట్టాల గురించి, పోక్సో చట్టం గురించి, ఉచిత న్యాయం ఎలా పొందాలో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్,అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు ,మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పైడాకుల అశోక్‌కు ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలి

వెంకటాపూర్(రామప్ప) మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్

నవతెలంగాణ-ములుగు



బీసీ కోటాలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్‌కు ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ వెంకటాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్ పార్టీ నాయకత్వాన్ని శనివారం కోరారు. అశోక్ బీసీల కోసం ఎంతో కష్టపడే వ్యక్తి అని అన్నారు. అశోక్ సామాజిక కార్యకర్త నుంచి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఎదిగాడని తెలిపారు. అశోక్ ములుగు నియోజకవర్గంలో కులమతాలకు అతీతంగా అందరితో కలిసిపోయే వ్యక్తి అని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు ములుగు జిల్లాలో అశోక్ కార్యకర్తలకు అండగా ఉన్నాడని, ములుగు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించే నాయకురాలు, మంత్రి సీతక్క అడుగుజాడల్లో నడుస్తూ కరోనా కష్టకాలంలో ప్రజల కోసం నిరంతరం శ్రమించాడని అన్నారు. బీసీ కోటాలో అశోక్‌కు ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలని అధిష్టానాన్ని ఆయన కోరారు.

మీ సేవా కేంద్రాలు అదనపు రుసుము తీసుకుంటే చర్యలు

భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాసులు, ఈడీఎం శ్రీకాంత్

నవతెలంగాణ-భూపాలపల్లి

మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు నిర్దేశించిన రుసుము కంటే అదనంగా తీసుకుంటే చర్యలు తీసుకుంటామని భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాసులు, ఈడీఎం శ్రీకాంత్ తెలిపారు. శనివారం భూపాలపల్లి మండల కేంద్రంలోని మీ సేవా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సేవల అందుబాటు, ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు. ప్రజలు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే సంబంధిత అధికారులను సంప్రదించాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రజలకు అంతరాయం లేకుండా సేవలు అందించాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే మీ సేవా కేంద్రాల కర్తవ్యం తెలిపారు. మీ సేవా కేంద్రాల ద్వారా అందించే సేవలకు సంబంధించి ధరల పట్టిక ఏర్పాటు చేయాలని మీ సేవా కేంద్రం నిర్వహకులను ఆదేశించారు.



ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రానికి చెందిన పుప్పాల రవి (47) ప్రమాదవశాత్తు ఇంట్లో ఉన్న బావిలో పడి శనివారం రాత్రి మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. రవి పరకాల ఆర్టీసీ డిపోలో బస్సు మెకానిక్‌గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం ఇంటికి వచ్చాడు. రాత్రిపూట మొఖం కడుక్కునేందుకు బావి దగ్గరకు వెళ్లి కడుక్కుంటుండగా ప్రమాదవశాత్తు కాలుజారి అందులో పడి మృతి చెందాడు. మృతుడి తండ్రి రిటైర్డ్ ఉపాధ్యాయుడు కాగా వాళ్ల తిరుపతి దర్శనానికి వెళ్లారు.



మృతుడి కుటుంబానికి క్లాస్మేట్స్ ఆర్థికసాయం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండల కేంద్రం వెంకట్రావు పల్లి (సి)గ్రామానికి చెందిన బోయిని సదానందం ఇటీవల మృతి చెందారు. మృతుడు సదానందం క్లాస్మేట్స్ 1997-1998 టెన్త్ బ్యాచ్ మిత్రులు శనివారం జరిగిన సదానందం దశదినకర్మ కార్యక్రమానికి హాజరై బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో మిత్రులు పువ్వాటి హరికష్ణ మారపల్లి మల్లేష్ రాజనర్సు గోపగాని రమేష్ బండి రవీందర్ కొత్తకొండ సదానందం గుర్రపు రాజమౌళి ఆర్ శ్రీధర్ ముడతనపల్లి సదానందం పెండ్లి యుగంధర్ గోపగాని కుమారస్వామి నిమ్మల నరేష్ మేడిపల్లి రమేష్ పరిపూర్ణాచారి పాముకుంట్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీపాదరావు జయంతిని విజయవంతం చేయాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని కొయ్యూర్ గ్రామంలో ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీపారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమాన్ని మండలంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యూత్,మహిళ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు చెందిన నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య శనివారం ఒకప్రకటలో కోరారు. హైదరాబాద్ రవీంద్ర భారత్ లో జరిగే శ్రీపాదరావు జయంతి ఉత్సవాలకు మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-చిట్యాల

గత కొద్ది రోజుల క్రితం చిట్యాల మండల కేంద్రానికి చెందిన బోయిని సదానందం ప్రమాదవశాత్తు మృతి చెందగా శనివారం ఆయన కుటుంబాన్ని శనివారం ఆయన మిత్రులు పరామర్శించారు.ఈ సందర్భంగా రూ.17,300 ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో కట్కూరి నరేందర్, గంగాధరి రాజు, కొంక అశోక్, మేడిపల్లి శ్రీనివాస్, జెట్టి కుమారస్వామి, పాండ్రాల వీరస్వామి, చిలుముల రాజేందర్, పిట్టల రాజేందర్, బోల్ల రాజేందర్, గుండా సురేష్, లాండే శివాజీ, పోతుగంటి సంతోష్, బోయిని సతీష్, బోళ్ల రవికుమార్ పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే జీఎస్సార్ పరామర్శ

నవతెలంగాణ-రేగొండ



మండలంలోని గూడెపల్లి, రేగొండ శివారు రావులపల్లి గ్రామాలకు చెందిన ముద్దమల్ల రాజు తల్లి ముద్దమల్ల నరసమ్మ, మేకల బిక్షపతి తండ్రి మేకల రాజయ్య ఇటీవల అనారోగ్యాలతో మృతి చెందగా ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మృతుల కుటుంబ సభ్యులను కలిసి మృతి గల కారణాలను అడిగి తెలు సుకుని ఓదార్చారు. ఆయన వెంట కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్, జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ షబ్బీర్, మైస బిక్షపతి, ఉపేందర్ పాల్గొన్నారు.

'పైడాకుల'కు బీసీ కోటాలో ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలి

తాడ్వాయి ఎంపీటీసీ పరిధి క్లస్టర్ అధ్యక్షులు సాధు చక్రపాణి

నవతెలంగాణ-తాడ్వాయి



కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు, బీసీ బిడ్డ పైడాకుల అశోక్‌కు బిసి కోటాలో ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలని తాడ్వాయి ఎంపీటీసీ పరిధి క్లస్టర్ అధ్యక్షులు సాధు చక్రపాణి అధిష్టానాన్ని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలుగు జిల్లా అధ్యక్షులు అశోక్ కుటుంబం గత 70ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరంగా కృషి చేస్తుందని తెలిపారు. ములుగు నియోజకవర్గం నుంచి ఎన్నడూ ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వలేదని, కనుక ఈసారి బీసీల కోసం ఎంతో కష్టపడే వ్యక్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అశోక్‌కు ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలని కోరారు.

పాఠశాల కాంపౌండ్ వాల్‌ను పునర్ నిర్మించాలి

ఐటీడీఏ స్పందించాలని విద్యార్థుల తల్లిదండ్రుల వేడుకోలు

నవతెలంగాణ-తాడ్వాయి



మండలంలోని కాల్వపల్లి గ్రామంలో కూలిన ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల, (అప్పర్ ప్రైమరీ స్కూల్-యుపిఎస్)లో గతంలో వర్షాలకు కాంపౌండ్ వాల్ కూలిపోయి విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతూ పాఠశాలకు వెళ్లమని మారం చేస్తున్నట్టు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ పాఠశాలలో 3వ తరగతి నుంచి, 7వ తరగతి వరకు తరగతులు నిర్వహిస్తున్నారు. ఇందులో సుమారు 80 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. పాఠశాల చుట్టూ పొదలు, వాగు, వ్యవసాయ పొలాలు ఉన్నాయి. పాములు, కీటకాలు పాఠశాలకు తరచుగా వస్తాయి. కాంపౌండ్ వాల్ లేనప్పుడు రాత్రి సమయాల్లో, వారాంతాల్లో ఈ పాఠశాల సామాజిక వ్యతిరేక శక్తులకు సురక్షిత స్వర్గధామంలా పని చేస్తుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఐటిడిఏ పిఓ వెంటనే స్పందించి మండలంలోని కాల్వపల్లి ఆశ్రమ పాఠశాలకు కూలిన కాంపౌండ్ వాల్ను పునరుద్ధరించాలని కోరుతున్నారు.

మానసిక శారీరక ఉల్లాసానికి విహార యాత్ర

బిట్స్ పాఠశాల ప్రిన్సిపల్ రాజేష్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



మానసిక శారీరక ఉల్లాసానికి విహారయాత్రలు విద్యార్థులకు ఎంతో ఉపకరిస్తాయని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్ తెలిపారు.శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ విద్యార్థులు విజ్ఞాన విహార యాత్రలో భాగంగా వరంగల్ లోని భద్రకాళి దేవాలయం, కాకతీయ జూ పార్క్‌కు వెళ్లినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎన్.రాజేష్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థులకు విద్యతో పాటు మానసిక, శారీరక ఉల్లాసానికి విజ్ఞాన విహార యాత్రలు ఎంతో ఉపకరిస్తాయని, విజ్ఞానాన్ని పెంపొందించడం కాకుండా సంతోషంతో పాటు ఉల్లాసాన్ని కలిగిస్తాయని దానిలో భాగంగానే ఈ విజ్ఞాన విహార యాత్రకు విద్యార్థులను తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు.ఈ విజ్ఞాన విహారయాత్రలో భాగంగా యూకేజీ నుండి 4వ తరగతి విద్యార్థుల వరకు విహార యాత్రకు వెళ్లినట్లు తెలిపారు.

మల్హర్‌రావు : మండలంలోని ఎడ్లపల్లి గ్రామపంచాయతీ పరిదిలోగల జంగిడిపల్లిలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులకు సైన్స్, విజ్ఞాన కేంద్రాల ప్రదర్శనలో భాగంగా హనుమకొండలోని నెహ్రూ జువాలజికల్ పార్క్, సైన్స్ ప్రదర్శనశాల వరంగల్‌లో గల స్థలాలను, ప్రదేశాలను సందర్శించినట్టు మోడల్ స్కూల్, కళాశాల ప్రిన్సిపాల్ పూర్ణచందర్ శనివారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞాన కేంద్రాల సందర్శించడం వల్ల విద్యార్థులకు సజనాత్మకత భావం పెంపొందించడంలో కృషి చేస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది, పాఠశాల, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

మాదిగ ఉప కులాలకు న్యాయం కొరకు పోరాటం

ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి జిల్లా ఇన్‌చార్జి అంబాల చంద్రమౌళి

మాదిగ అమరవీరులకు ఘన నివాళులు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



మాదిగ ఉపకులాలకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి అంబాల చంద్రమౌళి తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏబిసిడి వర్గీకరణ కోసం చేపట్టిన గాంధీభవన్ ముట్టడి కార్యక్రమంలో ప్రాణత్యాగం చేసిన మాదిగ అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ... మూడు దశాబ్దాల మాదిగల్లో ఉండే 59 ఉపకులాల ఏబిసిడి వర్గీకరణ ఉద్యమ పోరాటంలో రాజకీయ పార్టీలు మాదిగల పట్ల అలసత్వం నిర్లక్ష్యం కారణంగా గాంధీభవన్ ముట్టడి కార్యక్రమంలో ప్రాణత్యాగాలు చేశారని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్, ఎంఎస్పి పట్టణ అధ్యక్షులు రేణికుంట్ల రవి మాదిగ, రేణిగుంట్ల రవి, దోర్నాల రాజేందర్, అంతడుపుల సురేష్, నేరుపటి అశోక్,మడిపల్లి సుమన్,మంద తిరుపతి, దోర్నాల భగత్, బోడికల శ్రీకాంత్,బోడికల సమ్మయ్య, గుర్రం సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల : మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణుకుంట్ల శంకర్ మాదిగ ఎమ్మెస్ఎఫ్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ ఆధ్వర్యంలో శనివారం మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు రామ్‌చందర్ హాజరై మూడు దశాబ్దాల పోరాటంలో అసువులు బాసిన అమరులకు నివలర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ కోసం తమ ప్రాణాలనే త్యాగం చేసిన అమరవీరుల వారి ఆశయాలను రానున్న భావితరాల తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రేణుకుంట్ల సంపత్ మాదిగ, ఎంఎస్పి జిల్లా నాయకులు కన్నూరి సారయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అక్కల రాజయ్య , ఎంఎస్పి ప్రధాన కార్యదర్శి అంబాల సారయ్య, మండల గౌరవ అధ్యక్షులు మచ్చ సారయ్య పాల్గొన్నారు.

మహదేవపూర్ : మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో శనివారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ అధ్యక్షతన అమరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మాదిగ అమరుల ప్రాణ త్యాగంతోనే వర్గీకరణ సాధించుకున్నామని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు. సీనియర్ నాయకులు నల్లబుగా ధర్మయ్య జ్యోతి ప్రజ్వలన చేస్తూ అమరులకు నివాళులర్పించారు. సీనియర్ నాయకుడు తూటి చెర్ల దుర్గయ్య అమరులకు మాల వేస్తూ నివాళులు అర్పిస్తూ వారికి కుటుంబాలకు ఎల్లవేళలా మాదిగలు రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేమునురి జక్కయ్య లింగాల సమ్మయ్య యువసేన మండల అధ్యక్షులు మంథని రవితేజ సీనియర్ నాయకులు మోతే సాంబయ్య చేకూర్తి శంకరయ్య కొలుగూరి రాజయ్య చకినారపు తారాచంద్ లింగాల సాగర్ లింగాల సుశాంత్ లింగాల కోటి బెల్లంపల్లి జాషువా కొలుగూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కారు చెట్టుకు ఢీకొని పలువురికి గాయాలు

మెరుగైన వైద్యం కోసం మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మహాకుంభమేళాకు వెళ్లొస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో 9మందికి గాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం.. మంథనికి చెందిన మిరాల సాగర్, రామగిరి మండలం నాగెపల్లికి చెందిన నేరెళ్ల విజయ్, మరో ఏడుగురు గత సోమవారం మహాకుంభమేళాకు వెళ్లారు. శుక్రవారం ఉదయం తిరిగి వస్తుండగా వారి వాహనం చెట్టును ఢీకొట్టింది. గాయపడిన వారిని తొలుత కౌశంబి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్య కోసం ప్రయాగరాజ్ జిల్లా స్వరూప్రాణి మెడికల్ కళాశాలకు తీసుకెళ్లి, చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రుల కుటుంబ సభ్యులు అక్కడికి బయలుదేరి వెళ్లారు. మంథని పట్టణానికి చెందిన మిరాల సాగర్ యాదవ్ (ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్) రామగిరి మండలానికి చెందిన నేరెళ్ల విజయ్‌గౌడ్ సాగర్ యాదవ్ బంధువులైన మహారాష్ట్రలోని చంద్రాపూర్ జిల్లా ఎటపల్లికి చెందిన దండిగ అశోక్ కుటుంబ సభ్యులతో ప్రయోగరాజ్ కుంభమేళకు వెళ్లి పుణ్య స్నానం చేసి తిరిగి వస్తుండగా శుక్రవారం తెల్లవారుజామున వారు ప్రయాణిస్తున్న కారు ప్రమాదవశాత్తు చెట్టుకు ఢీకొనడంతో సాగర్‌తో పాటు కారులో ప్రయాణిస్తున్న పలువురికి గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, సోదరుడు శ్రీనుబాబు గాయపడ్డ వారికి మెరుగైన చికిత్స అందించేందుకు రిటైర్ మేజర్ సంతోష్‌ను ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర మంత్రితో మాట్లాడి మెరుగైన చికిత్స అందించేందుకు చర్యలు చేపట్టారు.

దరఖాస్తు చేసుకోవడంపై అవగాహన కల్పించాలి

సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్

నవతెలంగాణ-భూపాలపల్లి

దివ్యాంగులకు యుడిఐడి కార్డులు జారీకి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడంపై అవగాహన కల్పించాలని సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ తెలిపారు. శనివారం యుడిఐడి, సోలార్ విద్యుత్తు ఏర్పాటుకు మహిళా సంఘాలు డిపిఆర్ అందచేసే అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, డిఆర్డీఓ, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు, సంక్షేమ శాఖల అధికారులతో సెర్ప్ సిఈఓ దివ్య దేవరాజన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులు మార్చి మాసం నుండి యూడిఐడి పోర్టల్ ద్వారా ఖచ్చితమైన చిరునామాతో సదరం సర్టిఫికేట్ కొరకు దరఖాస్తు చేసుకుంటే చీఫ్ మెడికల్ అధికారి లాగిన్‌లోకి వెళ్తుందని తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం లబ్ధిదారులు ఇచ్చిన సెల్ ఫోన్‌కు మెసేజ్ వస్తుందని తెలిపారు. షెడ్యూల్ ఇచ్చిన ప్రకారం లబ్ధిదారులు మెడికల్ క్యాంప్‌కు హాజరైతే వైకల్యం శాతాన్ని ప్రత్యేక వైద్యులు పరిశీలించి వికలాంగ శాతాన్ని నిర్ణయిస్తారని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ లబ్ధిదారులు యూడిఐడి పోర్టల్ ద్వారా స్లాట్ బుక్ చేసుకునేందుకు మీసేవా కేంద్రాల నిర్వాహకులకు, డిఆర్డీఏ, సంక్షేమ శాఖల సిబ్బందికి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్ క్యాంప్‌లో వికలాంగులకి సర్టిఫికెట్ జారీ చేయుటకు కావాల్సిన సామాగ్రి, టెక్నీషియన్స్, డాక్టర్స్‌లను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. లబ్ధిదారులు ఆన్‌లైన్‌లో నమోదు చేసిన అడ్రస్ వివరాలు మెడికల్ క్యాంప్ లో మరోసారి పరిశీలించేలా చూస్తామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ల అశోక్ కుమార్, విజయలక్ష్మి డిఆర్డిఓ నరేష్, ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్, సంక్షేమ అధికారి మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బొడ్రాయి ప్రతిష్ట

నవతెలంగాణ-మంగపేట



మండలంలోని నర్సింహసాగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని శనగకుంట (కొత్తగుంపు) గ్రామంలో శనివారం బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ, గురూజీ సంజీవ్ కుమార్ సిద్ధాంతి ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఉపనిషోత్త పారాయణ ముక్షీరాబ్ధి, ప్రాణశిల, యంత్ర పూజలు, జలాధివాసములు, నివేదిత యంత్ర పుష్పములు, హోంమం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ సీతలపరమేశ్వరి (బొడ్రాయి), ఆదిలక్ష్మి, భూలక్ష్మి, ముత్యాలమ్మ తల్లి, పోతురాజు, ఆంజనేయస్వామి తదితర దేవతామూర్తుల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. రాత్రి 8గంటలకు శనిగకుంట గ్రామ ఆడపడుచులచే లక్ష్మి పూజలు, గుమ్మడికాయ పూజలు నిర్వహించారు. అనంతరం యాగ కార్యక్రమం నిర్వహించి తదనంతరం గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎట్టి రవీందర్, తోలేం వెంకన్న, తాటి నాగరాజు, పెద్దల కృష్ణ, జిగట నరేందర్, ఆక తిరుమల రావు, నరేందర్, పేరంటాలు వాసం ఈశ్వరమ్మ, ఎల్లబోయిన చుక్కమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని సోమనపల్లి గ్రామానికి చెందిన మారపెల్లి రాజాకోమురు ప్రమాదవషాత్తు మరణించగా వారి కుటుంబాన్ని సోమనపల్లి మాజీ సర్పంచ్ ఉద్దమారి మహేష్ యాదవ్ పరామర్శించి 50కిలోల బియ్యం పంపిణి చేశారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీఉప సర్పంచ్ రామ ఉమాదేవేందర్, మాజీ వార్డ్ సభ్యులు అబెంగుల పోశాలు, చిక్కుల రవికుమార్, బండ స్వరూపం బిక్షపతి, బీఆర్ఎస్ నాయకులు అబ్బేంగుల రాజయ్య, కొత్తపల్లి సంపత్, చిక్కుల రాజయ్య, తదితరులు ఉన్నారు.

ప్రతి పంటకు నీరు అందించడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్

నవతెలంగాణ-ములుగు

ప్రతి పంటకు సాగు నీరు అందించడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ అన్నారు. మండలంలోని పత్తిపల్లి గ్రామ ఎదర్ల చెరువు ఆయకట్టు రైతులకు, రంగాయ చెరువు ఆయకట్టు రైతులకు యాసింగి పంట కోసం నీరు సరిపోవడం లేదని ఇటీవలే రాష్ట్ర మంత్రి సీతక్కకు గ్రామ ప్రజలు విన్నవించుకున్నారు. దీంతో సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్‌తో రవిచందర్ చర్చించారు.ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు, స్థానిక తహసిల్దార్‌తో ఆయా చెరువు ఆయకట్టు రైతులతో చెరువు ఆయకట్టు ప్రాంతాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా,ఇరిగేషన్ నారాయణ, అధికారులు, స్థానిక తహసిల్దార్ విజయభాస్కర్, ఆర్ఐ యుగంధర్, ఏఈ అధికారులు, ,భిక్షపతి, లక్కీ, రమేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు దారవత్ సారయ్య రైతులు పాల్గొన్నారు.



ఇల్లు కాలిపోయిన కుటుంబానికి బీఆర్ఎస్ చేయూత

నిత్యవసర వస్తువులు అందించిన బడే నాగజ్యోతి

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని చంద్రుతండా గ్రామానికి చెందిన బానోత్ ఈక్కమ్మ ఇల్లు ఇటీవలే కాలిపోగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి శనివారం బాధిత కుటుంబాన్ని మండల పార్టీ అధ్యక్షులు లాకావత్ నర్సింహా నాయక్ ఆధ్వర్యంలో పరామర్శించి నిత్యవసర సరుకులు, 25కేజీల బియ్యం, వంట సామాగ్రి, దుప్పట్లు అందజేశారు. బాధితురానికి ప్రభుత్వం తరపున అందాల్సిన అన్ని విధాలా సాయాన్ని అందించాలని సూచించారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకులు జగదీష్, జాగృతి ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలు పూర్రి స్వరూప,విజయ, జిల్లా సీనియర్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసిలు రాంచందర్, చందులాల్, సీనియర్ నాయకులు, గందేర్ల సాంబయ్య, హనుమ, లక్ష్మిపురం మాజీ సర్పంచ్ స్వాతి -వాగ నాయక్, కార్లపల్లి మాజీ సర్పంచ్, ఈక అంజిబాబు, బాలాజీనాగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు మాలోత్ గాంధీ, గ్రామ ప్రధాన కార్యదర్శి పోరిక స్వామి, పార్టీ నాయకులు భూక్య దేవ, సూరపాక లక్ష్మి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



రామప్ప గుడిని సందర్శించిన కేరళ బృందం

నవతెలంగాణ-ములుగు

నెహ్రూ యువ కేంద్ర వరంగల్, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జాతీయ సమైక్యతను పెంపొందించడం కోసం, భిన్నత్వంలో ఏకత్వం సాధించడమే లక్ష్యంగా ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంలు నిర్వహించడం జరుగుతుందనీ నెహ్రూ యువ కేంద్ర సూపరింటెండెంట్ బానోతు దేవిలాల్ తెలిపారు.దీనిలో భాగంగా కేరళ రాష్ట్రం నుండి 27 మంది యువతి, యువకులు వరంగల్‌కు వచ్చినట్టు తెలిపారు. గత నెల 27 నుంచి నుండి మార్చి 3వ తేదీ వరకు ఐదు రోజుల పాటు జరుగుతున్న ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంలో భాగంగా ప్రపంచ వారసత్వ సంపదలో చోటు దక్కించుకున్న చారిత్రక రామప్ప దేవాలయాన్ని నెహ్రూ యువ కేంద్ర సూపరెండెంట్ బానోతు దేవిలాల్ పర్యవేక్షణలో శనివారం సందర్శించి, కాకతీయులు నిర్మించిన శిల్పకళా వైభవాన్ని చూసి తరించిపోయారు. అనంతరం లక్నవరం సరస్సు, వేలాడే బ్రిడ్జి, ప్రకతి అందాలను చూసి ఆస్వాదించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నెహ్రూ యువ కేంద్ర ఇన్చార్జి భాను, ఆర్గనైజర్లు సురేష్, బిక్షపతి పాల్గొన్నారు.



ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని కమలాపురం జడ్పీ పాఠశాలలో శనివారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గడ్డి శ్రీనివాస్ అధ్యక్షతన విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి, ఎమ్మెల్యే, అడిషనల్ కలెక్టర్, ఆర్జేడి, డిఈఓ, డివైఈఓ, తహసీల్దార్, ఎంఈఓ, ప్రధానో పాధ్యాయులుగా విద్యార్థులు ఒక్కొక్కరు ఒక్కొక్క అధికారిగా రాజకీయ ప్రముఖులుగా పాత్రలను పోషించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఉపాధ్యాయులుగా చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు భావితరాల చేతిలోనే ఉందని పాఠశాలల్లో స్వయంపరిపాలన దినోత్సవాలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు అధికార యంత్రాంగంపై ప్రజాస్వామ్య పాలనపై అవగాహన కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రసాద్ నరసింహారావు భూలక్ష్మి రమేష్ పాల్గొన్నారు.



అమరుల త్యాగాల ఫలితమే ఎస్సీ వర్గీకరణ

ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్

నవతెలంగాణ-మంగపేట

మాదిగ అమర వీరుల ప్రాణ త్యాగాల ఫలితమే ఎస్సీ వర్గీకరణ అని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కమ్యూనిటీహాల్‌లో ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణాలను త్యాగం చేసిన మాదిగ అమరవీరులకు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుగ్గిళ్ల సురేష్ మాదిగ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుగ్గిళ్ల సురేష్ మాదిగ మాట్లాడుతూ వర్గీకరణ ఉద్యమ పోరాటంలో రాజకీయ పార్టీలు మాదిగల పట్ల ఏబిసిడిల వర్గీకరణ పట్ల చేస్తున్న అలసత్వం నిర్లక్ష్యం కారణంగా గాంధీభవన్ ముట్టడి కార్యక్రమంలో మాదిగ సోదరులు కొందరు ప్రాణ త్యాగాలు చేశారన్నారు. వారి ప్రాణ త్యాగాలే ఆగస్టు 1న వచ్చినటువంటి వర్గీకరణ తీర్పు అని అన్నారు. అంతే కాకుండా వారి ప్రాణ త్యాగాలను వధా పోనీయమని, మాదిగలకు, మాదిగ ఉపకులాలకు న్యాయం జరిగేంత వరకు పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు యెంపెల్లి సమ్మయ్య పరికి శ్రీనుమాదిగ, యెంపెల్లి వీరాస్వామి మాదిగ, రవి తదితలరుల పాల్గొన్నారు.



ఉద్యోగుల సమస్యలకు త్వరలోనే పరిష్కారం



నవతెలంగాణ-సుబేదారి

టిఎన్జీఓస్ భవన్ నాంపల్లి లో హనుమకొండ జిల్లా టీ ఎన్ జీ ఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కార్యవర్గం కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముజీబ్ హుస్సైని గార్లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలోనే ఉద్యోగుల సమస్యలన్నీ త్వరలోనే పరిష్కరిస్తారని అన్నారు.ప్రభుత్వం దష్టికి ఉద్యోగుల సమస్యలన్నీ తీసుకువెళ్ళమని ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి సానుకూలంగా వుందని పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ జిల్లా టీ ఎన్ జీ ఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ నేతత్వంలో యూనియన్ బలోపేతానికి కషి చేస్తున్నారని, ఉద్యోగులకు అందుబాటులో ఉంటు వారి సమస్యల పరిష్కారానికి కషి చేస్తున్నారని పేర్కొన్నారు. త్వరలోనే ఉద్యోగుల అన్ని రకాల సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముజీబ్ ల నేతత్వంలో హనుమకొండ జిల్లా టీ ఎన్ జీ ఓస్ యూనియన్ బలోపేతానికి కషి చేస్తున్నామని వారి నాయకత్వంలో ఎప్పటికప్పుడు ఉద్యోగులకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కషి చేస్తున్నాం అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గం కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్ మరియు ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముజీబ్ లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్,కోశాధికారి పనికెల రాజేష్,గౌరవ అధ్యక్షులు శ్యామ్ సుందర్,కేంద్ర సంఘం నేతలు కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారా యణ గౌడ్,రాము నాయక్, లక్ష్మి ప్రసాద్, జిల్లా నేతలు సలీం, రాజమౌళి, సురేష్, రాజేష్ ఖన్నా,భరత్,రామాంజనేయులు,రామ్ ప్రసాద్, రాజీవ్, ప్రణయ్, పృథ్వి, శ్రీనివాస్,సుధాకర్,అలి,వంశి తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

నవతెలంగాణ-ఎలకతుర్తి



మండలంలోని దామెర గ్రామానికి చెందిన చుంచు ఆలేఖ్య పురుగుల మందు తాగి ఎంజీఎం లో చికిత్స పొందుతూ మతి చెందింది. అలేఖ్య బీఎస్సీ నర్సింగ్ చదువుకుంటుంది. బంధువుల అబ్బాయితో వివాహం కుదిరింది. తండ్రి రమేష్ ఆర్థిక పరిస్థితులు బాగా లేక వివాహం వాయిదా పడింది. దీంతో మనస్థాపము చెందిన అలేఖ్య గత నెల 27వ తేదీన పురుగుల మందు తాగింది. ఆమెను వరంగల్ ఎంజి ము ఆస్పత్రిలో చికిత్స చేయిస్తుండగా, పరిస్థితి విషమించి శనివారం సాయంత్రం చనిపోయింది. ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

వాణి హైస్కూల్లో స్వయం పాలన దినోత్సవం

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట వాణి హై స్కూల్‌లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ గా చిలుముల యశస్విని, డి ఈ ఓ గా రమ్య, ఎంఈఓగా గంగంవర్షిత, డిప్యూటీ డిఈఓగా పురాణం ఊహిత వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి గెలుపొందిన వారిలో హై స్కూల్ విభాగములో ఓంకార్ మరియు సాయి వర్ధన్ వరుసగా భాషా మరియు ఐచ్ఛికం లో ప్రథమ బహుమతి పొందగా ద్వితీయ బహుమతి సహెరా,హర్షవర్ధన్ గెలుపొందారు, ప్రైమరీ విభాగములో సిహెచ్.హర్షిత్, కే.మనస్విని ప్రథమ, ఎస్.మాధురి, ఆర్.శ్రీవల్లి గెలుపొందారు. ప్రి ప్రైమరీ విభాగంలో డి.అక్షిత ప్రథమ బహుమతి ద్వితీయ పి. అర్జున్ ప్రసాద్ గెలుపొందారు. వీరికి ప్రిన్సిపాల్ భాస్కరుని సుమలత బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్వేత, భవాని, వాణి, పద్మ,స్వాతి, శ్రీనివాస్, కావ్యా, మౌనిక, తదితరులు పాల్గొన్నారు న్యాయ నిర్ణేతలుగా హైమావతి, కపిల్ దేవ్, బాబు వ్యవహరించారు.



నిట్‌లో రెండోరోజు కొనసాగిన వేడుకలు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



ఎన్ఐటివరంగల్ వార్షిక సాంస్కతిక ఉత్సవం స్ప్రింగ్ స్ప్రీ 2025 రెండో రోజు శనివారం విజయవంతంగా నిర్వహించబడింది. వివిధ సాంస్కతిక, సజనాత్మక మరియు మేధో పరీక్షలను అందించే 18 ప్రత్యేకమైన ఈవెంట్లు ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యాయి. సాయంత్రం మూడు ప్రధాన కార్యక్రమాలు స్టేడియంలో అలరించారు. ఈ ఉత్సవ ప్రత్యేక ఆకర్షణగా, తెలుగు సినిమా మ్యాడ్ స్క్వేర్ చిత్రబందం ఎన్ఐటి క్యాంపస్‌ను సందర్శించి విద్యార్థులతో ఉత్సాహభరితంగా మాట్లాడింది. అనంతరం, ప్రముఖ నేపథ్య గాయని గీతా మాధురి తన మధుర గానంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ఇక రాత్రిని మరింత రసవత్తరంగా మార్చిన కొరియో నైట్ పోటీ, వివిధ నత్యబందాల అద్భుత ప్రదర్శనలతో కొనసాగింది. విద్యార్థి క్లబ్లు అనేక ఆసక్తికర కార్యక్రమాలను నిర్వహించారు

దివ్యాంగులకు యూడిఐడి నంబర్‌ను కేటాయించాలి



నవ తెలంగాణ - జనగామ కలెక్టరేట్

మార్చి 1 నుంచి సదరం సర్టిఫికెట్ విధానానికి స్వస్తి
నూతనంగా యూడిఐడి కార్డుల జారీ
యూడిఐడి కార్డులతో ఇతర రాష్ట్రాల్లోను ప్రయోజనం
సౌర విద్యుత్ ప్లాంట్ల డిపిఆర్ లను తయారు చేయాలి
సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్

శనివారం హైదరాబాదు నుంచి సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, సౌర విద్యుత్ ప్లాంట్లపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ (దశ్య మాధ్యమం) ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లా సమీకత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈ దశ్య మాధ్యమ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెర్ప్ సీఈఓ మాట్లాడుతూ దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ బదులు యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ చేయాల్సి ఉంటుందని, సదరం సర్టిఫికెట్ నుంచి ఈ కార్డు జారీకి బదిలీ చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలన్నారు. దివ్యాంగులకు వైద్యులచే ధవీకరించిన వైకల్య శాతంతో కూడిన సదరం సర్టిఫికెట్ ను యూడిఐడి పోర్టల్ లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలన్నారు. దివ్యాంగులకు యూడిఐడి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా ఇంటి చిరునామాకు అందుతుందని సీఈఓ తెలిపారు. అంధులకు విజన్, కుష్టు వ్యాధి గ్రస్థులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూడిఐడి కార్డులు జారీ చేయాల్సి ఉంటుందన్నారు. నూతనంగా యూడిఐడి కార్డుల కోసం మీ-సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణాభివద్ధి శాఖ అధికారి ద్వారా యూడిఐడి కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 28, 2025 వరకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్లతో పెన్షన్, ఇతర సదుపాయాలను తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగులు పొందవచ్చని, ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే దివ్యాంగులకు యూడిఐడి కార్డు తప్పనిసరన్నారు. మార్చి ఒకటి నుంచి దివ్యాంగులకు యూడిఐడి జారీ చేయడం జరుగుతుందని, వీటి ద్వారానే పెన్షన్, ఇతర సౌకర్యాలు పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న మీ-సేవా కేంద్రాల నిర్వాహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, విఓఏలకు, సీసీలకు, ఎంపీడీవోలకు, ఏడిఎంలకు యూడిఐడి దరఖాస్తుల నమోదుపై శిక్షణ అందించాలన్నారు. ఆసుపత్రిలో యూడిఐడీ నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు నిర్వహణలో దివ్యాంగులకు కుర్చీలు, తాగునీరు, తదితర మౌలిక వసతులను కల్పించాలన్నారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ తో సమన్వయం చేస్తూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించి, నూతనంగా కావాల్సిన సదుపాయాలపై ప్రతిపాదనలు అందజేయాలని సీఈఓ కలెక్టర్లకు సూచించారు. నూతనంగా యూడిఐడి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రిలో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూడిఐడి కార్డు కేటాయించాలన్నారు. ప్రధానమంత్రి కుసుం పథకం కింద సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాల్లో స్థలాలను గుర్తించడం జరిగిందని, అక్కడ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసే విధంగా డీపీఆర్ లను తయారు చేయాలని సూచించారు. ఈ వీడియో సమావేశంలో డిఆర్డిఓ వసంత, డిడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ యూనివర్సిటీకి రూ.1000 కోట్లు కేటాయించాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల నిర్వహణ అభివద్ధికి, నాణ్యమైన పరిశోధనలకు ఒక్కొక్క యూనివర్సిటీకి రాష్ట్ర బడ్జెట్ లో 1000 కోట్ల రూపాయల చొప్పున నిధులు కేటాయించాలని, విద్యారంగానికి బడ్జెట్లో 30% నిధులతో పాటు విద్యా శాఖ మంత్రిని నియమించాలని పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులుబి.నరసింహారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం కాకతీయ విశ్వవిద్యాలయం గెస్ట్‌హౌస్‌లో పిడిఎస్ యు కేయూ నిర్మాణ జనరల్ బాడీ సమావేశం బాలకష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బి.నరసింహా రావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాల అభివద్ధికి సరిపడ నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయి. ఫలితంగా యూనివర్సిటీలు పూర్తిగా సంక్షోభంలో కూరుకు పోతున్నాయని తెలిపారు. రాష్ట్రం లో 2012 సంవత్సరం నుండి నేటి వరకు విశ్వవిద్యాలయాల్లో బోధన, బోధనే తర పోస్టులు రెగ్యులర్ ప్రతిపాదికన భర్తీ చేయకపోవడంతో అరకొర చదువుల తో విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరం కావాల్సి వస్తుందన్నారు.కేంద్రంలో మోడీ ప్రభుత్వం యుజిసి నూతనముసాయిదా-2025 పేరిట వివిధ రాష్ట్రా ల్లోని విశ్వవిద్యాలయాల మనుగడను, స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే చర్యలకు ఒడిగడుతున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రంలోని ఎస్సీ ,ఎస్టీ, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్స్ లో మాదిరిగా అడ్మిషన్ పొందిన యూనివర్సిటీ విద్యార్థులంద రికీ ఉచిత మెస్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు అలవాల నరేష్ పాల్గొని ప్రసంగించారు. అనంతరం పిడిఎస్‌యు కాకతీయ యూనివర్సిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బి.బాలకష్ణ, ప్రధాన కార్యదర్శిగా వి.కావ్య ఉపాధ్యక్షులుగా గణేష్, వంశీ, సహాయ కార్యదర్శిగా యాదగిరి, నాగరా జు, చందన, కోశాధికారిగా సంగీత, సభ్యులుగా లోకేష్, ఫనింద్ర, శ్రీకాంత్, సాధన ,శ్రీజ, సాత్విక, ఉమేష్ సౌమ్య, మౌనిక, చారి, స్వాతి, శివకుమార్, రాహుల్, పెరియార్, భాను,హరికృష్ణ, మల్లేష్, పధ్విరాజ్,అక్షయ్ లను ఎన్నుకోవడం జరిగింది.

జిల్లా విద్యాశాఖాధికారిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న జిల్లా విద్యా శాఖాధికారి పై చర్యలు తీసుకోవాలని డి టీ ఎఫ్ జనగాం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రభుత్వాన్ని కోరారు.సమస్యలను పరిష్కరించాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జనగామ జిల్లా శాఖ శనివారం కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన చేసింది. ఈ సందర్భంగా సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇప్ప రాంరెడ్డి, వంగాల దివాకర్ రెడ్డి మాట్లాడుతూ బి.చొక్కయ్య జడ్ పి ఎస్ఎస్ వెంకిర్యాల హెచ్ఎం రిటైరై 5 నెలలు గడుస్తున్నా పెన్షన్ ప్రతిపాదనలు పంపించకుండా మానసిక ఆందోళనకు గురిచేస్తున్నారన్నారు. అన్నదమ్ముల తగాదాలో నమోదైన ప్రైవేటు కేసు ఆధారంగా ఆర్టికల్ ఆఫ్ చార్జెస్ నమోదుచేసి చేసి 5ఏళ్లు గడుస్తున్నా వాటిని ఎత్తేయకుండ ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. ఎలాంటి ఉత్తర్వులు లేకుండా డెప్యూటేషన్ పేరుతో డి ఇ ఒ కార్యాలయంలో ఐదేళ్లకు పైగా ఎపీఒగా కొనసాగడం అక్రమమన్నారు. వరంగల్ జిల్లాలో ఈ మధ్యనే ఎ పి ఒ నీ పాఠశాలకు పంపించారని, ఇక్కడ మాత్రం డిఇఓ పై అధికారుల ఆదేశాలను పాటించకుండా మొండిగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రభుత్వ గుర్తింపు లేకుండా కొందరు ఉపాధ్యాయ సంఘం నాయకులు ప్రత్యేక సెలవులు వాడుకుంటున్నారని రైట్ టు ఇన్ఫర్మేషన్ క్రింద సేకరించిన సమాచారంతో ప్రాతినిధ్యం చేసిన అట్టి వారిపై చర్యలు తీసుకోకపోవడం సరికాదన్నారు. యుపిఎస్ తాందార్ పల్లి లో ఇద్దరు స్కూల్ అసిస్టెంట్ సోషల్ ఉపాధ్యాయులు పనిచేస్తూ జెడ్ పి ఎస్ ఎస్ గూడూరులో ఒకే స్కూల్ అసిస్టెంట్ సోషల్ ఉపాధ్యాయుడు పనిచేయడం ఎట్లా సరైనదో అర్థం కాదన్నారు. నిరసన ప్రదర్శన అనంతరం కలెక్టరేట్ ఏ వో మన్సూరికి మెమోరాండం సమర్పిస్తూ సమస్యలు పరిష్కరించేలా డి ఇ ఒ గారిని కలెక్టర్ గారు ఆదేశించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు షరీఫ్, యాదయ్య, చొక్కయ్య, దూడయ్య, శ్రీనివాసచారి, నాగేందర్, ఆంజనేయులు, శివరాం, శ్రీనివాసులు, అరుణోదయ కుమారి, రాములు, శంకరయ్య, కమలాకర్ రెడ్డి, శ్రీనివాస్, సూర్య ప్రకాష్, సురేష్ బాబు, నాగార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

బీరన్న కళ్యాణానికి రూ.30వేల విరాళం

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని తమ్మడపల్లిలో త్వరలో నిర్వహించనున్న బీరప్ప కళ్యాణ మహోత్సవానికి కాంగ్రెస్ నాయకులు జంగిటి విద్యనాథ్ రూ.30వేలు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మేకల కవిత రాజు, కోడవటూర్ మాజీ డైరెక్టర్ స్థానిక రాజు ,పెద్ద కురుమ మేకల మల్లేశం, గొరిగే బాలరాజు, మేకల మహేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం పట్ల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వీసం సురేందర్ కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం చైర్మెన్ మాజీ మంత్రివర్యులు చిన్నారెడ్డి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు.

మాదిగ అమరవీరులకు గ్రామాల్లో ఘన నివాళులు

నవతెలంగాణ-ధర్మసాగర్

ధర్మసాగర్ మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సోంపల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరులకు నివాళులర్పించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెస్ పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగలు అమరవీరులకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజ హితం కోసం మాన్యులు మందకష్ణ మాదిగ సారధ్యంలో మీ యాదిలో.. ఆశయాల దారిలో శ్రమిస్తాం.. భవిష్యత్తు తరాలకు మీ త్యాగాలను చరిత్రగా యుద్ధం చేస్తూ అమరత్వం పొందిన వాళ్ళు వీరైతే, ఎందరో పోరాట వీరులు ఉద్యమిస్తూ అనారోగ్య కారణాల రీత్యా అసువులు బాశారు వారందరికీ నివాళులు అర్పిస్తున్నాం. 30 ఏండ్లు, ఒక తరం ఈఉద్యమంలో భాగమై మందకష్ణన్న పిలుపు మేరకు శ్రమించారు వారందరికీ ఉద్యమ జేజేలు పలుకుతున్నాం.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి మండల అధ్యక్షుడు శంషుద్దీన్, విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల బాబు, మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ, మండల నాయకులు కొట్ట కళ్యాణ్ మాదిగ , గొల్లపెల్లి అనిల్ మాదిగా, నక్క రమేష్ మాదిగ, కొట్టే శంకర్ మాదిగ, బొడ్డు ప్రణయ్ మాదిగ, బైరపాక అరవింద్ మాదిగ, బరిగల ప్రదీప్ మాదిగ, కన్నె పోగు నితిన్ మాదిగ, గంగారపు శ్రీధర్ మాదిగ, చిలుక అభిలాష్ మాదిగ, బట్టు పవన్ మాదిగ, చిలుక ఏలియా మాదిగ, గంగారపు ప్రభుదేవ్, దామెర సంజీవ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఎన్జీవోస్ కాలనీ : కాజీపేట్ చౌరస్తా లో మాదిగ మహాజనులవేదిక ఆధ్వర్యంలో శనివారం ఎస్సీ వర్గీకరణ పోరులో అమరులైన మాదిగ అమరవీరులకు శ్రద్ధంజలి గటిస్తూ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేస్తూ నివాళులు అర్పించి రెండు నిముషాలు మౌనం పాటించారు .మాదిగ మహాజనుల వేదిక కన్వీనర్ గబ్బేట శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ 2009 లో %ఆాదీజణ% వర్గీకరణ చేయాలనీ సురేందర్ మాదిగ ,దామోదర్ మాదిగ, మహేష్ మాదిగలు, అమరులైనారు అని అలాగే మార్చి 1 ని మాదిగ అమరవీరుల దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని మాదిగ మహాజనుల వేదిక తరపున ప్రభుత్వాన్ని కోరుతున్నాముఅని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో బొల్లె కుమార్ , ఆరూరి సాంబయ, మేకల రవి, ఇమ్మడి రవి, బరిగెల వినయ్, గాదేపాక రమేష్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : బచ్చన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట మాదిగ అమరవీరుల చిత్రపటాలకు ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమానికి టౌన్ అధ్యక్షులు అల్వాల విజయ్ కుమార్ మాదిగ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పైసా రాజశేఖర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ,ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కష్ణ మాదిగ పిలుపు మేరకు ప్రతి సంవత్సరం మార్చ్ 1 వ తేదిని ఎస్సీ వర్గీకరణ పోరాటం లో అశువులు బాసిన మాదిగ అమరుల సంస్మరణ దినోత్సవంగా పాటిస్తూ మాదిగ అమరులకు నివాళి అర్పించడం జరుగుతుంది. అందులో భాగంగా బచ్చన్నపేట మండల కేంద్రం లో ఎమ్మార్పియస్ మరియు ఎంఎస్పి నాయకుల ఆధ్వర్యంలో మాదిగ అమరుల చిత్రపటాలకు నివాళులు అర్పించడం జరిగిందని వీరులకు,మరణం లేదు జగతి ఉన్నంత కాలం సజీవంగా జీవించే ఉంటరు.అని అమరుల త్యాగాలను జాతి ఎన్నటికీ మరువదని పోరాట స్ఫూర్తిని ఎన్నటికీ విడువదు అని అమరులు చిందించిన నెత్తుటి చుక్కల సాక్షిగా ఎస్సీ వర్గీకరణను సాధించాం.అది సంపూర్ణంగా ఉండేలా జాతి కోసం సమాజ హితం కోసం మాన్యులు మందకష్ణ మాదిగ సారధ్యంలో మాదిగ అమరుల ఆశయాల దారిలో శ్రమిస్తాం. భవిష్యత్తు తరాలకు అమరుల త్యాగాలను చరిత్రగా అందిస్తామని, వర్గీకరణ పోరాటం లో అశువులు బాసిన ఎందరో పోరాట వీరులు అసువులు బాశానా వారందరికీ ఘనంగా నివాళులు అర్పిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి అల్వాల రాజు మాదిగ, ఎం ఎస్ పి జిల్లా కార్యదర్శి పాకాల కుమారస్వామి మాదిగ, సీనియర్ నాయకులు మరియు పడమటి కేశపూర్ మాజీ సర్పంచ్ గిద్దల రమేష్ మాదిగ, నల్ల అంజయ్య మాదిగ, విహెచ్పిఎస్ మండల నాయకులు అల్వాల స్వామి మాదిగ, అల్వాల అజయ్ మాదిగ, కర్రె అన్వేష్ మాదిగ, అల్వాల సిద్ధులు మాదిగ, కొల్లూరు సంపత్ మాదిగ, కర్రె నవీన్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి : అమరుల త్యాగ ఫలితమే ఏ బి సి డి వర్గీకరణకు స్ఫూర్తిగా నిలిచిందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చెరిపెల్లి యాదగిరి స్వామి అన్నారు. ఏబిసిడి వర్గీకరణ కోసం ప్రాణాలర్పించిన అమరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలో గల అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద అమరుల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యాదగిరి స్వామి మాట్లాడుతూ 30 ఏళ్ల విరోచిత వర్గీకరణ పోరాటంలో అమరులు ప్రాణ త్యాగాలకు సిద్ధమయ్యారని తెలిపారు. ఏ బి సి డి వర్గీకరణ లక్ష్య సాధనలో హైదరాబాద్ గాంధీ భవన వద్ద ఆత్మార్పణ చేసుకున్న అమరుల త్యాగం గొప్పదని అన్నారు. అమరుల స్ఫూర్తి వర్గీకరణకు దోహద పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో దండు రామచంద్రు, జలగం నరేష్, గాదెపాక భాస్కర్, ఉప్పలయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం : ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అసువులు బాసిన ఎమ్మార్పీఎస్ కార్యకర్త ల స్ఫూర్తి మరువలేనిది. వారి ఆశ సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని ప్రముఖ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు అన్నారు. శనివారం ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో మతి చెందిన అమరవీరులకు హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఏర్పాటుచేసిన సంస్మరణ సభలో వారి చిత్రపటానికి నివాళులర్పించి అనంతరం ఆయన మాట్లాడారు. సుగుణాకర్ రాజు మాట్లాడుతూ మూడు దశాబ్దాల పోరాటం ఎమ్మార్పీఎస్ అని అన్నారు. వారి స్ఫూర్తితోనే వర్గీకరణ సాధించడం జరిగిందని ఆయన వివరించారు.

మాదిగ అమరులకు నివాళులు

సామాజిక, సమానత్వపు పోరులో మాదిగల అస్థిత్వపు, ఆత్మగౌరవ జెండాను చేతబట్టి, భావితరాల భవిష్యత్తు కోసం తమ విలువైన ప్రాణాలను తణప్రాయంగా వదిలిపెట్టిన మాదిగ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గండి సురేష్ మాదిగ అధ్యక్షతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, %ఎఇూా% జిల్లా అధ్యక్షులు గడ్డం సోమరాజు లు ముఖ్య అతిథిగా పాల్గొని మాదిగ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గౌరవ మాన్యశ్రీ మందకష్ణ మాదిగ సారథ్యంలో లక్ష్య సాధన కోసం అమరులు చూపిన ఉద్యమస్ఫూర్తి, ఆచరణ, త్యాగనిరతి, చేసిన శ్రమ, నడిపిన పోరాటం అంతా చారిత్రాత్మకమైనది. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు కానుగంటి కవిత మాదిగ, మండల ఉపాధ్యక్షులు నల్ల ఉపేందర్ మాదిగ, గండి కరుణాకర్ మాదిగ, మండల కార్యదర్శులు చింతల కనుకరాజు మాదిగ, చింతల చంద్రమౌళి మాదిగ, సందేన రమేష్ మాదిగ, గడ్డం నాగరాజు మాదిగ,మేడ శ్రీనివాస్ మాదిగ, యాట యాకయ్య మాదిగ, కుంటి రామచందర్ మాదిగ, బర్రె మల్లేష్ మాదిగ, ప్యాట మహేందర్ మాదిగ, కార్తీక్ మాదిగ, బర్రె మధు మాదిగ యారా పరశురాములు మాదిగ గ్రామ మాదిగ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

జనగామ కలెక్టరేట్ : సామాజిక, సమానత్వపు పోరులో మాదిగల అస్థిత్వపు, ఆత్మగౌరవ జెండాను చేతబట్టి, భావితరాల భవిష్యత్తు కోసం తమ విలువైన ప్రాణాలను తణప్రాయంగా పెట్టిన మాదిగ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, వారి త్యాగ ఫలితంగా లక్షలాది మంది కార్యకర్తల పోరాటాల ద్వారా సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ సంపూర్ణంగా ఉంటేనే అమరులకు అసలైన నివాళి అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ అన్నారు. శనివారం స్థానికంగా మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమరుల చిత్రపటానికి పూలమాలలు వేసి వారు చేసిన త్యాగాలను కీర్తిస్తూ నివాళులార్పించారు. ఈ కార్యక్రమానికి ఎం ఎస్ పి జనగామ జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్ మాదిగ అధ్యక్షత వహించగా రాగల్ల ఉపేందర్ మాదిగ అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అమరుల త్యాగాలను శాశ్వతంగా గుర్తుండిపోయేలా హైద్రాబాద్ నగరం నడిబొడ్డున ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించి అమరుల స్థూపాన్ని నిర్మించాలని, వారి స్మతులకు గుర్తుగా మ్యూజియం ఏర్పాటు చేయాలనీ, అలాగే వారి కుటుంబ సభ్యులకు 25 లక్షల నగదు, ఇల్లు, ఒకరి ఉద్యోగాన్ని కేటాయించి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పైసా రాజశేఖర్ మాదిగ, విహెచ్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బిర్రు నగేష్, ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి సందేన రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : ఎస్సీ రిజర్వేషన్ల ఏబీసీడీ వర్గీకరణ కోసం అమరులైన మాదిగల అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగ నిర్వహించారు. ఈ సందర్భంగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తుడుం వెంకటేష్ ఆధ్వర్యంలో అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడి భాస్కర్, నరహరిశెట్టి రామకష్ణ, మారేపల్లి మోహన్, ఒణికుంట్ల సదయ్య, గడ్డం బాబు, అరికిల్ల విజయ్, దైనంపల్లి కిరణ్, అరికిల్ల విజయ్, పోతుగంటి సాంకటరాజు, సాంబయ్య, మహేష్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఎస్సీ లలో ఏబీసీడి వర్గీకరణకు తెలంగాణ ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ మాదిగ ఉద్యోగుల సమైక్య జిల్లా నాయకులు అర్షం స్వామి డిమాండ్ చేశారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నద్దునూరి రఘు ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు.. అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ... జాతీయ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ కమిటీ పిలుపులో భాగంగా మండల కేంద్రంలో మాదిగ అమరవీరుల దినోత్సవం నిర్వహించినట్లు తెలిపారు. 30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ఎస్సీల ఏబిసిడి ల వర్గీకరణ సాధించడం జరిగిందని అన్నారు. ఎస్సీ లో ఉన్నటువంటి 59 కులాలకు జనాభా ప్రాతిపదికన వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మార్క రజనీకర్, కక్కేర్ల రాజు, కాంగ్రెస్ మాజీ ఎంపిటిసి అర్షం వరుణ్ గాంధీ, వేల్పుల గణేష్, మాదాసి పైడి, మండల మాజీ అధ్యక్షుడు మంద రవి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సుధాకర్, అర్షం మొగిలి, స్వామి, రాజేందర్, బిక్షపతి, రాజ్ కుమార్, కుమారస్వామి, శ్రీకాంత్, శ్రీనివాస్, శ్రీకాంత్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు : కొండపర్తి గ్రామంలో పద్మశ్రీ మందకష్ణ మాదిగ ఆదేశాల అనుసారంగా అమరవీరుల సంస్మరణ సభ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కట్కూరి విష్ణు మాదిగ ఆధ్వర్యంలో అమరవీరులకు ఘనంగా పూలమాలలతో సత్కరించి శ్రద్ధాంజలి ఘటించి ఈ సంస్మరణ సభకు ముఖ్య అతిథిగా ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ బొక్కల నారాయణ మాదిగ పాల్గొని మాదిగ అమరవీరుల బిడ్డల త్యాగాలను కొనియాడరు. ఎస్సీ వర్గీకరణ జరిగినందుకు ఈ వర్గీకరణకు అమరులైన అందరికీ అంకితం చేస్తున్నామని ప్రకటించారు. మాదిగ బిడ్డలైన మీరందరూ కూడా లక్ష డప్పులు వేల గొంతుల పద్మశ్రీ మందకష్ణ మాదిగ ఏ తేదీన నిర్వహించిన మన మందరం మనకు మద్దతు ఇచ్చే వివిధ , ఎస్సీ ఎస్టీ బీసీ, అగ్రవర్ణ పేదలను కలుపుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ యొక్క వర్గీకరణ %ఆూ దీ జ% లు గానే చేసినారు. ఇందులో కొన్ని జాతులకు సరియైన రిజర్వేషన్ల ఫలాలు అందడం లేదు కనుక కమిషన్ గారి రిపోర్ట్ సరిచేసుకొని మన జనాభా నిష్పత్తి ప్రకారం ఎవరికి ఎంతో వారికి అంతే వచ్చే విధంగా ముఖ్యమంత్రి సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. సంస్కరణ సభలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి రాష్ట్ర జిల్లా నాయకులు కట్కూరి రమేష్ మాదిగ, కట్కూరి ప్రవీణ్ మాదిగ, కొండపర్తి గ్రామ ఉపాధ్యక్షులు పోలేపాక రాజేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి వాస్కుల వివేక్ మాదిగ, కార్యదర్శిలు బొక్కల నరేష్ మాదిగ, కట్కూరి హరీష్ మాదిగ, సహాయ కార్యదర్శులు మాదాస్ వంశీ మాదిగ, గద్దల చందు మాదిగ, ప్రచార కార్యదర్శి ఇల్లందుల ఆర్య మాదిగ, కార్యవర్గ సభ్యులు మాదాస్ హరీష్ మాదిగ, చిట్యాల సంపత్ మాదిగ, కట్కూరి బన్నీ మాదిగ, గ్రామ కుల పెద్దలు మాచర్ల చంద్రయ్య గౌడ్, కట్కూరి రహీం మాదిగ, గద్దల సుమన్ మాదిగ, మాదాస్ సుమన్ మాదిగ, మాదాస్ బాబు మాదిగ, మాదాస్ స్వామి మాదిగ, కట్కూరి చంద్రమౌళి మాదిగ, గద్దల ప్రభాకర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

దామెర : దామెర మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో మాదిగ అమరవీరుల దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు రవికుమార్ మాదిగ మాట్లాడుతూ ఎందరో మాదిగ అమరవీరుల త్యాగాల ఫలితమే నేటి ఎస్సీ వర్గీకరణ అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద కష్ణ మాదిగ ఆదేశానుసారము అమరవీరుల దినోత్సవం జరుపుకుంటూ మండలంలోని పాముల సుబ్బన్న మాదిగ, నగరికంటి యాకయ్య, వేల్పుల వీరన్న మాదిగ జాతి కోసం జాతి భవిష్యత్తు కోసం పనిచేసి అమరులైనట్లు తెలుపుతూ వారికి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో దామెర మాజీ సర్పంచ్ గురజాల శ్రీరామ్ రెడ్డి, గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వేల్పుల శీను మాదిగ, దామెర రమేష్ మాదిగ, ప్రశాంత్ మాదిగ,సుధాకర్ మాదిగ, రవీందర్ మాదిగ, కొడకండ్ల శీను మాదిగ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
వరంగల్
ఆదివారం | మార్చి 02, 2025 | www.navatelangana.com



కులగణన చారిత్రాత్మక నిర్ణయం

నవతెలంగాణ-కాశిబుగ్గ

కులగణన చారిత్రాత్మక నిర్ణయమని, ఏముఖ్యమంత్రి చేయలేని పనిని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేశారని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం వరంగల్ చార్ బౌలిలో వరంగల్ పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఆడెపు రవీందర్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బచ్చు ఆనంద్‌ల ఆధ్వర్యంలో అఖిలభారత పద్మశాలి సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ సుధారాణి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పద్మశాలీలు ఐక్యంగా ఉంటూ సత్తా చాటాలని కోరారు. ఈనెల 9న హైదరాబాద్‌లో జరుగుతున్న అఖిల భారత పద్మశాలి సంఘం మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి, రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళీ, జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం రాష్ట్ర నాయకులు వడ్నాల నరేందర్, ఈగ వెంకటేశ్వర్లు, గుండు ప్రభాకర్, తౌటం రవీందర్, పోరండ్ల కృష్ణప్రసాద్, ప్రశాంత్, వెంకటేశ్వర్లు, భాస్కర్, మూర్తి, సతీష్, సూర్యనారాయణ, కేశవమూర్తి, రాజేందర్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పోషకరమైన ఆహార పదార్థాలు తీసుకోవాలి

- డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ జగదీశ్ బాబు

నవతెలంగాణ-వరంగల్



ప్రస్తుత పరిస్థితుల్లో మానవులు సరైన ఆహార నియమాలు పాటించకపోయేసరికి చాలామంది అనారోగ్య బారిన పడుతున్నారని డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ జగదీశ్‌బాబు అన్నారు. వరంగల్‌లో నిర్వహించిన కార్మిక బీమా సంస్థ 74వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈఎస్ఐ కార్పొరేషన్ న్యూఢిల్లీ వారు ఇచ్చిన పిలుపుమేరకు వరంగల్ లోని ఈఎస్ఐ డిస్పెన్సరీ కరీమాబాద్ నందు డాక్టర్ బి.జగదీష్ బాబు డిప్యూటీ సివిల్ సర్జన్ ఆధ్వర్యంలో కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలామంది విటమిన్, ఐరన్ లోపం ఏర్పడి వివిధ రోగాల బారిన పడుతున్నారు. అందువల్ల ఏఏ ఆహార పదార్థాలలో ఎక్కువ విటమిన్లు ఉంటాయో వివరించడం జరిగిందన్నారు. ప్రతిరోజు పాలు తాజా ఆకుకూరలు, కూరగాయలు తీసుకోవాలని సూచించారు. జీవిత విధానం మారడంతో చాలామందిలో బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి రోగాల బారిన పడుతున్నారు. వ్యాధులు రాకుండా ముందస్తుగానే నిర్ధారించు కావాలని, దీర్ఘకాలికమైన వ్యాధుల బారిన పడ కుండా ప్రతిరోజు ఉదయం గంట నడవాలి. వ్యాయామం, ధ్యానం చేయడంతో మానసిక ప్రశాంతత లభించడంతోపాటు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఈఎస్ఐ వైద్య సిబ్బంది నరేందర్, సుజాత, శ్రీధర్, రవీందర్, హైమావతి, భాగ్య, ఉమా, రవి, ప్రజ్ఞ, కమల్, సారంగపాణి, కుమారస్వామి, భవాని, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

జీవన నైపుణ్యాలపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-నెక్కొండ



రాబోయే పదవ తరగతి పరీక్షలలో భాగంగా విద్యార్థులకు జీవన నైపుణ్యాలను పెంపొందించాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ సత్యశారద ఆదేశానుసారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రంగారావు అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసదస్సుకు జిల్లా బీసీ సంక్షేమ అధికారి రాజమణి హాజరై మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే వారి జీవితంలో మంచి జీవన నైపుణ్యాలు పెంపొందించుకోవాలన్నారు. స్వీయ అవగాహన సమస్య పరిష్కార నిర్ణయాలు తీసుకునే ప్రతిభాపూర్వక, భావవ్యక్తీకరణ, విమర్శనాత్మక ఆలోచన పరస్పర వ్యక్తిగత సంబంధాలు ఉద్వేగాలను ఎదుర్కొనేటట్లు, ఒత్తిడి నియంత్రణ వంటి నైపుణ్యాలను అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు చిన్నతనము నుండే ఒక నిర్దేశిత లక్ష్యాన్ని ఎంచుకొని చక్కగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంటూ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు ప్రతిష్టలు తేవాలన్నారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని మీ జీవితాలలో మంచిగా వినియోగించుకోవాలని, చెడు పనులకు ఉపయోగించరాదని సూచించారు. ఈకార్యక్రమంలో స్వార్థి, కో-ఆర్డినేటర్ హరీష్, పాఠశాల ఉపాధ్యాయులు మీర్ ఇక్బాల్‌ఖాన్, ఐలయ్య, శ్రీదేవి, లక్ష్మణ్, వినయ్‌కుమార్, వెంకటేశ్వర్లు, పూర్ణిమ, ఉమా, నరసయ్య పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులు..



నవతెలంగాణ-చెన్నారావుపేట

నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ (ఎన్ఎంఎంఎస్) టెస్ట్‌లో చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి, లింగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చిలపాక ద్రాక్షాయణి, బూర మానస, మైదం గీతాంజలిలు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. నాలుగు సంవత్సరాల పాటు సంవత్సరానికి రూ.12000 చొప్పున రూ.48000 స్కాలర్‌షిప్ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా అందుతుందని తెలిపారు. ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో జాతీయస్థాయిలో కేంద్ర ప్రభుత్వం ప్రతిభా పరీక్ష నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేస్తుందని, ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఎంపికకావడం సంతోషకరమన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పెద్ది పరామర్శ..

నవతెలంగాణ-చెన్నారావుపేట



మండలంలోని లింగాపురం గ్రామంలో ఇటీవల మృతి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త తిక్కా కళ్యాణ్, ఉప్పరపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ విజేందర్ రెడ్డిని, చెన్నారావుపేట మండలం సోషల్ మీడియా కార్యకర్త పవన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా భాదిత కుటుంబాల ఇంటి వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను శనివారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్, మండల యూత్ కన్వీనర్, మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్‌లు గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమరవీరులకు ఎమ్మార్పీఎస్ ఘననివాళులు

నవతెలంగాణ-వర్ధన్నపేట



స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద మాదిగ అమరవీరుల దినోత్సవం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మౌనం పాటించారు. ఈసందర్భంగా అమరులకు నివాళులు అర్పించారు ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షులు ఎర్ర సంతోష్ మాదిగ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా జాతీయ నేత దళిత రత్న అవార్డు గ్రహీత మంద కుమార్ మాదిగ ఎంఎస్పీ జాతీయ నాయకులు వేల్పుల సూరన్న, మున్నూరు కాపు ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు బొడ్డు దయాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జ్ బిర్రు మహేందర్ మాదిగ, మాస్ రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు పలువురు హాజరై మాట్లాడారు. మహా జన నేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో 30 సంవత్సరాల సుదీర్ఘ పోరులో అమరులైన అమర వీరులకు వర్గీకరణను అంకితం చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమరుల సాక్షిగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణలో సవరణ చేసి న్యాయ బద్ధంగా శాస్త్రీయంగా ఎబీసీడీలుగా నాలుగు కేటగిరీలుగా చేసి ఎస్సీలలో ఉండే 59 ఉపకులాలకు వారి జనాభా దామాషా ప్రకారం ఎవరి వాటా వారికి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో. ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు కందికట్ల విజయ్‌మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శాతల రమేష్, మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ, మాదిగ ఉద్యోగుల జిల్లా నాయకులు కోలి కొమురయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు గోలి సుధాకర్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ధర్మయ్య మాదిగ, ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి ఐత రాజు మాదిగ, వర్షపాక కుమార్ మాదిగ, సీనేపల్లి రమేష్ మాదిగ, కందికట్ల శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మరిపట్ల అంజయ్య మాదిగ, ఎంఎస్పీ మండల అధ్యక్షులు ముత్యాల మల్లేష్, మాదిగ అధికార ప్రతినిధి భిక్షపతి, మాదిగ ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి శీనపల్లి రాజ మాదిగ, సీఎం చంద్రమౌళి మాదిగ చీటూరు రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చాడ కరుణాకర్ మాదిగ, యువసేన మండల అధికార ప్రతినిధి డాన్, మాదిగ రాజు మాదిగ, తుమ్మల కుమార్ మాదిగ, కుమారస్వామి మాదిగ బిర్రు సుదర్శన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు రుణపడి ఉన్నాం..



- బంధు సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు వీరస్వామి

నవతెలంగాణ-వర్ధన్నపేట

ఎస్సీ వర్గీకరణ చేపట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహలకు మాదిగ సమాజం రుణపడి ఉంటుందని (బంధు సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు) పల్లెల వీరస్వామి అన్నారు. శనివారం వర్ధన్నపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి దామోదర రాజనర్సింహకి పాలాభిషేకం చేశారు. అనంతరం జరిగిన అభినందన సభలో పలువురు వ్యక్తులు మాట్లాడి ప్రభుత్వ తీరును కొనియాడారు. వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని బహుజన రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు వశపాక నరసింహ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సెంటర్‌లో ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి దామోదర్ రాజనర్సింహ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి అభినందన సభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ పి ముత్తయ్య, బంధు సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు పల్లెల వీరస్వామిలు హాజరై మాట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం జరిగిన పోరాటాల సమస్యలను పరిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎస్సీ సబ్ ప్లాన్ సృష్టికర్త తెలంగాణ రాష్ట్ర విభజన ఏర్పాటులోకి కీలక భూమిక పోషించిన గొప్ప మాదిగ మేధావి వైద్య ఆరోగ్య శాఖా మంత్రి దామోదర రాజనర్సింహలకు, ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాస్ రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దబ్బెట నరసయ్య, ప్రజా సంఘం అధ్యక్షులు గబ్బెట బాబు, రాయపర్తి మాజీ ఎంపీపీ కంచర్ల ఎల్లయ్య, టీవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాజు, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ తాటికాయల వివేకానంద, తాళ్ల రమేష్, మారేపల్లి ఎల్లయ్య, మారేపల్లి నరసయ్య, చిన్న పెల్లి రాజు, యాకయ్య, వివిధ ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.



అమరవీరుల త్యాగాల సాక్షిగా వర్గీకరణ సాధిస్తాం

నవతెలంగాణ-పర్వతగిరి

అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తూ వారి త్యాగాల సాక్షిగా ఎస్సీ వర్గీకరణ సాధిస్తామని శనివారం పర్వతగిరి మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బర్ల యాకయ్య అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ధర్మయ్య హాజరై మాట్లాడుతూ ఎబీసీడీ వర్గీకరణ అనే మన పిల్లల జీవితాలను 100 తరాల వరకు బాగుపరిచే వర్గీకరణను మనం చూస్తున్నామని, ఈవర్గీకరణ కొరకు వారి జీవితాలను ఫణంగా పెట్టి అమరులైనారాన్నారు. వీరిని ప్రతి సంవత్సరం మార్చి 1వతేదీన పల్లెలో ప్రతి ఒక్కరూ అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఫెలోషిప్ రాష్ట్ర అవార్డు గ్రహీత జంగిలి బాబు, అంబేద్కర్ యువజన సంఘం టౌన్ ప్రెసిడెంట్ జిల్లా శ్రీనివాస్, బొట్ల జితేందర్, చిన్నపెల్లి దేవేందర్, బోట్ల కనకరాజు, ఐక్య సంఘం మండల అధ్యక్షులు భాస్కర్, వీరపాక వెంకన్న, చిర్ర సుమన్, బోట్ల పెద్ద) వెంకటేశ్వర్లు, గద్దల పరమేష్, పసుల హరిప్రసాద్, మైనార్టీ మండల నాయకులు పాషా, చిన్నపెల్లి శివ, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

హైవే రోడ్డుపై గుంతలు పూడ్చివేత

నవతెలంగాణ-వర్ధన్నపేట



వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామంలో ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారి 563 హైవే రోడ్డుపై భారీగా గుంతలు ఏర్పడి రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. 20 రోజులుగా మిషన్ భగీరథ అధికారులకు గ్రామస్తులు తెలిపినా కాలయాపన చేశారు. పలువురు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో పాటు మిషన్ భగీరథ అధికారులకు పోలీసులకు మళ్లీ తెలపడంతో కట్టకేలకు శనివారం మిషన్ భగీరథ అధికారులు పోలీసులు స్పందించారు. ప్రభుత్వ పాఠశాల వద్ద మిషన్ భగీరథ వాటర్ పైప్ లైన్ లీక్ అయి భారీ గుంత ఏర్పడడంతో వాహనదారులకు ప్రమాదం పొంచి ఉందని వచ్చిన పోస్టులపై వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర వర్మ స్పందించారు.డీసీపీ ఆదేశాల మేరకు వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య ఆధ్వర్యంలో వర్ధన్నపేట ఎస్సై మెరుగు రాజు, పోలీసు సిబ్బంది, మిషన్ భగీరథ ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్, ఏఈ ఫణీంద్ర, గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ సిబ్బందితో కలిసి మరమ్మత్తులు పనులు చేపట్టారు. జేసీపీ ద్వారా పాడైన పైప్‌లైన్ తీసి గుంతలు లేకుండా రోడ్డును సరి చేయడంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు.



విద్యార్థులు ఉన్నత ఫలితాలు సాధించాలి

- ఎంపీడీవో శంకర్ నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత ఫలితాలను సాధించాలని ఎంపీడీవో శంకర్ నాయక్ సూచించారు. మండలంలోని చింత నెక్కొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం పదవ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. పరీక్షలను మానసిక ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతత కలిగి పరీక్షలను రాయాలని సలహాలు, సూచనలు చేశారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అలాగే గ్రామ పంచాయతీ పరిధిలోని నర్సరీని సందర్శించి పరిశీలించారు. ఆయన వెంట స్థానిక పంచాయతీ కార్యదర్శి మామిడి సరిత ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానికులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతనానికి ఎంపికైన విద్యార్థులు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కొంకపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులు నల్ల మానస, వల్లందాసు రితిక్‌లు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష యందు మంచి మెరిట్ సాధించి ఉపకార వేతనానికి సెలెక్ట్ కావడం జరిగిందని స్కూల్ కాంప్లెక్స్, గెజిటెడ్ హెడ్మాస్టర్ భిక్షపతి శనివారం తెలిపారు. వీరికి ప్రతి సంవత్సరం రూ.12 వేల చొప్పున నాలుగు సంవత్సరాలు ఉపకార వేతనం లభిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ భిక్షపతితో పాటు పాఠశాల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

మృతుని కుటుంబానికి నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని టి సోమారం గ్రామానికి చెందిన వేమునూరు ఏకాంతం షా మరణించగా జమాల్ పురం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు జున్ను కనకయ్య యాదవ్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పరామర్శ

మండలంలోని సోమారం గ్రామంలో శనివారం వేమూనూరి యాకాంతం అనారోగ్యంతో మరణించగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోతు భాస్కర్ నాయక్, యువజన నాయకుడు కొమ్ము రమేష్, మైనార్టీ సెల్ నాయకులు ఎస్‌కే.అక్బర్‌పాషా, మాజీ ఎంపీటీసీ మహ్మద్ అలీ, కాంగ్రెస్ నాయకులు రాపాక నాగయ్య, వేమూనూరి సదానందం, ఎస్‌కే. సర్దార్ పాషా, వడ్లకొండ ఎల్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్

అక్రమంగా కిడ్నీ మార్పిడి

- పోలీసులకు ఫిర్యాదు

నవతెలంగాణ-మహబూబాబాద్

తన తండ్రికి అక్రమంగా కిడ్నీ మార్పిడి చేశారని తక్షణమే నిందితులపై చర్య తీసుకోవాలని భూక్య రమాదేవి కురవి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు అందినట్లు ఎస్సై సంతోష్ ధ్రువీకరించారు. విచారణ నిర్వహిస్తున్నామని పూర్తి వివరాలు త్వరలో చెబుతామన్నారు. రమాదేవి ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం కురవి మండలం రాజోలు గ్రామానికి చెందిన ధరావత్ చిట్టిబాబుకి అనారోగ్యానికి గురిగాక అస్వస్థకు గురిగాక మానుకోట ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు పరిశీలించి కిడ్నీ మార్పిడి జరిగినట్లు తెలిపారు. దాంతో చిట్టిబాబు కూతురు రమాదేవి అసలు ఈవిషయం తెలుసుకోగా చిట్టి బాబుకు కొంతమంది వ్యక్తులు మాయమాటలు చెప్పి హైదరాబాద్ తీసుకెళ్లి ప్రైవేట్ ఆస్పత్రిలో కిడ్నీ మార్పిడి చేయించారు. అదే మండలం నెలల గ్రామ శివారు చెందిన ఒక వ్యక్తికి కిడ్నీ ఇప్పించి ఆపరేషన్ చేయించారు. ఇందులో నలుగురు మధ్య దళారులుగా వ్యవహరించారు. పోలీసులకు రమాదేవి ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు బాధితులు మానుకోట ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు

పాఠశాలకు ఉపకరణాలు బహుకరణ

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని బొల్లెపల్లి ఎంపీ యూపీఎస్ ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులకు రూ.పది వేల విలువగానే ఉపకరణాలు గ్రామ వాసి బుర్ర వేణు వార్షికోత్సవం సందర్భంగా శనివారం అందజేశారు. బుర్ర వేణు తండ్రి బుర్ర రామచంద్రయ్య మాజీ పాఠశాల విద్యాకమిటి చైర్మన్‌గా వ్యవహరించినందున వారి జ్ఞాపకార్థం పాఠశాలకు రూ.పదివేల విలువ గల డ్రమ్స్, అన్ని రకాల ఆటలకు సంబంధించిన ఉపకరణాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆనంద్ , ఎపీసీ చైర్‌పర్సన్ రేణుక, గ్రామపెద్దలు చిట్టె, వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ అర్రెం వీరస్వామి, బట్టు సారయ్య పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు రవిచంద్ర, సీఆర్‌పీ నరేష్, ఉపాధ్యాయులు చింత బాలయ్య , యాకాంతం, కుమారస్వామి, మధుకర్‌రెడ్డి, రాంచంద్రయ్య, నెహ్రూ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. .

విమానాశ్రయం ఏర్పాటు హర్షనీయం

- ప్రధాని మోడీ ఫ్లెక్సీకి పాలాభిషేకం

నవతెలంగాణ-తొర్రూర్



వరంగల్ లో విమానాశ్రయ ఏర్పాటుకు కేంద్రప్రభుత్వం నిధులు మంజూరి చేయడం అభినంద నీయమని అర్బన్ అధ్యక్షుడు రాజేష్ అన్నారు. శనివారం బిజెపి ఆ మండల శాఖ ఆధ్వర్యంలో తొర్రూరు బస్టాండ్ సెంటర్‌లో ప్రధాని నరేంద్రమోదీ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధి ప్రధాత ప్రధాని నరేంద్ర మోదీ రూ.450 కోట్ల నిధులను మంజూరి చేయడం హర్షదాయకమన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా లో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు ఐదువేల మందికి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాము, జిల్లా కార్యదర్శి కొలుపుల శంకర్, అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, పల్లె కుమార్, రూరల్ మండల అధ్యక్షుడు గట్టు రాంబాబు, రచ్చ కుమార్, అలిసేరి రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సల్ వ్యాక్సినేషన్ కార్యక్రమం పరిశీలన

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గాలివారి గూడెం గ్రామంలో నిర్వహించిన సార్వత్రిక వ్యాధి నిరోధక కార్యక్రమాన్ని శనివారం మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ వైద్యులు డాక్టర్ గుగులోతు రవి సందర్శించారు. ఈక్రమంలో వాక్సిన్ డ్యూ లిస్ట్ వెరిఫికేషన్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీలకు, పిల్లలు పుట్టిన దగ్గర నుండి 16 సంవత్సరాల వయసు వరకు పిల్లలకు తప్పనిసరిగా ప్రతి బుధవారం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో ప్రతి శనివారం ప్రణాళిక ప్రకారం పలు గ్రామాలలో నిర్వహించే వ్యాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొని వాక్సినేషన్ చేసుకునే విధంగా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఎం లు చంద్రకళ, విజయ, ఆశ ఆరోగ్య కార్యకర్త జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.

భరత్ చంద్రారెడ్డికి ఎమ్మెల్సీ ఇవ్వాలి

మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంపెట సురేష్ గౌడ్

నవతెలంగాణ-తొర్రూర్(దంతాలపల్లి)

మహబూబాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్రరెడ్డి కి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలని దంతాలపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంపేట సురేష్ గౌడ్ కోరారు. శనివారం దంతాలపల్లి కేంద్రంగా ఆయన మాట్లాడుతూ గత దశాబ్దికాలంగా కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో అండగా ఉంటూ మహబూబాబాద్ జిల్లాలోని ఎమ్మెల్యేలకు భారీ మెజారిటీ వచ్చేలాగా పనిచేసి గెలిపించిన భరత్ చంద్రారెడ్డికి ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని ఆయన కాంగ్రెస్ అధిష్టానం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు మాజీ ఎంపీటీసీ నెమ్మది యాకన్న. ఎస్‌కే.జానీపాషా, దుండి వెంకటేశ్వర్లు, బాలాజీ, అనంతుల రామయ్య, గుండగాని సైదులు,రవి, సోమన్న, రాంరెడ్డి, శంకర్. తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక లోపంతో..ఆర్టీసీ బస్సు నిలిపివేత

నవతెలంగాణ-గూడూరు



ఏజెన్సీ ప్రజలకు రాకపోకలకు నిత్యం సేవలందిస్తున్న ఆర్టీసీ బస్ దుబ్బ గూడెం వెళ్లే ఆర్టీసీ బస్సు సాంకేతిక లోపం బ్రేకులు రాకపో వడంతో డ్రైవర్ చాకచక్యంగా మడ గూడెం గ్రామంలో నిలిపివేసిన సం ఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. ప్రయాణికుల తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నర్సంపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఏజెన్సీ ప్రజలకు ప్రయాణ సౌకర్యంగా దుబ్బ గూడెం సర్వీస్ అందిస్తారు. శనివారం సాయంకాలం 7గంటలకు ప్రారంభమైన ఆర్టీసీ బస్సు దుబ్బగూడెం బస్ ప్రయాణికులతో బస్టాండ్ నుండి ప్రారంభమై వెళుతున్న క్రమంలో మడెగూడెం గ్రామ అటవీ ప్రాంతంలోకి వెళ్ళగానే బ్రేకులు రాకపో వడంతో చాకచక్యంగా వ్యవహరించిన డ్రైవర్ గమనించి చిన్నగా మడగుడం గ్రామం వరకు తీసుకువెళ్లి నిలిపి వేసినట్లు ప్రయాణికులు తెలిపారు ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.. బస్సు నిండా ఉన్న ప్రయాణికులు అక్కడనుండి సమీప బంధువుల ఇండ్లలోకి వెళ్లారు. దూర ప్రాంతం వెళ్ళవలసిన వారు దుబ్బగూడం, పునుగొండ్ల, కామారం ఏజెన్సీ ప్రయాణికులు ఇబ్బందులు పడక తప్పలేదు.